ఆంధ్రసాహిత్య
పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౦. } ప్రజోత్పత్తినామసంవత్సరము / శ్రావణభాద్రపదమాసములు. { సంచిక 3.

ఆమంత్రణసంఘాధ్యక్షోపన్యాసము.

ఆంధ్రసాహిత్యపరిషద్వార్షికసభ, విశాఖపట్టణము.
ప్రభల లక్ష్మీనరసింహము పంతులుగారు బి. ఏ., బి. ఎల్.

మహాజనులారా! పండితవర్యులారా!

శ్రీవిక్రమదేవవర్మ మహారాజుగారి యాహ్వానమున మా విశాఖపురికి విచ్చేసిన యాంధ్ర సాహిత్య పరిషన్మండలివారికి నామంత్రణసంఘమువారియాజ్ఞ ననుసరించి మా హృదయపూర్వక స్వాగతమును నివేదించుచున్నాఁడను. పలు తెలుఁగుల నీపదవికి నేనర్హుఁడ నైనను గారణాంతరములవలనను నాపుణ్యవశమునను నీభాగ్యము నాపాలిటఁ బడినది. కానఁ గర్తవ్యంబు నౌఁదల ధరించితిని. అందుముందుగ శ్రీశ్రీశ్రీ విక్రమదేవవర్మమహారాజుగా రచిరకాలమున స్వకీయమును బిత్రార్జితము నగు శ్రీజయపురసంస్థానమున రాజ్యరమాధురంధరులై పట్టాభిషిక్తులయి ఝార్ఖండబాదుషాపదవి నలంకరించి సకలసామ్రాజ్యలక్ష్మీతేజోవిభవాయురారోగ్యైశ్వర్యాభివృద్ధులతో దైనందినప్రవర్ధమానసకలకల్యాణసంపదలతో శాశ్వతి విద్వజ్జనపోషణధౌరేయులయి నిజపాండిత్యశేముషీసంపాదితపద్యభాషాచక్రవర్తిపదశోభితు లయి పరాక్రమంబు తమనామంబె ప్రకటింప నాచంద్రార్కము భూచక్రంబ వెలెదుఁ గావుత మని యీవిద్వత్పరిషద్వ్రజనానుమతిని మదీయాంతరంగికోత్సాహసంభరితాభినం-

దనాశీర్వాదముల సవినయముగ సమర్పించుచున్నాఁడను. మఱియు నీసభాకా
ర్యము నిష్ప్రత్యూహపరిసమాప్తిఁజెంది నిరంతరశ్రేయోభివృద్ధితో వర్ధిల్లఁ గలం
దులకు మనసభ కధ్యక్షులుగా నుండ నంగీకరించిన బ్రహ్మశ్రీ మహామహో
పాధ్యాయ తాతా సుబ్బారాయ శాస్త్రిగారికిని మాయభివాదనపూర్వకమగు
స్వాగతమును విన్నవించుచున్నాఁడను. భీష్మమగు గ్రీష్మమునఁ దీక్ష్ణాతపనిదా
ఘవేదనల సైఁచి మాతృభాషా సాహితీ సేవాకుతూహల చిత్తులరయి చను
దెంచిన తమకుఁ దఱుకును మాకడలి తరగలనుండి వెడలు సంజతెమ్మెరలు స్వాగ
తంబొసంగవలెఁగాని మావలన నగుపని యొకండును గానరాదు. స్వాయత్తంబగు
విత్తంబు మాకడ లేదు. ఇయ్యది తమ రెఱిఁగిన విషయమే. అయినను భక్తిలో
పంబుగాదని, శక్తిలోపంబగుటను, విశాలహృదయులరగు మీరు విన్నఁదన
ముగ నెన్నకొనరని యొక్క చిన్నపలుకుఁ బలుక సాహసించితిని.

కులోత్తుంగ చోడదేవుఁడు తనకులదైవత మగు కార్తికేయుని పేర నీపు
రమును నిర్మించెనని యొకనైతిహ్యము కలదు. కాన మానగరమునకు నధిష్ఠాన
దైవము విశాఖస్వామి—దేవతలకు సేనాని—సుబ్రహ్మణ్యుండు—అగ్రాసనాధి
పులపేరాయనదియు,—ఈశ్వరతనయుండు—తారకాసురహంత—విఘ్నేశ్వ
రునకు సోదరుఁడు—కావున దేవకార్యంబగు నీసభాకార్యంబు నిర్విఘ్నంబు
గను జయప్రదంబుగను నిర్వహింపఁబడు ననుటకు సందియంబు లేదు.

ఉపక్రమం బూహించుచు వింతవిశేషంబుల విశదీకరింప విహ్వలమతినై
వెఱచి వెనుదీయు నను విచ్చలవిడిగా హెచ్చరించునది న్యాయవివేక మని
వేఱుగ వక్కాణింప నవసరము లేదు. అందు మొదటి విశేష మాంధ్రవిశ్వవిద్యా
లయమున కీ విశాఖపురి కేంద్రస్థాన మగుట. వెక్కువిక్కట్లుపడి యెట్టకేలకు
నాకసక్తి ముగ్గినది. ఇంకఁ బాదుకొని కొనలు ప్రాఁకి విస్తరింపఁదగియున్నది.
ఆంధ్రవిశ్వవిద్యాలయమున నాంధ్రత్వము—రూఢి గాని యౌగికము కాదు
సుండీ—వెల్లివిల్లవలసి యున్నది. ఆంధ్రజాతీయాంతరాత్మ పలుతెఱంగుల భాసి
ల్లుచు నైసర్గిక తేజఃపటలమును దిక్కులం బ్రసరింపఁ జేయవలసియున్నది. ఆశయ
ములెల్లనన్నను శాసననిబంధనములచే నుద్బంధితమైయుండు ప్రతిష్ఠాపనమునందు
స్వాతంత్ర్యమంతగా వికసింపఁజాలదు. మనపరిషత్తునందు స్వాతంత్ర్యమావిర్భ
వించి యున్నది. కాన స్వేచ్ఛాచరణపద్ధతులవయి నాంధ్రత్వమును బునరుజ్జీ
వితంబుగావించి దీపింపఁ జేయు బాధ్యత మనపరిషదుం దున్నది. ప్రపంచమునఁ

ప్రాచీనవిశ్వవిద్యాలయములు విద్వజ్జనపరివృత్తులే కాని వేఱొండుగావు. రాను
రాను రాజావలంబనమును బడసినవి. దుర్భర రాజ్యాంగసంశోధనలకు లోఁబడి
న మొదలను నిర్భీకస్వాతంత్ర్య ప్రవర్ధిత మగు విపులవిద్యాగరిమ విజృంభించుట
విస్మయజనకంబు. ప్రాచీనార్యవిద్యాసామ్రాజ్య మిందులకుఁ దార్కాణ మై యు
న్నది. వర్తమాన దేశకాలపరిస్థితుల కనుగుణముగ నున్నతవిద్యాప్రమాణాధి
కము నవీనవిపుల చేతం బడియున్నది. కాలమానం బెట్లుండునో దైవజ్ఞుల
కెఱుక. కర్షకుల కయ్యది హర్షజనకంబు కాదు. అయినను జీవయాత్రములవయి
నావ విడుకొని నిలువక జీవనదంబు లగు జీవనదంబుల సహాయమునఁ గృషిస
ల్పుట ముఖ్యము. అట్లయిన వ్యవసాయము సఫలీకృతమగును. స్వశక్తి నూఁత
గొని యన్యులపై నాన విడిచి కార్యంబునకుఁ గడఁగుట సర్వదా శ్రేయస్కరం
బగును. ఎందేనియుఁ బ్రభుత్వము సహజగుణప్రాభవప్రభవము; కాని యన్య
దత్తంబు గానేరదు. విద్యల మర్మంబును వివేకముల ధర్మంబును నిదియే. యదృ
చ్ఛాలాభంబునఁ బ్రాపించు ప్రభుకటాక్షంబుల కువ్విళు లూరక ప్రజాశక్తి
నాశ్రయించి మాతృభాషాసాహిత్యవిద్యాప్రచారమున నసమాన మగు పూని
కతోఁ బనిచేయు నాశయములతో మనపరిషత్తు నెలకొల్పఁబడినది. ఉద్యో
గార్హత కల పురుషున కుద్యోగంబు లభించును. వైపరీత్యములమాట వేఱుగ
నుండనిండు. సాంఘికాభివృద్ధికి సర్వాంగప్రయోజనములఁ దోడ్పడు విద్యాధు
రీణులు సర్వరాజ్యములఁ బూజ్యులు గాక తప్పదు. అట్టి విద్యాసంపద గలుగఁ
జేయు బాధ్యత రాజ్యమునం దుండును. రాజ్య మట్టి బాధ్యత వహింపనియె
డల రాజనీతిబాహ్య మగును. కాని ప్రజలయందు మాత్ర మట్టిబాధ్యత
సర్వదా సర్వథా సన్నిధాపిత మై యుండును. కావునఁ బ్రజ లట్టి పూనికను
విడువరాదు. విపత్తులకు వెఱవరాదు. విఘ్నాతములకు వెనుదీయరాదు. వింత
లకు విగ్రహములకు విసిగి వేసరి విసవిసలాడరాదు.

ఇంక సంక్షేపముగఁ గొలఁది కర్తవ్యంబుల నన్వేషింతము. భారతజాతి
యనాగరకత విశ్వాదర్శప్రాయ మై యున్నది. సనాతనవైదికధర్మము జగద్ధారణ
హేతువై యున్నది. చతుర్విధపురుషార్థములు చేకూర్చుసాధనంబు వైదిక ధర్మమే.
ఆర్యు లార్యావర్త మని ప్రసిద్ధిగాంచిన సప్తసింధుదేశమునఁ బ్రభవముగాంచిరి.
కాని యన్యదేశములనుండి యాక్రమించి వచ్చిరను నవసిద్ధాంతములు విశ్వస
నీయములు కావు. అట్టి దుర్విదగ్ధకపోలకల్పితప్రజల్పము లాధునికప్రాచ్యపండిత

శేముషీమహిమలవలన ఖండింపఁబడుచున్నవి. దైవదత్తమగు నార్యసభ్యత భారతజాతీయాంతరాత్మప్రతిబింబమై యున్నది. అట్టియార్యధర్మము హిమాచలంబువలె నచలము—సుప్రతిష్ఠితము—దేవతాత్మస్వరూపము—పూర్వాపరవారినిధినిగాహనప్రాపము—అన్యుల కలంఘ్యము నజేయమునై యున్నది. మఱియు భారతతపోనిధానము; అనంతపుణ్యనదీప్రభవస్థానము; గౌరీశంకర నిలయము. కాలమాంత్రికుని గారడీవలనఁ బ్రపంచమున నూతనవికాసములతో సాంఘికశక్తి యొకటి యభినవసుషమాదీప్తులతో నొకానొక నవోన్మేషరూపమున నావిర్భవించినది; కనుల మిఱుమిట్లు గొలఁజేయుచున్నది. ప్రజాసంఘములు ఘుంఘుమధ్వనులతో ఘూర్ణిల్లుచున్నవి. వింత పరివర్తనములు వేడుక గొల్పుచున్నవి. ఘోరగంభీరావర్తఫేనిల దిక్కాలము ప్రజమహోరయనినాదంబులతో సాంఘికశక్తులు మహాప్రవాహములై ప్రవహించుచున్నవి. ఆర్యధర్మమున కీనవోన్మేషము ధూమకేతువుగానొప్పు నను భీతి కొన్ని పట్లఁ గల్గినను "సంఘే శక్తిః కలౌయుగే" యను నార్యోక్తిని స్మరించువారల కట్టిభీతి గలుగ నేరదు. లోకమున సాంఘికశక్తులును భౌతికశక్తుల వలెనే సృష్టికర్త యుద్దేశము ననుసరించి వాని వలన నియమింపఁ బడిన మూలసూత్రములపై నాధారము గలిగి విజృంభించుచుండును. ప్రకృతియు భౌతికశక్తులును విశృంఖలవృత్తి జరియించునట్లగపడినను శాశ్వతమూలసూత్రముల ననుసరించియే యుండును. "ధర్మోవిశ్వస్యజగతః ప్రతిష్ఠా" యను శ్రుతివాక్య మెన్నఁటికిని వమ్ము కానేరదు. ఆర్యసంఘము సనాతన ధర్మనిబద్ధమై శాశ్వతశశ్వద్ధర్మసూత్రముల ననుసరించి యున్నది. ఇతరసంఘములవలె ఘుణాక్షరన్యాయమునఁ గాని కాకతాళన్యాయమునఁగాని తాత్కాలికశక్తిసంఘాతపరిశీలనంబునఁ గాని యేర్పడినది కాదు. కావునఁ గాలవశమున సామయాచారికధర్మములు నూత్నపరివర్తనములఁ జెందినను నైసర్గికశక్తి బలమునఁ దిరుగ సామ్యావస్థను జెంది శోభిల్లఁ గలదు. సాంఘికజీవనమున జీవశక్తు లంతర్నాళములఁ దేజోరూపమునఁ బ్రవహించుచుండును. అట్టి జీవశక్తులయందు భాషాశక్తి ముఖ్యమై యున్నది.

మానవకోటియందు వాగ్దేవత వైఖరీరూపమును ధరించి వివిధగతుల ఖేలనము సల్పుచుండును. పరాపశ్యంతీమధ్యమారూపము లగ్రాహ్యములు. ఆంధ్రవాణికిఁగల సహజ సౌందర్యలావణ్యసౌకుమార్యమంజులమాధురీలలితవిలాసగతిసంపదలు వర్ణనాతీతములు ను సార్వజనీన విశ్వాసశ్లాఘాపాత్రములు నై

యున్నవి. అట్టి యాంధ్రవాణి మన మాతృభాష యగుట మన యదృష్టమే. వాగనుశాసనుఁ డాదిగ నేఁటి వఱ కాంధ్రవాఙ్మయ మనేకాద్భుతపరిణామవికాసములఁ గాంచినది. వర్తమానమున వినూత్నవాహినులఁ బ్రవహించుచు విశేషోన్నతిని జెందుచున్నది. శైశవాద్యవస్థలు గడచి నానావిధస్రగలంకారవిభూషణాదిశోభలఁ బరిఢవిల్లి సంపూర్ణ యౌవనవిలాసంబులఁ బ్రకటించి ప్రణయము జూపి ప్రణవస్వరూపిణియైన తన విశ్వప్రకాశతేజఃపుంజంబుల దివ్యతేజంబున లోకోత్తర విజ్ఞానంబునకు సోపానంబై యలరారుచున్నది. జాతీయాంతరాత్మ యెల్లయెడలను జాతీయసారస్వతమ్మునఁ బ్రతిఫలించుచుండును. అట్టి యంతరాత్మయొక్క యభివ్యక్తియే వాఙ్మయము. ప్రకృతమున నాగరప్రపంచమున జరుగు ప్రౌఢవ్యవహారసంఘట్టనముల వలన నానాదేశముల విశేషసభ్యతా వాఙ్మయము లన్యోన్య దేశభిత్తిసంకుచితములు గాక విశ్వజనీనప్రవృత్తి గలవై లోకకల్యాణసంధాయకములై విశ్వవిశాలదృష్టితోఁ బరఁగుచున్నవి. భిన్నభిన్న జాతుల వ్యక్తిత్వము మానవజాతికి శోభ లిడుచుఁ బ్రకాశించుచున్నది. వ్యక్తిగతతేజము పూర్ణప్రకాశోన్నతిఁ జెందినఁ గాని విశ్వమానవతేజఃపుంజమునఁ గలిసి వెలుఁగొందజాలదు. అట్టి వ్యక్తిగతతేజఃపటలవృద్ధికి సాధనభూతము లగు వివిధవాఙ్మయముల సాహాయ్య మత్యంతావశ్యకమై యున్నది. భాషాతత్త్వపరిజ్ఞానము ముఖ్యము. జాతీయాంతరాత్మయొక్క యాధ్యాత్మిక జీవనమునకు జీవాతుభూత మగును తమవాఙ్మయపరిచయ మవశ్యంభావి యగుచున్నది. నవలలు, నాటకములు, హాసపుకథలు, పుక్కిటిపురాణములు, గిలిగింతలు, కలగూరగంపలు, వింతలు, విమర్శనములు, మహేంద్రజాలములు, పెక్కులు మన భాషఁ గలవు. భావగీతములు, పట్టరానివండిళ్లు. లలితగీతములు లక్షలేని సొమ్ములు. దైనిక సాప్తాహిక మాసిక సాంవత్సరిక పత్రికలు వెలలేని పట్టుపుట్టములు. ఇట్టి వెన్నియో కలవు కాని యాంధ్రభాషాదివ్యతత్త్వ పరిపోషణమునకును జాతీయాంతరాత్మవికాసమునకును వలయుసాధనములు మృగ్యములుగ నున్నవి. గ్రామ్య గ్రాంథిక సంవాదముల కొకనమస్కారము. ఎంకిపాటల కొకజోహారు. భావకవిత్వమున కొక ప్రణామము. వ్యంగ్యకావ్యములకు వేయిదండములు. నిరంతర వాద ప్రతివాద ఖండన మండనోల్లుంఠనారావభీషణఘోషణార్భటులచే దిక్కరికర్ణరంధ్రముల బధిరీభూతముగ నొనర్చుపండితవర్యులకుఁ బదివేల సాష్టాంగములు. ఇఁక నైన బాహ్యదృష్టుల విడనాడి యంతర్ముఖులయి

యంతరంగపరీక్షచే వినిర్మలాంతఃకరణ ప్రసాదము గలవారలయి జాతీయోన్నతికిఁ దగినకర్జంబులఁ బట్టిమ చూపుట యుక్త మనితోఁచుచున్నది. మాతృభావ గీతముల రచించి కవీంద్రపదవి గన్నరవీంద్రుఁ దలఁచి, వైజ్ఞానికసంశోధనలవలన నాత్మరహస్యంబులం గనిపెట్టి వానికిఁ దననామం బిడి గౌరవించిన విద్వద్బృందముచే మెప్పు గాంచిన మన రామనుపండితుబిరుదము స్మరించి యాత్మకార్యనిర్వహణదీక్షయం దాంధ్రలోకము కటిబద్ధ మగుఁగాక యని వేఁడుకొనుచున్నాఁడను.

భగీరథప్రయత్నమునఁ బడసిన యాంధ్ర విశ్వవిద్యాలయము ప్రజాజీవితమును బునీతముగా నొనర్చుటకు వలయు కుల్యాశాఖల నేర్పఱిచి ఫలప్రదాయినిగాఁ జేయుబాధ్యత యాంధ్రలోకముపైఁ గలదు. అదియు జాహ్నవివలెఁ ద్రిపథగామినిగా నున్నది. ఎట్లన నాంధ్రభాషాపునరుజ్జీవనసంస్కారోపాయాన్వేషణ మొకటి. ఆంగ్ల వైజ్ఞానికవిద్యాపరిపుష్టపట్టభద్రస్నాతకవర్గనిర్మాణనియంత్రణయంత్రపరికల్పనము మఱియొకటి. ఆంధ్రలోకసామాజికసాంఘికరాజకీయార్థికాభివృద్ధిసాధకవివిధకళాప్రదాన ప్రణాళికాపథము మూఁడవది. త్రైవర్ణ్యమయు, నంతకంటెను గార్యనిర్వాహక పరిషత్తుకు శ్రీకటాక్షము నున్న మొదలలైదియాదర్శములు ఫలవచ్చును. అట్టిభార మంతయు విశ్వవిద్యాలయ మొక్కటియె భరించుటకంటె మనయాంధ్రసాహిత్యపరిషత్తుండలి కూడ దానికిఁ దోడ్పాటుగ ననుసంగముగఁ జేయఁ గలకార్యము లెన్నియో కల వని యూహించుచున్నాఁడను. అయినను విశ్వవిద్యాలయమునకును మనపరిషత్తునకును లక్ష్మీకటాక్ష మొకరీతిగనే యున్నది. అందు మన పరిషత్తు జ్యేష్ఠభగిని నాఁదగి యున్నది. కలుములజవరాలు కడకంటిచూపు తలవాకిటిచెలువ యగు తన కోడలిపైఁ బఱపుచున్నఁ బనులు కొనసాఁగు టరిది యగును.

ఆంధ్రజనులయాశయములు పండి ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణాదిస్వప్నములు కూడ సమీపమునఁ బొడకట్టుచున్నవి. భారతరాజ్యాంగతత్త్వము కూడ వినూత్నపరిణామముఁ జెంది భావిసమున్నతికిఁ గారణభూతము గా నున్నది. ప్రజాస్వామ్యప్రభుత్వము సంస్కృష్టరాష్ట్రపద్ధతిని నిర్మింపఁబడి యాంగ్లస్వతంత్ర రాజ్యసమ్మేళనమున నధినివిష్టస్వతంత్రరాజ్యసామ్యస్థితిలో నలరార నైయున్నది. సామ్రాజ్యపదము స్వతంత్రరాజ్యసమ్మేళనముగా మాఱుచున్నది. భరతఖండముగూడ నట్టిసంయుక్త రాష్ట్రసమ్మేళనము గాఁదగి యున్నది. భిన్న

భిన్నరాష్ట్రముల ప్రత్యేకనాగరకతావిశేషోన్నతులకు భంగము లేకుండ భారతజాతీయసభ్యతాగౌరవమునకుఁ దోడ్పడునట్లు రాజ్యాంగనిర్ణయసూత్రములు సన్నఁబడుచున్నవి. అఖిలభారతరాష్ట్రీయవ్యవహారమునకు అనువగు భాష హిందీభాష కాఁదగియున్న దని దేశీయమహాసభవారు నిర్ణయించి, వలయు ప్రయత్నముల సాఁగించుచున్నారు. భారతభూమి పైతృకధనమును, నానాభాషలకు బుట్టినిల్లును నైనతల్లి సంస్కృతమునకు దగ్గఱసంబంధము గలిగినట్టియు, ఉర్దూ మొదలగు నితరభాషలలోఁగూడ నైక్యము గలయట్టియు, హిందీభాష కట్టి పదవి లభించినను మనకుఁ గొదవ యేమియు లేదు. కాని యాసేతుశీతగిరి పర్యంత మేకభాషాప్రచారవ్యవహారము సాఁగునంతవఱకు వివిధదేశభాషల ప్రత్యేకాభివృద్ధి సంపూర్ణముగ జరుగవలసి యున్నది. విదేశభాషయందు విద్యావిధానము నడుచుచుండుటవలన విద్యార్థుల కమితశ్రమము కలుగుటయే కాక విద్య వంధ్యాప్రాయ మగుచున్నది. మాతృభాషయం దున్నతవిద్య గఱపఁబడినయెడల భావోత్కర్షత గలిగి స్వతంత్రబుద్ధివికాసము జనించును. విద్య ఫలప్రదాయినియై నూత్నవికాసములఁ జెందును. అట్టి యుత్తమజ్ఞానప్రదములగు గ్రంథరాజములను మాతృభాషయందు రచింపవలయును. చాలభాగ మాంగ్లమునుండి పరివర్తనము చేయవలసి యున్నది. వివిధభాషా పరిచయము గల విద్వద్బృంద మీకార్యము నిర్వహింపఁ దగియున్నది. కేవలభాషాసాహిత్యవిషయిక గ్రంథములు కాక సాంఘిక రాజకీయార్థిక వైజ్ఞానిక విషయములందుఁ గూడ సర్వప్రాపంచికవిజ్ఞానమును కేంద్రీకృతము గావించి సులభముగ మాతృభాషను బోధింపఁ గలయుపాయముల నీసభవారు సాధింప సమర్థత గలవారయి యున్నారని నాయభిప్రాయ మైయున్నది. ఇతరదేశములయం దిట్టిపరిషత్తులు కార్యక్రమము నడుపుచున్నవి. వంగీయసాహిత్య పరిషత్తు, హిందీసాహిత్యసమ్మేళనము, ఉత్కళసాహిత్యపరిషత్తు, కన్నడసాహిత్యపరిషత్తు మొదలగునవి యెన్నియో కలవు. ఇట్టి పరిషత్తులు తమతమస్వకార్యముల నెఱవేర్చుకొనుటయే గాక యఖిలభారతకార్యనిర్వహణమునకొఱకుఁ గూడఁ దోడ్పడవలసి యున్నది. సాంఘిక రాజకీయ వైజ్ఞానికార్థికశాస్త్రవిషయములలో నఖిలభారత వ్యవహారయోగ్యము లగు పారిభాషిక పదనిర్ణయములఁ జేయఁదగి యున్నది. లేనియెడల నొకరాష్ట్రమునందు వాడుక గాంచిన శాస్త్రీయపదములు వేఱొక రాష్ట్రమునం దుపయోగకరములు గానేరవు. అట్లు కాకుండ నైరోపాదేశ

నుండు నఖిలరాష్ట్రీయ వైజ్ఞానిక విద్వన్మహాసభలు జరుపఁబడుచుండును. అట్టి (Inter National Scientific Congress) సభల నిర్ణయముల ననుసరించి వివిధశాస్త్ర ప్రవృత్తి జరుగు చుండును. అందువలనఁ బాశ్చాత్యనాగరకత గల దేశములం దంతట నేకరీతిగ విజ్ఞానము పెంపుచెంది యున్నది. వైద్యశాస్త్ర మునందుఁ గాని భౌతికశాస్త్రమునందుఁ గాని రసవాద భూగోళ జ్యోతిశ్శాస్త్ర ములయందుఁ గాని యే దేశమున విద్యగఱచినను నితరభాషాపరిచయమాత్ర మున నన్యదేశ పరిశోధనలను బాగుగ గ్రహించి లాభప్రాప్తిఁ జెంద నవకాశ ము కలిగి యున్నది. అట్టి సర్వదేశవ్యవహారోపయోగ మగుపద్ధతిని బండితు లన్నిశాస్త్రములకుఁ దగిన పారిభాషిక వ్యావహారికపదముల నిర్ణయింపవలసి నయావశ్యకత మనకును గలిగి యున్నది. ప్రాచీనసంస్కృతవాఙ్మయపరిచయము పూర్తిగాఁ గలిగి యున్నయెడల నిప్పుడర్థశాస్త్రమునందును రాజకీయవ్యవ హారములయందును గాక శిల్పములు, కళలు, వృక్షాయుర్వేదము, ఖనిజ శాస్త్రము, రేఖాగణితము, బీజగణితము, కృషిశాస్త్రము, పశుచికిత్స మొద లగు వివిధశాస్త్రములయందుఁ గూడ నాంగ్లాపేక్ష లేకయే యుత్తమవ్యవహార ము నడుప వలసి యగును. పంచాంగరచనయందుఁ బ్రవీణులగు జ్యోతిష్కులు చేయుగణితములు పాశ్చాత్యజ్యోతిశ్శాస్త్రవేత్తల సంకేతములతో సమన్వయ ముచేసి చూచినయెడల మాటలభేదము తప్పఁ గ్రియలు సరిపోవుచున్నవి. ఇట్ల నేకదృష్టాంతములు కలవు. కావున నిట్టి మహోద్యమమునకుఁ గూడ మనపరి షత్తు సంసిద్ధముగావలయు నని నాప్రార్థన మై యున్నది. మఱియు సంస్కృత మునఁ గలవివిధశాస్త్రముల ముందుగ నాంధ్రమున రచియింపవలసియున్నది. హిందీ మొదలగు భాషలలోనె సంస్కృతభాషాపరిజ్ఞానము పూర్తిగఁ బొందఁ గలసాధనములు పెక్కులు కలవు. శ్రీమద్భాగవతరామాయణాదిసర్వోత్కృష్ట గ్రంథములకు స్వతంత్ర హిందీభాష్యములును సుప్రసిద్ధవ్యాఖ్యానముల కను వాదములును బ్రకటింపఁబడి యున్నవి. అట్టిమహాకార్యము లాంధ్రమున నింక ను యత్నింపఁ బడి యుండ లేదు. సాంఖ్య, న్యాయ, మీమాంస, వైశేషికా దిదర్శనము లన్నియు నాంధ్రభాషయందు రచియింపఁబడవలసియున్నది. ఆయు ర్వేద ధనుర్వేద గాంధర్వవేద నాట్యశాస్త్రాది గ్రంథములును, సంస్కృతవాఙ్మయ మునఁ గలయష్టాదశవిద్యలు, చతుష్షష్టికళలు, యావదంగములతోఁ దెలుఁ గున వెలువడవలసియున్నది. ఆంగ్లవిజ్ఞాన మంతయు నాంధ్రమున నావిష్కరిం

వలసి యున్నది. కావున మహనీయులారా! యిట్టి సర్వాంశపోద్యమమునకు నడుకట్టి కృతకృత్యుల రగుడెరవు నరయుం డని వినయపూర్వకముగ వేఁడుకొనుచున్నాఁడను.

మఱియు నాంధ్రదేశమున వేదవిద్య మిక్కిలి ప్రశస్తిం గాంచి యున్నది; నానాఁటి కయ్యది క్షీణదశఁ జెందుచున్నది. వేదవిద్య మనపుణ్యముల ప్రోవు; ముక్తికిఁ జక్కి; భాగ్యములకు నిక్క; అద్దానిం గోల్పోవుట సర్వస్వమును గోల్పోవుట గాని వేఱొండు కాదు. వైదికవాఙ్మయము పెక్కు తెఱఁగులఁ బరిణమించి యున్నది. కల్పసూత్రములు, శిక్షలు, సంహితలు, గృహ్యశ్రౌతసూత్రములు, ధర్మసూత్రములు, ప్రయోగగ్రంథములు, వానివాని భాష్యములు మొదలగు ననేకగ్రంథములు ఖిలమగుచున్నవి. అట్టివానిని సేకరించి, సవరించి, ముద్రించి, యాంధ్రీకరించి, ప్రకటించి, వేదరక్షణమును దస్మాలమున జగద్రక్షణమును జేయుట కూడ నొకకర్తవ్యాంశముగఁ బరిగణింప వేఁడుకొనుచున్నాఁడను. ఇప్పటివాఙ్మయస్థితినిబట్టి యాంధ్రమున వెలువడు గ్రంథము లన్నియు నాంధ్రసాహిత్యపరిషన్మండలివారివలన శోధింపఁబడి ప్రకటింపఁబడినమొదల గ్రంథకర్తల కొకగౌరవము ను బరిషత్తున కొకఖ్యాతి యు నాంధ్రలోకమునకు మేలును సమకూడు నని నాయభిప్రాయమై యున్నది. ఇంగ్లాండుదేశము, ఫరాసుదేశము మొదలుగాఁ గల యితరదేశములయం దిట్టి కార్యనిర్వహణ విద్వత్పరిషత్తులవలన జరుపఁబడుచున్నది. సర్వవిధముల నట్టిసామరస్యమును సహానుభూతిని సాహచర్యము ను సంపాదించుటకుఁ దగిన ప్రయత్నములు జరుగవలసియున్నవి.

పైని వివరింపఁబడినవిషయము లన్నియు నాదర్శములుగా నుండుటయే గాక యాచరణరూపమున నచిరకాలమునఁ బరిణమింపఁగల వని నమ్ముచున్నాఁడను. (శ్రీ) సూర్యరాయాంధ్రనిఘంటువు శీఘ్రకాలమునఁ బ్రకటింపఁబడి యాంధ్రలోకముయొక్క కొఱఁతను బాపఁగలదు. అందువిషయమై మిక్కిలి జాగరూకతతోఁ బరిశ్రమము చేయఁబడుచున్న దని విని యానందించుచున్నారము. తత్సమపదములకు సంస్కృతనిఘంటువులసాహాయ్య మత్యావశ్యకమైయున్నది. ఆంధ్రదేశమున సంస్కృతభాషయం దసమానపాండితీమహిమ గలిగి సర్వతంత్రస్వతంత్రులై ప్రాచీననిఘంటువులకంటె నెన్నియో విశేషములఁ గూర్చి యొక్క బృహన్నిఘంటువును శబ్దార్థసర్వస్వ మను పేర ఘటియించి కీర్తిశేషు

లయిన శ్రీమహామహోపాధ్యాయ శ్రీపరవస్తు రంగాచార్యస్వాము లయ్యవార్లంగారి నిఘంటు వింకను ముద్రితము గాక యుండుట మనయాంధ్రలోకమున కొకకళంకముగా నున్నది. వారిసంతతివారివలన భద్రముగా నాయమూల్యగ్రంథము కాపాడఁబడుచున్నది. భాషాపోషకులగు శ్రీ విక్రమదేవవర్మ మహారాజుగారివంటి మహారాజులు శీఘ్రకాలమున నట్టికొఱంతఁ బాయఁ జేయుదురనియు నమ్ముచున్నాఁడను.

ఆర్యులారా! ఇంతదనుక నా వెడఁగుపలుకుల నాలించి విసువుచెందక వినినందులకు మ్రొక్కులిడుచున్నాను. కాలము స్వల్పము; కార్యము దొడ్డది; కడఁగువారు మహనీయులు; నే నజ్ఞుఁడను. అయినను సాహసించి తమయాదరణమువలనఁ దమయాంతరంగికకృపాప్రసారసంప్రేరితుఁడ నై నా కార్యంబు నెఱవేర్చుకొంటిని. శేషము భవదధీన మయి యున్నది. నాగరప్రపంచమందంతటను నవనవోన్మేషమున నానావిధరూపంబుల విజ్ఞానచంద్రికలు ప్రసరించి సర్వజనాహ్లాదముం జేయుట గాంచి మతిచాపల్యమున నాంధ్రలోకమున నాంధ్రవ్యక్తికూడ వికసించి స్వీయతేజఃప్రభాపటలిచే దిక్కులనాక్రమించి భావిశుభోదర్కమునఁ బ్రోజ్జ్వలగతి భాసిల్లఁ గల దనునాసచే నింతదనుకఁ దమకు శ్రమ కలుగఁ జేసినందులకు క్షమింప వేఁడుకొనుచున్నాఁడను. ఉత్తమకార్యములెన్నఁడును ద్రవ్యలోపమునఁ జెడనేరవు. స్వీయశక్తిచే విఘ్నములఁ బాఱఁదోలి సాఫల్యముఁ జెందుశక్తిని సర్వశక్తుఁడగు భగవంతుఁడు వానియం దిమిడిచియున్నవాఁడు. కావున నఖిలాంధ్రసాహిత్యసంరక్షణోపాయహేతువును, దుస్సహదారిద్ర్యదుష్పీడితనిఖిలజన సంజీవన జీవాతువును, నైహికాముష్మికాది చతుర్విధ పురుషార్థధర్మసేతువు నగు నీసభాకార్యమున వెనుకంజ వేయక దీక్షితుల రయి యఖిలభారతలోక ప్రేమబద్ధదీక్షానిరీక్షితుల రయి, విశ్వకల్యాణానంద సంధాయకసూరిజనాపేక్షితుల రయి పనికిం గడంగుఁ డని వేఁడుకొనుచు విరమించుచున్నాఁడను.

ఓం తత్సత్ -

నేను ద్రుతప్రకృతికమా? కళయా?

— ఉభయభాషాప్రవీణ, వే. చర్ల గణపతిశాస్త్రిగారు, పిఠాపురము. —

గీ. వందన మొనర్తు వాంఛితావాప్తికొఱకు, నయ్యదెవరికో చెప్పశక్యంబుగాదు
దంపతీకటంబునాయది తప్పుపదము, దంపతులకందు నామ్యోక్తతనువుకలదు.

అధ్యక్షమహాశయా! పండితాగ్రేసరులారా!

మన యీయాంధ్రవాఙ్మయ ప్రపంచమును సంగ్రహముగ విభజింపవలయు నవసరమొదవిన రెండువిధములుగ విభజింపవచ్చును. అందొకటి ద్రుతప్రకృతికములు, రెండు కళలు. మనభాషలో నాలుగుపద్యములను సరిగా వ్రాయవలయు నన్నఁ గళాద్రుతప్రకృతిక స్వరూపమును దెలిసికొని తీఱవలయు ననుసంగతి యాంధ్రభాషాకోవిదులకుఁ దెలియనిది కాదు. ఈకళాద్రుతప్రకృతికములలో నంతర్గతము లగు కొన్నివిషయములలో నాంధ్రవైయాకరణులకు మతభేదములు గలవు. ఇప్పుడు బహుకాలమునుండియు వివాదగ్రస్త మగు "నేను" శబ్దమును గూర్చి విచారింపవలసియున్నది. 'నేను' అనుశబ్దము ద్రుతప్రకృతికమా? కళయా? అనువానిని విమర్శించుటకు ముందు ద్రుతప్రకృతిక మన నెట్టిదో తెలిసికొనవలసియున్నది.

ద్రుతమునకుఁ బ్రకృతియైనది ద్రుతప్రకృతిక మనఁబడును. వాగనుశాసనోపజ్ఞం బగునాంధ్రవ్యాకరణమునందు "ద్రుతాఖ్యో నః" అని సామాన్యముగా నకారము ద్రుత మని చెప్పఁబడినది. దీనినే చిన్నయసూరి "నకారంబు ద్రుతంబు" అని యనువదించి మఱలఁ దమ సంస్కృతసూత్రాంధ్రవ్యాకరణమున "విభక్త్యాగమచాన్తో ను ద్రుతః" అని వివరించెను. ప్రౌఢవ్యాకరణకర్త "నకారం బసాధారణంబు ద్రుతంబు" అని సూత్రించి వివరణములోఁ బైచిన్నయసూరి యభిప్రాయమునే బలపఱిచియుండెను. ధర్మంగ, కవ్యందేన ఇత్యాదులం దవ్యాప్తి వారణమున కై ప్రత్యేకముగా బిందువును విధించుకొనెను. "ద్రుతాఖ్యో నః" అని సామాన్యముగాఁ జెప్పి వాగనుశాసనులకుఁ దమ యభిప్రాయమందే తాత్పర్య మని నిరూపించి యుండెను. ఆసందర్భమున "సన్నిష్టసఖ" మొదలగు వాక్యములు విచారణీయములే యైనను వానిని విమర్శించుట కిది తావుగాదు.

ఈరీతిగా వాగనుశాసనాదులు ద్రుతస్వరూపమును జెప్పియుండిరి. కాని యది సరియైనది మాత్రము కాఁజాలదు. "గిరివ్రజ మన్పురంబు" "కన్పట్టు"

"యిన్వడ" ఇత్యాది బహులక్ష్యములతో సరళాద్యాదేశములు ప్రసక్తించుచుండు టచేతఁ గేవలసర్వనకారంబులును ద్రుతంబు లనుట తగదు. "విభక్త్యాగమచార్థో ను ద్రుతిః" అని కాని "నకారం బసాధారణంబు ద్రుతంబు" అని కాని యంగీకరించినయెడలఁ గగ్గవ, చగ్గవ, చగ్గొండలు, కందోయి, మొద లగువానిలోని ప్రకృత్యవయవనకారమునకు ద్రుతత్వము సిద్ధింపదు గాఁబట్టి సరళాద్యాదేశము లెట్లు సిద్ధించును? పోనీ కగ్గవ ఇత్యాదులందు సామాసికవికార మని కాని చిన్నయసూరి సంస్కృతసూత్రాంధ్రవ్యాకరణములోఁ జెప్పినట్లు "కృతోల్లోప స్తనాదిభ్యః కపానాం తు గబా మతాః" అని కాని, కందోయి అనుచో సామాసికవికార మని కాని కన్నుందోయిలోని లుప్తశేష మని కాని యేదో రీతిగా సమాధానము చెప్పుకొంద మన్నను "కగ్గెలచి, చగ్గడిచి, చజ్జెపి" ఇత్యాదిరూపములు కుదురవు గదా "ఎందే డెందము" అనుచో నెందేన్ అను శబ్దములోని నకారము ద్రుతము కాకుండుటచే లోప మెట్లు సిద్ధించును? ప్రయోగములనుబట్టి కొన్నియెడలఁ బ్రకృత్యవయవనకారముకూడ ద్రుతకార్యమును బొందు ననుకొన్నచోఁ గందోయిలోని క్లిష్టతయును "కృతోల్లోప స్తనాదిభ్యః కపానాం తు గబా మతాః" అను ప్రత్యేకవిధియు ననక్కఱలేకయే యిష్టరూపములు సిద్ధించును. శబ్దానుశాసనుఁడు సామాన్యముగా "ద్రుతాభ్యో వః" అని విధించుటలో నుద్దేశ మిదియే కానోపును. కనుకనే "వర్గయుక్పరళములు పరము లగునపు డొకానొకచో ద్రుతమునకుఁ బూర్ణబిందువును గానంబడియెడి" అను సూత్రముక్రింద కన్ + దోయి = కందోయి అని యుదాహరించుట సరిపోవుచున్నది. "సిద్ధి ర్లోకాద్వ్యక్త్యా" అను సూత్రముచొప్పునఁ బ్రయోగములను బట్టియే సందేహనివారణము చేసికొనందగును. "విభక్త్యాగమచార్థో ను ద్రుతిః" "నకారం బసాధారణంబు ద్రుతంబు" ఈరెండును బ్రపంచార్థ మని తెలియఁదగును. కాని చిన్నయసూరి "కృతోల్లోప స్తనాదిభ్యః కపానాం తు గబా మతాః" అనుచోట వృత్తిలోఁ జగ్గొండలు అని వ్రాసి "అస్య ద్రుతత్వాభావా న్నానుస్వారః" అని ప్రకృత్యవయవనకారమునకు ద్రుతత్వమును నిషేధించియున్నాఁడు. కన్గెలచి, చన్జెపి, ఇత్యాది రూపములు ప్రకృత్యవయవనకారము ద్రుత మనినఁ గాని సిద్ధింపవు, ఎందేని + డెందము అనుచో "అపి శబ్దార్థస్యైతః" అను సూత్రముచే నికారమునకు లోపము రాఁగా ఎందేన్, అనుచోఁ బ్రకృత్యవయవనకారము ద్రుత మనకున్న నెందేడెందము అనుచో

నకారలోపము సిద్ధింపదు గదా ? కావునఁ బ్రకృత్యవయవనకారము ద్రుత మనఁదగదు. కనుకనే యహోబలపతి నుమాగమస్థలమున మకార మిత్సంజ్ఞక లది కానఁ బ్రకృత్యవయవత్వము సిద్ధింపఁగా ద్రుత ప్రకృతికత్వము సిద్ధించుచున్న దని చెప్పియున్నాఁడు. అతివ్యాప్తి ప్రయోగంబులఁ బట్టి వారించుకొనఁదగును.

ఇంక నన్నయభట్టుమతమున ద్రుత మన నెట్టిదో విచారింతము. ద్రవతీతి ద్రుతః, అనువ్యుత్పత్తిచే ననవరతమును మాఱిపోవునది ద్రుత మనందగును. "ద్రుతాఖ్యో నః" అని నన్నయసూత్రము. వ్యాఖ్యాతలు నకారపుహల్లే ద్రుత మను నుద్దేశముతో నుదాహరణము లిచ్చినట్లు కన్పట్టును. ఉత్వవిశిష్టనకారమే ద్రుత మనుచో నెండేని + దొంగను ఇత్యాదులయం దికారము లోపింపఁగా ఎండేన్ అనుచో నకారపుహల్లే కాని నువర్ణము లేదు. కాన నిట నకారలోప మెట్లు? ఉత్వవిశిష్ట మగుచున్నచో "ఎండే దొంగను కందళింప" అను పెద్దనార్యుని ప్రయోగము సిద్ధించుచున్నది. అపికళ్యాద్యేతః" అనుసూత్రవ్యాఖ్యానమున నహోబలపతి "రామునే సీతనేఁ గొలిచెద" అను రూపము సిద్ధించుటకై యీసూత్రము చెప్పఁబడిన దని చెప్పి యీయభిప్రాయమునే తెలుపుచున్నాఁడు. అప్పకవి తెలుఁగున ద్రుతమును చెప్పెడిచోటఁ బొల్లుద్రుతంబు, పొల్లనకారంబు అని వాడుచుండును. కాన నప్పకవియభిప్రాయము నిట్లు యున్నది. కాని కొన్నిచోటుల నహోబలపండితుఁడును నప్పకవియును "నుస్వరూపము" కూడ ద్రుత మని సూచించియున్నారు. అథర్వణాచార్యులు "స్వత్వం ప్రాప్తే మతా బిందు స్సమాసే తు ప్రయోగతః" అని దీనిచే "ను"స్వరూపము కూడ ద్రుత మని చెప్పియున్నాఁడు. "అవికారగతే త్వస్మిన్నపి సరళా ఏవ సంతి తే పరతః" అనుసూత్రవ్యాఖ్యానమున బిందువికారమును బొందకున్నను సరళములు వచ్చు నని చెప్పుచు నహోబలపండితుఁడు స్వత్వరూపము నీయకుండుటచే స్వత్వము ద్రుతరూపము కా దని గోచరించును గాని సూత్రమునకు, స్వత్వరూపము కూడ ద్రుత మగు నన్నయభిప్రాయము గలదు. బింద్వాదివికారమును బొందకున్నను ద్రుతముమీఁద, అనఁగా స్వత్వముమీఁద, నున్న పరుషములకు సరళము లగు నని యర్థమువచ్చును. ఇది యప్పకవికిఁగూడ సమ్మతమే యయినట్లు స్వత్వబిందువుల నుదాహరించి సంశ్లేషము నుదాహరింపక పోవుట స్పష్టపఱచుచున్నది. కాని సూత్రకారుఁడు బిందులోపములను విధించినట్లు సంశ్లేషము విధింపలేదు. కాని "లుక్సంశ్లేషౌ నాచి" అనుసూత్రముచే ద్రుత

మునకు సంశ్లేషవిధానము జ్ఞాపిత మగుచున్నది. నన్నయమతమున యకారాది పదములు తెలుఁగునఁ గలవుగాన నపుడు యకారము హల్లగుటచేతను, ప్లుత ముకంటెఁ బరమైన యకారము "సర్వత్రాజ్యత్వార్యం యస్య ప్లుత ప్రకృతికేభ్యః" అనుసూత్రముచే సద్వద్భావము పొందినను భూతపూర్వహల్త్వముచేతఁగాని యకారశ్రుతిచేతఁగాని దానికి లుక్సంశ్లేషరూపము లుండునేమో యనుసందేహమును వారించుటకై యట్లు నిషేధించియుండును. బాలసరస్వతి కలిగెన్ మెన్ని, కలిగెమెన్ని, అనురూపములు కాకుండుట యీసూత్రమునకు ఫల మని చెప్పియున్నాఁడు. అచ్చుపరమైనచో సంశ్లేషము రా దనుటచే హల్లు పరమైనచో సంశ్లేష మగు ననువిధి జ్ఞాపిత మగుచున్నది. అది యును గాక "ప్రాప్తి పూర్వకోహి నిషేధః" అనునభిజనోక్తిచొప్పున హల్లు పరమైనప్పుడు సంశ్లేష విధానము లేకున్నను అచ్చు పరమగునప్పుడు నిషేధించుట హల్లు పరమగున పుడు సంశ్లేషవిధానముఁ బర్యవసించుచున్నది. కాఁబట్టి అవికారగతే అను దానికి బిందుసంశ్లేషరూపవికారమును బొందకున్నను అని కాని, తస్మిన్నపి అనుచో అపికి ఉక్తసముచ్చాయక మని కాని జ్ఞాపితసముచ్చాయక మని కాని చెప్పవలయును. దీనినిబట్టి నన్నయకు "ను"స్వరూపముగా ప్లుత మను నభిప్రాయము గల దని గ్రహింపఁదగియున్నది. అహోబలపతి యు ను "అత్ర నకారస్య స్వత్వ సంశ్లేషా వుభా వపి సంభవత ఏవ" అని నుడివియున్నాఁడు. మఱియు శబ్దానుశాసనులు కళలను చెప్పునపుడు "త్రిషుద్వ్యేకమప్తి సు ప్త ద్వ ప్రవచనీయజవిభక్తిః" అని ప్రథమేతరవిభక్తులు ప్లుతప్రకృతికము లని చెప్పి యున్నాఁడు. "కూర్చి లను నదూ భవే ద్వితీయా తు" అను సూత్రముచే ద్వితీయావిభక్తి ప్రత్యయము "ను" స్వరూప మని కదా తెలుచున్నది. అట్టిచో ద్వితీయావిభక్తి ప్లుతప్రకృతిక మని యన్నవాగనుశాసనుని యభిప్రాయము "ను" అనియేగదా. మఱియు "ని" అనునది ద్వితీయావిభక్తి గనుకనే యది ప్లుత ప్రకృతిక మగుచున్నది. మధ్యమపురుషభిన్నము లగుధాతువులలో నేకవచన ములు ప్లుతప్రకృతికములు "ఉత్వయుతే వనకారే స్యాతాం మధ్యమోత్త మైకవచనానాం" అనుసూత్రము "వత్తును, వచ్చితిని" ఇత్యాదులందు "ను" స్వరూపమే ప్రత్యయ మని చెప్పుచున్నది. కాఁబట్టి "త్రిషుద్వ్యభిన్నములు ప్లుత ప్రకృతికము లన్ననన్నయ యభిప్రాయము "ను"స్వరూప మనియే కదా. నకారపుహల్లే ప్లుత మైనచో నివి ప్లుతప్రకృతికము లన్నసంగతి యెట్లు సంబం

ధించును ? నకారపుపొల్లే ద్రుతమని యాగ్రహమైనచో "కవిభల్లస్యః క్రియా
ణాం నామ్నాం చోల్లోప ఇష్యతే హ్యేషు" అనుసూత్రముచే "ఉకార"లోప
మును జేసికొని యప్పుడు ద్రుత మని యనుకొనవలయును. అపైని నకారపు
పొల్లే ద్రుత మైనచో స్వత్వముమీఁది ద్రుతకార్యములు చేసిన "రోహిణి
యొండె నొండె ను న-రుంధతి (భా. విరా. 1-223) మొద లగుభారతప్రయో
గము లెట్లు సిద్ధించును ? "ను" అనుప్రకృతిచే "న్" అను వికృతికి గ్రహణ
మున్నను "న్" అను వికృతివల్ల "ను" అను ప్రకృతికి గ్రహణము రాదు. "క్వచి
ద్వికృతిః ప్రకృతిం గృహ్ణాతి" అను పరిభాషయొకటి కలదు కాని యది వికృతి
ప్రకృతిని గ్రహించ దను "గ్రహిజ్యా" సూత్రభాష్యమందు నిరాకరింపఁబడి
యుండుటచే నాపరిభాష ప్రమాణము కాఁజాలదు. సంస్కృతవ్యాకరణోక్త
మగున్యాయాదికము తెలుఁగునకు బ్రవర్తింప దని క్లిష్టముగాఁ జెప్పికొన్నప్పు
డైనను "వచ్చుచున్నాను" ఇత్యాదులందు "ను" అనునది ద్రుతప్రకృతిక మెట్ల
గును. వత్తున్, వచ్చెన్, ఇత్యాదులలో నుత్వలోపము వచ్చును గాన నట
ద్రుతత్వము సంభవించును గాని వచ్చుచున్నాను ఇత్యాదులందు ఉత్వలోపము
సంభవింపదుగదా ? ఉన్నా నిత్యాదులం దుత్వలోపము లే దని ప్రౌఢవ్యాక
రణకారుఁడు చెప్పియున్నాఁడు. "వచ్చితిని" అనుచోఁ గవిభల్లటసూత్రము
నకుఁ బ్రవృత్తియే లేకుండుటచే నది ద్రుతప్రకృతిక మెట్లగును. విశాలదృష్టి
తోఁ బ్రథమోత్తమపురుషైకవచనములకు ద్రుతప్రకృతికత్వము చెప్పిన సూత్ర
కారునియభిప్రాయమును సంకుచింపఁజేయుట భావ్యముకాదుగదా ? "వచ్చి
తిని" ఇత్యాదులందు "ను" అనునదే ప్రత్యయముగాన నాదేశము స్థానివంటి
దగుటచే ద్రుతప్రకృతికత్వము గలిగి "పద్యభేదావసానేతు శ్లిష్టతా నస్య
కథ్యతే" అనియు "పద్యావసానే సర్వేషాం స్వత్వం నాప్నోతి సాధుతాం"
అని యు "వాక్యాంతగతపదానాం చ" అని యు మొద లగు సూత్రప్రామా
ణ్యమువలన సంశ్లేషరూపములు సిద్ధించును. ద్రుతప్రకృతికత్వము గలిగినతరు
వాతనే గదా "వచ్చును" మొదలగువానిలోని చివరియుత్వము లోపముగలు
గుట. ఈయభిప్రాయమునే "హలవసానంబులు పరం బగునపుడు ద్రుతంబున
కేని ద్రుతస్వరంబున కేని లోపంబు విభాష నగు" అను చిన్నయసూరిసూత్ర
ము ప్రకటించుచున్నది. "ఇంతి యుఁ బతియు ను నెవ్వరొక్కో (భార. విరా. 2-30)
ఇత్యాదులలో ద్రుతముమీఁద మఱల ద్రుతంబు వచ్చినది. నకారపుపొల్లే

ద్రుతమైనయెడల "పలియు న్ను" అని గ్రామ్యరూపముగా నుండవలసి వచ్చును. "ద్రుతా ద్గ్రితః క్వచి చ్చాత్ర దృశ్యతే కవిభాషితే" అని ద్రుతము కంటె ద్రుతము వచ్చు నని చెప్పిన యథర్వణునియభిప్రాయము "పలియున్ను" ఇత్యాదిరూపము లుండు నని కాదు గదా. "మదీయభాషణ మెన్నఁడు న్నేని మోఘుంబుగాదు" అను భారతప్రయోగమును "నో వా ద్విత్వం క్వచి ద్దీర్ఘం పరప్రాశేన సంగతే." అను నథర్వణకారిక కుదాహరించిన యహోబలపతియభిప్రాయ మిదియే యై యున్నది. ద్రుత మన "ను" స్వరూపము కూడ నగుటచే తనే ద్వితీయాచార్యుఁడు "ద్రుతస్య హలి బిందు స్స్యా ల్లిప్తత్వం చ క్వచిత్స్వతా" అని యు ద్ఘోషించియున్నాఁడు. అప్పకవి "చెన్ను, పులిజున్ను, దొరవన్ను" మొదలగుపదములు ద్రుతప్రకృతికములు కా వని చెప్పి యీయుద్దేశమునే తేటపఱిచెను. కాని యచట "ద్వితీయావిభక్త్యంతము లగు నిన్ను నన్ను తన్ను శబ్దములు కూడఁ గల వనుటలో నుద్దేశమేమో తెలియదు. కాఁబట్టి "ద్రుతాద్యో నః" అను సూత్రమునకు అప్పకవి, యహోబలపతి, మొద లగువారు చెప్పినట్లు "ను" స్వరూపముకూడ ద్రుత మని గ్రహించుట యుక్తము. నన్నయసూత్రములకు వార్త్తికము లనఁదగు నథర్వణకారికలు సంప్రదాయముగా "ను" స్వరూపముకూడ ద్రుత మని బోధించుచున్నవి.

అర్వాచీనులు కొందఱు ద్రుతస్వత్వముమీఁద సరళాదేశ మెచ్చటను గనుపట్టుట లేదనివక్కాణించుచున్నారు. ఇదిసకలపండితసమ్మతి విరుద్ధమగుసంగతి. వారు భారతాదులలోని ద్రుతస్వత్వముమీఁది సరళాదేశములను దిద్దుదు రనుటలో సందేహమించుకంతయు నుండదు. వారు ప్రాసస్థలములలో సరళాదేశములున్నఁ గాని యంగీకరింపరు. ద్రుతస్వత్వముకంటె ద్రుతకార్యముల నంగీకరించి ద్రుతసంబంధికార్య మగుసరళాదేశము నంగీకరింపకపోవుట యెంతయుచితమో విపశ్చిదగ్రేసరు లూహింతురుగాక. ధారాళముగను హృదయంగమముగను గవిత్వము చెప్పు నేమనాకవి మొదటిపాదమునుండి రెండవపాదములోనికిఁ గాని పాదములలో యతిస్థానముదగ్గఱకుఁ గాని ద్రుతస్వత్వరూపమును లాగుకొని వచ్చి యటఁ బ్రాసానుగుణముగా సరళాదేశము చేయును? ఇట్టియనౌచిత్యమునే "పద్యావసానే సర్వేషాం స్వత్వం నాప్నోతి సాధుతాం" అను నథర్వణువచనము సూచించుచున్నది. ఇట్లైనను స్వత్వముమీఁద సరళాదేశము చేసిన ప్రదేశములు లేకపోవు కాని బహువిరళముగా నుండును. ద్రుతస్వత్వముమీఁద

సరళాదేశము రానియందులకుఁ బ్రబల ప్రమాణమును జూపవలసిన బాధ్యత వారియందున్నది. ద్రుతస్వత్వముమీఁద సరళాదేశములు వచ్చుటకుఁ గొన్ని ప్రమాణములు ముందు తెలుపుచున్నాను. అప్పకవి "అధికారగతే తస్మిన్నపి సరళా ఏవ సంతి తే పరతః" అనుసూత్రమున కుదాహరణములుగా "తండ్రి పంపునను గాంతారమున కేఁగి" "అతివతోడను జేకుఁగా కుటెంట వసి చె" "భామినిని బట్టుకొని పోయి" అని ద్రుతస్వత్వముమీఁద సరళాదేశము వచ్చినరూపము లిచ్చియున్నాఁడు. ఇట దిద్దుటకు వీలున్నను ద్రుతస్వత్వము మీఁద సరళాదేశము వచ్చుట కుదాహరించుటచే దిద్దుట కుదురదు. కారణ హరిశ్చంద్ర ద్విపదలో "మనుఁడీఁగనాచు తే-నాఁగారుగాఁగ; నెనయ జక్కనలు పా-లింపనుగాఁగ" అనుచో ద్రుతస్వత్వముమీఁద సరళాదేశము చేయఁబడినది. పాలింపనుగాఁగ అనుచో సముచ్చయార్థకద్రుతస్వత్వముమీఁద సరళాదేశము చేయకున్నచో "గాఁగ" "గాఁగ" అనునను ప్రాసము తప్పుచున్నది. అనుప్రాసము నియతము కాకపోయినను పైనుదాహరింపఁబడిన రెండుపాదంబులనే కాక పూర్వోత్తరపాదంబులందు "గాఁగ" "గాఁగ" అనియుండ దీనిలో నొక్కదానిలో "కాఁగ" అని దిద్దినచో బ్రక్రమభంగము గలుగును. కావున నిట ద్రుతస్వత్వముమీఁద సరళాదేశము చేయఁబడినదనియే చెప్పి తీరవలయును. మఱియు నప్పకవీయమున "నగరమునకు మహీజాత-నుగొనివచ్చె" (అప్ప 5. 126) అనునది "అధికారగతే తస్మిన్నపి సరళా ఏవ సంతి తే పరతః" అను సూత్రము క్రింద నుదాహరణముగా నీయఁబడినది. ఇట్లు ద్రుతస్వత్వముమీఁద సరళాదేశములు మార్పరానివై కనుపట్టుచుండ ద్రుతస్వత్వముమీఁద సరళాదేశరూపములు ప్రాచీనలక్ష్యలక్షణసమ్మత ప్రమాణములు కనుపట్టకున్నవియనుటలో నుద్దేశము తెలియకున్నది.

తాను నేను పదంబులు ద్రుతప్రకృతికము లని చాలమంది పండితుల యభిప్రాయము ను, బాలవ్యాకరణాదిగ్రంథోక్తము ను నగుటచేఁ గళ లను సందేహ మేల కలిగెనో చెప్పవలసియున్నది. "కవచోవలును గాండీవము, నవల నిడంబనుపు ముంద అరదము డిగు మే, ను విడవ దిగిమొద" (భార.శల్య.2ఆ) అనుభారతపద్యమున నేనుశబ్దముకంటెఁ బరమగు విడవశబ్దములోని వకారము పకార మైనఁ గాని ప్రాసము సరిపోదు. కాఁబట్టి నేనుశబ్దము గళ యగును. అప్పుడు గసడదవాదేశము వచ్చును గాన ప్రాసము సరిపోవును. ద్రుతప్రకృ

తికమే నైనచో నేను విదప నని యుండును. అప్పుడు ప్రాసభంగ మగును. అందువలన నిది కళయా? అని సందేహము గలుగుచున్నది. ఈ "యేనువిదప" అనునది యాంధ్రపండితలోకంబును గలంచివైచుచున్న ట్లందఱకుఁ దెలిసినదే. దీనివిషయమున నాకుఁ దోఁచినయభిప్రాయమును విన్నవించుకొనుచుంటిని.

సకలభాషానుశాసనుఁ డగునప్పయభట్టారకుఁడు "గసడదవా స్స్యుః ప్రథమామాత్రా ద్వాత్తాస్తదో ర్వినా త్వైతే" అను సూత్రముచేఁ బ్రథమావిభక్తిమాత్రముకంటెఁ బరములైన పరుషములకు గసడదవలు వచ్చు నని చెప్పుచుఁ బ్రథమావిభక్త్యంతము లగు తాను నేను శబ్దంబులకు మాత్రము రావని నిషేధించెను. ఇచట నర్వాచీనులు ద్రుత మనఁగా ద్రుతినిఁ బొందునది యని యన్వర్థనామముగఁ జెప్పుచు ఉకారలోపము గలిగినపుడే నేను శబ్దము ద్రుతప్రకృతిక మనియు, ఉకారలోపము గలుగనపుడు కళ యనియు స్థాపించుచు "ఏనువిదప" అను తిక్కనప్రయోగమును జూపుచున్నారు. నేనింతకుఁ బూర్వము ఉత్వవిశిష్ట మగున కారముకూడ ద్రుత మని నిరూపించియుంటిని. కావున నేను తాను శబ్దంబులందును ఉత్వవిశిష్టము ద్రుత మనుట యుక్తము. నేన్ అనునదియే ద్రుతప్రకృతిక మైనచోఁ బరుషములు పర మగునపు డొక్కయర్థబిందురూపమే ప్రయోజన మని చెప్పవలయును. "దీర్ఘాచ్చ స్థాదపి వ సక్తేయుః" అనుటచేఁ బూర్ణబిందువు రాదు. "వినా ద్విత్వేయం స్యా దస్మదాత్మనోః స్వం తయోరపి" అను ద్వితీయాచార్యోక్తిచేతను భారతప్రయోగములను బట్టియు సాశ్లేషరూప ముండదు. సరే, స్వత్వముమీఁద సరళాదేశమును వా రంగీకరింపరుగదా. ఒక్కయర్థబిందురూపమునకై సంజ్ఞావిధానము గౌరవము గదా. అంచు ఇత్యాదులందువలె "తస్య స్యాచ్చ పూర్ణబిందు రపి" అని ప్రత్యేకముగాఁ జెప్పినట్లు ఒక్క బిందువును విధించుకొన్నచోఁ బ్రక్రియాలాఘవము గలదు. సరళస్థిరములు పర మగునపుడును ఒక్క లోపమును విధించుకొన్నచో సూత్రలాఘవమే కాక ప్రక్రియాలాఘవముగూడఁ గలదు.

మఱియు వాగనుశాసనుఁడు "వా త్వాస్తదో ర్ద్రుతస్య స్యా ల్లుక్" అను సూత్రముచే సరళస్థిరములు పరమగునపుడు నేను తాను శబ్దముల ద్రుతమునకు లోపము వికల్పముగా వచ్చునని చెప్పియున్నాఁడు. నకారపుపొల్లె ద్రుత మైనచో లోపము వికల్పము కావున 'నేవింటి' ననియే కాక 'నేన్ వింటి' నని

యనిష్టరూపము రావలసివచ్చును. నుస్వరూపమే యిక్కడను ద్రుత మని చెప్పినచో నేవింటిని, నేనువింటి, నను నభీష్టరూపములు నిర్బాధక మగుట యేకాక యనిష్టనివారణము కూడ నగును. ఈసూత్రవ్యాఖ్యానమున నహోబలపతి తానునునుఁడు, తానునుఁడు, నేనువింటిని, నేవింటి నని యుదాహరించెను. ఈయుదాహరణములు నేను తానుశబ్దములలో నుస్వరూపముకూడ ద్రుత మను నభిప్రాయమునే స్ఫుటీకరించుచున్నవి. నకారపుపొల్లు ద్రుత మని యనుకొన్నపుడు తాన్ నునుఁడు ఇత్యాద్యనిష్టరూపములను శంకించుకొని "యద్వా" అని పక్షాంతరమున సమాధానము చెప్పుచు "లుగాగ్వాద్రుత ప్రకృతికా త్పరతః పరుషే. నర శేచ నస్య స్యాత్" అను సూత్రము చేతనే లోపము గలుగుచుండఁగా మఱల నీసూత్ర మెందుల కని పూర్వపక్షము చేసికొని యీసూత్ర సామర్థ్యమున సంశ్లేషబిందువులు రావని సమాధానము చెప్పి దీనికిఁ బ్రమాణముగా "వినా ద్వితీయం స్యా దస్మదాత్మనో ష్వ్వంత యో రపి" అని యథర్వణకారికను జూపియున్నాఁడు. కాని యీసందర్భమున "నలోలో శ్చ" అను సూత్రములోని చకారమువలన నేనుశబ్దము యొక్క యుకారమునకు లోపము రాఁగా ద్రుతప్రకృతిక మగును గాన నకారమునకు దీనిచే లోప మగు నని చెప్పెను. ఉకారలోపము వచ్చినపిదప ద్రుతమైనచోఁ బైసూత్రముచే వికల్పముగా లోపమువచ్చును గదా, అపుడు పాక్షికమగు సంశ్లేషబిందురూపము లుండ వను వాక్య మెట్లు సరిపోవును ? కాన నహోబలపతియభిప్రాయ మెద్దియో తెలియదు. అథర్వణుఁడు సంశ్లేషమును నిషేధించుటచేఁ బారిశేషికన్యాయముచే మిగిలిన ద్విత్వాదులు రావచ్చును. "దీర్ఘా చ్ఛే ఖండ ఏవ న శ్లేషః" అను దానిచేఁ బూర్ణబిందు వెట్లును రాదుగదా? ముక్కుమూపుమన్నఁ దలచుట్టు త్రిప్పిచూపినట్లు అర్ధబిందులోపములను విధించుటకు మాఱు సంశ్లేషము రాదని చెప్పునా ? మఱియును "వాత్మాస్మదో ద్రుతస్య స్యా ల్లుక్" అనుసూత్రములోని "వా" పదము నేనువింటి, నేవింటి, నను ద్విత్వలోపరూపములనే కాని "నేన్ వింటి" అనుసంశ్లేషరూపమును జెప్పుటలేదు. నకారపుపొల్లు ద్రుత మని చెప్పినపక్షమున నీసూత్రము సంశ్లేషరూపమును గూడ బోధింపవలసియుండును. నేన్ వింటి ననుసంశ్లేషరూపము సర్వపండితవిరుద్ధ మైనది గదా! నేన్ అనునదే ద్రుతప్రకృతిక మని యాగ్రహమైనచో నేన్ వింటి నను ననిష్టరూపమును గాని, "వాత్మాస్మదో ద్రుతస్యస్యా ల్లుక్" అనుసూత్రములోని వాపద

మునకు నైయర్థ్యమును గాని యంగీకరించితీరవలయును. ఇంకను నేయపి శబ్దముచేఁ గాని యేచకారముచేఁ గాని వికల్పార్థమును జెప్పుట క్లిష్టముకాని వాశబ్దమునకు స్పష్టముగా వికల్పార్థము చెప్పుటలో బాధలేదు. సరిగదా మఱియొకయేయర్థమును జెప్పుటకు వీలులేదు. కాఁబట్టి యుత్వవిశిష్ట మగు నకారమే ప్లుత మని నేను తాను శబ్దములందుఁ గూడ నంగీకరింపవలెను. కనుకనే తానునునుఁడు, తాఘనుఁడు, నేనువింటిని, నేవింటి నని యహోబలపతి యిచ్చినప్లుతలోపోదాహరణములు సరిపడుచున్నవి. నేను అనునదియే ప్లుతప్రకృతికము కాన సూత్రకారునిపదము లన్వర్థము లగును. లేకున్న వాగనుశాసనులసూత్రమునందు నిరర్థకతాదోష మారోపింపవలసియుండును.

ఇంకను నన్నయభట్టీయవ్యాఖ్యాకారులలో నప్పకవి "వాత్మానదో ప్లుతిశస్య స్యాల్లుక్" అనుదాని నాంధ్రీకరించుట:—

"క. శ్యామాంగ ! నేను దానను, నీమాటలకొనప్లుతంబు_లేగు నిలుచు హ
ల్లామీఁదనుండు నప్పుడు, నేమనునను నేనుమనును-నీకృపవలఁగన్"

అనుపద్యములో ప్లుతలోపాభావపక్షమున "నేను మనును" నని యుదాహరించి నేను అనుప్వత్వరూపము ప్లుత ప్రకృతిక మని స్పష్టముగా నంగీకరించుచున్నాఁడు. లేనిచో నేన్మనుదు, ననిసంశ్లేషరూపమునే యుదాహరించి యుండును. మఱియు "వాత్మానదో ప్లుతిశస్య స్యాల్లుక్" అనుదానియాంధ్రీకరణమున "శుకమునిస్తుత ! ప్లుత-ప్రకృతులౌ నేను నా । నను రెండుదక్షింగ" అనుచోట "ప్లుతప్రకృతులౌ" అనువిశేషణముచే ఉకారప్లుతిని బొందిన నేన్ తాఁ అనునవియే ప్లుతప్రకృతు లనియు ప్లుతిని బొందని నేను తా నను నవి ప్లుతప్రకృతులు కావనియు భ్రమింపరాదు. ప్లుతినిబొందకున్నను ప్లుతిస్వభావమును మాత్రము గలిగియున్నచో ప్లుత మనఁబడును. అట్టిప్లుతమునకుఁ బ్రకృతియైనది ప్లుతప్రకృతిక మగును. కనుకనే "నగరమునకు మహీజాత-నుగానివచ్చి" అను స్వగ్రంథస్థోదాహరణము కుదురుచున్నది. ప్లుతప్రకృతులౌ అనువిశేషణము నేను తా ననునవి ప్లుతప్రకృతికములు కావుననే ప్రథమావిభక్త్యంతము లయ్యును గసడదవాదేశమును బొందవు, అనుహేతుప్రదర్శనముగా గ్రహించునది. లేక వస్తుస్థితికథన మని యైనను గ్రహించునది. నకారపు పొల్లు ప్లుత మనువారు కూడ "పొల్లనప్లుతంబు, పొల్లనకారంబు" అనునప్పకవి వాక్యములలోని పొల్ల అనువిశేషణమున కిట్టే గదా సమాధానము చెప్పవల

యుఱు. కావున నన్నయకవియభిప్రాయమును "నేను తాను" అను స్వత్వరూపములను ద్రుతాంతములేయని తేలుచున్నది.

మఱియు శ్రీకృష్ణయాపాలీయమునఁ జంద్రకకవి "తానుతుండైన మనుజుండు-తానుదానె! నేఁ జదివి ప్రోడ నైతి?-నేను జెప్పి" అని స్వత్వరూపములనే ద్రుతాంతములనుగా నుదాహరించియున్నాఁడు. ఇట్లు ప్రాచీనలాక్షణికులే కాక యర్వాచీనలాక్షణికులుకూడ నేనుతానుశబ్దములను ద్రుతాంతములుగనే యంగీకరించియున్నారు. చిన్నయసూరి తానునేను శబ్దములకు సంశ్లేషము లేదని తాఁజదివె, తానుజదివె అనియుఁ, ప్రౌఢవ్యాకరణకర్త ప్రత్యయాగమావ్యయాత్మకమై యవ్వవిశిష్ట నుగునకారము ద్రుత మని చెప్పి ప్రత్యయాత్మకమైనదానికి "నేను" అనియు నుదాహరించిరి. ఇంకఁ బ్రయోగము లెట్లున్నవో పరికింతము. భారతాదిగ్రంథములలో నెల్లయెడలను స్వత్వమునీఁదనే కాక నేనుతానుశబ్దములమీఁదను సరళాదేశములే చేయఁబడినవి. కాని యవి ప్రాసస్థలములం దున్నవే కాని యంగీకరింప రనుట నిశ్చయము. విరాటపర్వములో "క. చరువానిచేయు కార్యం, బరకష్టము పొద్చి నేను-పుర మెలఁగుదుఁ దా, నురు బయఁటూసికొనుటఁదన! మును మెలఁగిన మెలఁకువకును-ము న్నగుఁబిదపన్! (1-125) అనుపద్యములోఁ దానును అని ద్రుతప్రకృతికముగా వాడఁబడినది. ఇట సముచ్చయము కాదు. పాదపూరణ మని త్రోసివేయుట యుక్తము గాదు. ఇట్లే పాంచాలి కీచకవధానంతరమున నర్జునునితో సంభాషించునపుడు "అట్లుగాక యుంతె యనవేల నీవుదీ తెలుఁగు గొంతె నేను-నెఱుఁగకున్న! దానఁగాదు (భార. విరా. 353) అని చెప్పిన యీపద్యమున నేను అనునది ద్రుతప్రకృతికముగాఁ బ్రయుక్తము. సముచ్చయము మాత్రము కాదు. మఱియు "మ॥ దఱ నిను బాహ్లీకుఁ గురునిఁ-ద క్కటివారిని నమ్మ యేను నే ర్తట నని పేరుఁ బూనితిఁ గ-డింది మగంటిమి తోడు సాలదే" (భార. ఉద్యో. 2-294) ఇట సముచ్చయ మని చెప్పఁ దలఁచుపక్షము. "అంబవృత్తాంత మరయంగ - నను దినంబుఁ! దగినవారలఁ బుచ్చుచుఁ-దలఁకుచుందు! నేను పడినయా కాఁకంత నేపుకక్కి! ఘక్కి యుంచియు రాజుల-మక్కువనఁదు" (భార. ఉద్యో 4 331) ఇట సముచ్చయ మని యెట్లు చెప్పనగును? పైనుదాహరింపఁబడిన భారత ప్రయోగములేకాక యితరమహాకవిప్రయోగములును గలవు.

"కం॥ హనుమంతుం డిపు డేమని ! వనితారత్నంబులోఁడ - వదరునొ నేనున్ ! వినిమొదఁగా కని యొకమఱుఁ! గున నుండెన్ (రామాయ. 6.146)

ఈపద్యమున నేనున్ అనుచో సముచ్చయము కా దని స్పష్టము. పాదపూరణ మును గాదు. "పదరునొక్కొ నే వినిమెద" ననినచోఁ బాదపూరణ మక్కఱ లేక యే సరిపోవుచుండఁ గని యిట్లు పాదపూరణముగాఁ బ్రయోగించియుండఁ డు. "ఏనును మునివరుఁ గాంచినయానెలవున కేఁగి (షోడశకుమారచరిత్రము. 4. 96) అని యనంతామాత్యుఁడు ప్రతాంతముగాఁ బ్రయోగించెను. కేవల మీపద్యమును విన్నచో సముచ్చయముగాఁ దోఁచునుగాని యీసందర్భమును గాంచినచో సముచ్చయముగాఁ దోఁపదు. విస్తరముగు పరిశీలిచే నిటఁ దెలుపలేదు. "అగుచుఁ జననితాంబాకులీధవప్రాణవాయువులతో వసరెదు నేను నివ్వెఱఁజెప్ప" (రాఘవ పాండ 4. 88) అను రాఘవపాండవీయపద్యమున నేను నివ్వెఱ అనుచో వ్యాఖ్యాతయుఁడు ఏను అని వ్రాసి నేను అని యర్థము వ్రాసెను. ఇది ప్రతాంతము కాకున్నచో ఏనున్ అని వ్రాసి నకారము పాదపూరణ మని యనవలయునుగదా, ఇదే రీతిగా వసుచరిత్రమున "ఈమహితాంగుళీయము। ర్వీశుఁ డొసంగి కొనిపె నేనును వచ్చితి నీక్షణంబునన్" అనుపద్యమునఁ డీకాకర్త నేనును వచ్చితి ననుచోట నేను వచ్చితి నని యర్థము వ్రాసెను. ఇట్లు ప్రాచీనులగుమహాకవులయొక్క లక్ష్యలక్షణపద్ధతి పరిశీలింపఁగా నేను తాను శబ్దములు ప్రతప్రకృతికము లని స్ఫుటముగాఁ దెలియుచుండ వీనిని గళ లనుట యెంత యుచితమో విమర్శకాగ్రేసరు లూహింతురుగాక.

ఇంక "నేను విడచు" ప్రయోగగతి యెట్లో యాలోచింతము. "ఏన విడచు" అని గాని మఱియొకరీతిగాఁ గాని దిద్దుట యుక్తము గాదు. కవియుద్దేశ మెద్దియో గ్రహించి సరియగుసమాధాన మూహింపవలయును గాని మనచేతిలోఁ గల మున్నదని మన చిత్తమువచ్చినట్లు దిద్దుట భావ్యముగాదు. వ్రాఁతప్రతులలో ఏను బిడచు, ఏను పిడచు, అనియును గనిపించుచున్నవని కొందఱు చెప్పుచున్నారు. ఏను వెనుక నని పాఠాంతరమును గలదు. అప్పు డేవిధమైన బాధయును లేదుగదా. ఇంక నప్పకవి సంధిగతప్రాసమున కిచ్చిన యీ "యేనువిడచు" అనునుదాహరణమును గుదుర్చవలె నన్నచో నిట్లు చెప్పవలయును. ఏనుబిడచు అనియున్నపుడు నిర్బాధముగా నప్పకవి సంధిగతప్రాసోదాహరణము సరిపోవును. "వబయో రభేదః" అని యున్నది గనుకఁ బ్రాసమును సరిపోవును. అప్పకవి వబలకభేదయతి చెప్పి తద్ద్వారా యభేదవర్గయతి చెప్పి వకారమునకును పవర్గమునకును యతి సిద్ధింపఁజేసెను. వవలకుఁ బ్రాసము భారతకవుల కిష్టమై

నట్లు "అవసరజ్ఞుం డయి వ్యాసుఁ జేతెంచె నంత సత్తపసి। కపిలగడ్డంబును" అనుపద్యమువలనఁ దెలియుచున్నది. కపిలగడ్డంబు ఇత్యాదికముగా దిద్దినచోఁ దభినయముస్నవ యనుచో వర్ణసారస్యము చెడును. కావున నభేదయతి యభేద వర్గయతులవలెనే యభేదప్రాసము నభేదవర్గప్రాసము నంగీకరించినచో నిష్టసిద్ధి యగును. పవప్రాసము నంగీకరించుటలో మూలము బవప్రాసమేగదా, పవప్రాసము నంగీకరించి బవప్రాసము నంగీకరింపకపోవుటలో హేతు వెన్నియుఁ గాను పింపదు. ద్రావిడభాషలలో వర్గప్రాసము గలదని భాషాశాస్త్రవిదులు చెప్పుచున్నారు. నేను పిదప పదుపాఠమును విచారింతము. "ఏచక్కం బెట్టువాఁడనే పాందవులన్" అనుచోఁ దిక్కనకవి ప్రథమాంతములు నాంతములును గానఁ బ్రథమాంతకార్యము కూడ రావచ్చు ననెను. అది సకలలాక్షణికవిరుద్ధముగాన నుపేక్షణీయము. పెట్టువాఁడనే అనుచో ఏన్ అని విడఁదీయుటలో సారస్యభంగము గలదని సకలపండితులకును విదితమే. ఏతాదృశ ప్రయోగములు చాలమంది మహాకవులు ప్రయోగించియున్నారు. "నేచెల్ల నోయమ్మ - యీ చక్కనన్న। రాచతేజముగల - రత్నాలపెట్టె" అని హరిశ్చంద్ర ద్విపదలో రెండవభాగమునఁ గలదు. ఇట నేన్ చెల్లను అనుచో నేఁజెల్లనని కావలయును. దిద్దినచోఁ బ్రాసభంగ మగును. దశావతారచరిత్రమున, శ్రీకరమత్స్యమూర్తి ....అని శకారప్రాసతోఁ బ్రారంభింపఁబడి "ఎంతేకృపఁ బన్నాభసచి-వేశ్వరుఁ గృష్ణసుధీంద్రుఁ బ్రోచుతన్" (1-ఆ.1) అని ప్రయుక్తము. ఎంతేఁ గృప అని యుండవలయును. అట్లున్నచోఁ బ్రాసభంగ మగును. "కాన తగం బొందుట యుక్త మీయుభయమున్ సంతుష్టి నైన్యనైకిన్" అను భారతప్రయోగమునఁ గూడఁ గానఁ దగ ననియుండవలయును గాని దిద్దినఁ బ్రాసభంగ మగును, కాన=అరణ్యము అని యర్థము చెప్పుట కవిహృదయము కాదు. మఱియుఁ గవిసంజీవనియందు "సీ. అపరాధి నగుదు నైననపదాశ్రితుఁడఁ గాను, న పవిత్రుఁ జేయుమన్-" అనుచో నినన్ + పదాశ్రితుఁడ నని ద్రుతాంతముమీఁద సరళాదేశము చేయలేదు. కావునన్ + పవిత్రు-ఇటఁగూడ సరళాదేశము చేయలేదు. సరళాదేశము చేసినచోఁ బ్రాసభంగము గలుగును. కావున పవిత్రు అనుచు పవప్రాసముకూడ వాడఁబడెను. మఱియు దానియందే "కృతిని నుమాగమములు దక్కతకారములు" అనుచోఁ దక్కన్ అనునది ద్రుతాంత మైనను సరళాదేశము చేయలేదు. చేసినచోఁ బ్రాసభంగము వెనుకటివలెనే ప్రాప్తించును. ఇట్లే విజయవిలాసములోఁ గూడ "కనకంబు వర్షించు- ఘనులమ్రోల నటించి, మెఱయుచోఁ దొలకరి మెఱుపులనఁగ" (1-80) అనుపద్యమున ధనికులపరముగా నొకయర్థమును మేఘముల

పరముగా నొకయర్థమును గవి శ్లేషించియున్నాఁడు. ధనికులపరముగా కన
కంబు=బంగారము వర్షించు అనియు, మేఘపరముగా కనన్=చూడఁగా, కం
బు=ఉదకమును వర్షించు అనియు నర్థము చెప్పవలయును. మేఘపరమున
కనన్ అనునది క్త్వాంతముగాన పరభాదేశము చేయవలయును. చేసినచో
రెండవయర్థము చెడును. ఏనుపిదప అనుచోవలెఁ బైయుదాహరణంబులందును
పరభాదేశము కనిపించుట లేదు. పైప్రయోగముల గతి యెట్లో యాలోచింప
వలసి యున్నది. నన్నయభట్టీయవ్యాఖ్యాన మగుకవిజనాంజనములో "వికల్పే
న ప్రోక్తే లోపే పరుషా స్సరళాః పరే" అని యొకకారిక నుదాహరించి పై
యుదాహరణములు కొన్ని చూపఁబడెను. ప్రాగుక్త లోపింపఁగాఁ బరములైన
పరుషములు వికల్పముగా సరళము లగు నని దీనియర్థము. ఈకారిక యేకవి
చే రచియింపఁబడినదో సరిగాఁ దెలియదు. ఈకారిక యెందున్నదైనను అప్ర
మాణ మైనదని యనుకొందమన్నను పైప్రయోగముల సాధించుట కేదో మార్గ
ముండవలయునుగదా, ఆమార్గ మిదే యని యనుకొందము. ఏనుపిదప అను
నది యీరీతిగాఁ గుదురును. పదప్రాసము భారతకవులచేఁ బ్రమాణ మగుటచే
నిదియు నిర్బాధ మగుచున్నది. ఈపక్షమున నన్నయకవి సంధిగతప్రాసమున కుదా
హరణము నిచ్చుట తప్పని చెప్పనగును. పైకారికలోని వికల్పమును వ్యవస్థిత
ము చేసికొని శ్లేషప్రసక్తస్థలములందే దానికిఁ బ్రవృత్తి చెప్పుకొనినచో బూర్వో
దాహృతసమస్తమహాకవిప్రయోగములకు నైకకంఠ్యము గలుగును. కాఁబట్టి
యెన్నివిధముల విమర్శించిచూచినను నేను అనుప్రాసప్రత్యయరూపముప్రత్యప్రకృతి
కమని యే చెప్పికొనవలయు నని తోఁచుచున్నది. దీని నిర్ణయా నిర్ణయములు
పండితులకే వదలుచు నింతటితో విరమించుచున్నాఁడను. పండితులు గుణ
గ్రాహు లగుదురుగాక యని యు విన్నవించుకొనుచున్నాఁడను. మఱి యు
వ్యాకృసంగతి-మనయధ్యక్షులు సెలవిచ్చినట్లు ఆంధ్రభాషకు వ్యాకరణలోపము
గలదు. సజ్జనకులును సద్గురువర్యులు నగు బ్రహ్మశ్రీ చర్ల నారాయణశాస్త్రి
గారు నన్నయభట్టీయమును అథర్వణకారికావళిని గలిపి తెనిఁగించియున్నారు.
దానికిఁ బూర్వలక్ష్యలక్షణగ్రంథపరిశీలనతో నేనొకవివరణము వ్రాయుచుం
టిని. ఆంధ్రభాషాయోషామణిమీఁది యభిమానముచే నేదో యొక పువ్వు
వేయుటయే కాని మఱి యేమియుఁ గాదు. అట్టి వ్యాకరణము సంపూర్తిగాఁ
జెప్పవలయునన్నచో నీయాంధ్రసాహిత్యపరిషత్తునకే యట్టియధికారము గల
దు. కాన నీయాంధ్రమునకుఁ గలిగినలోపమును బండితులు తీర్చెదరుగాక
యని ప్రార్థించుచున్నాఁడను.

మృచ్ఛకటికాలనిర్ణయము.

(శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు, విజయనగరము)

అంతస్సమస్తజగతాం యదనుప్రవిష్టమాచక్షతే మునిగణేష్వవిశేషమార్యాః।
తం కేశికల్పితరఘూద్వహరూప మాద్యం వందే ముకుంద మఖిలం శరణం ప్రపద్యే॥
ఆమ్నాయశైలశిఖరైకనికేతనాయ వాల్మీకివాగ్జలనిధిప్రతిబింబితాయ। కాలాంబుదాభవపుషే పురుషోత్తమాయ కస్మైచి దస్తు మమ కార్ముకిణే ప్రణామః.

కొంతకాలమునుండి జగత్ప్రసిద్ధులైన పాశ్చాత్యపండితులు భారతీయపండితులు మృచ్ఛకటికాలనిర్ణయమును గుఱించి తమశక్తికొలఁదిఁ జేసినప్రయత్నము లన్నియు యుక్తియుక్తముగా నున్నట్లు కానుపించు నూహలక్రిందఁ బర్యవసించినవి గాని తత్త్వము తేలలేదు. మొదటినుండియు హిందువులు ప్రాచీనగ్రంథముల కాలమును నిర్ణయించుటయందు విశేషాదరము కలవారుకారు, గావున వాని బాహ్యాభ్యంతరసాక్ష్యమునుండి సంగ్రహింపఁబడిన నిస్సారమైన ప్రమేయజాలమునుబట్టి యాలోచింపఁగా నీయంశ మిట్లుండుట సహజమే. (Pischel) పిశ్చల్ పండితుఁ డొకప్పు డీనాటకమును భాసుఁడు వ్రాసిన దని సమర్థించెను. మఱి కొంతకాలమున కతఁ డీయభిప్రాయమును మార్చుకొని కావ్యాదర్శకర్త యగుదండి రచించిన దని వాదింపఁదొడఁగెను. కాని యిది కేవల మపసిద్ధాంతము. ఉద్భటుని కావ్యాలంకారసంగ్రహమునకు, ప్రతీహారేందురాజు వ్రాసిన వ్యాఖ్యానములో "యదాహ, నతిఙన్తేన ఉపమాన మస్తీతి అతఏవ దండినా "లింపతీవ తమోఽఙ్గాని వర్షతీ వాఞ్జనం నభః। అసత్పురుషసేవేవ దృష్టిర్నిష్ఫలతాం గతా॥ ఇత్యాదే ర్గ్రన్థకృతాతిశయోక్తిప్రకారభేదత్వమేవ ప్రపంచే నాభ్యధాయి। తేన కదా దేవదత్త గ్రామం గమిష్యసి। ఏష గచ్ఛామీ త్యాదా వపి వర్తమాన సామీప్యే వర్తమాన రూపతయా భవిష్యత్కాలస్యాధ్యవసానాత్ అతిశయోక్తిభేదత్వమేవ వాచ్యమ్।" అను వాక్యముయొక్క అర్థ మతనికి సరిగాఁ దెలియలేదు, కావ్యాదర్శము ద్వితీయ పరిచ్ఛేదములో 226-234 శ్లోకములలో దండి చెప్పినవాక్యార్థము కూడ పిశ్చల్పండితుఁడు చక్కఁగా గ్రహింపనేరఁడయ్యె. అది యెట్లనఁగా, "లింపతీవ తమోఽఙ్గాని వర్షతీ వాఞ్జనం నభః ఇతీద మపి భూయిష్ఠ ముత్ప్రేక్షాలక్షణాన్వితం॥"

టీక. ఈశ్లోకము మృచ్ఛకటికనాటకములో వర్షావర్ణనప్రకరణమందుఁ జెప్పఁబడినది. అంధకారము శరీరములను బూయుచున్నట్లున్నది. అంతరిక్షము కాటుకను వర్షించుచున్న ట్లున్నది. ఈశ్లోకార్థ ముత్ప్రేక్షాలక్షణములోఁగూడి యున్నది. ఈశ్లోకమం దచేతన మగుతమస్సునకు వ్యాపనరూప మైన ధర్మము లేపనత్వముగాను, సంపాతరూప మైనధర్మము నభఃకర్తృకాంజనవర్షణ రూపముగాను సంభావింపఁబడినందున రెండుచోటులను విషయోపాదానము లేదు.

"మన్యే శంకే ధ్రువం ప్రాయః నూన మిత్యేవమాదిభిః ।
ఉత్ప్రేక్షా వ్యజ్యతే శబ్దైః" ... ...

ఇత్యాది పదప్రయోగము నుత్ప్రేక్షయనియు, ఇవశబ్దమున్నచో నుపమ యనియుఁ గొందఱిమతము. ఆమతమును దండి దూషించుచున్నాఁడు.

"కేషాంచి దుపమాభ్రాంతి రివశ్రుత్యేహ జాయతే ।
నోపమానం తిఙన్తేనే త్యతిక్రమ్యాప్తభాషితమ్ ॥

ఈశ్లోకములో "లింపతీవ, వర్షతీవ" అనుస్థలములయందు ఇవశబ్ద ముండుటచేఁ గొందఱు "తిఙన్తేన నోపమానం" అనుప్రామాణికభాషితము ననాదరించి, ఉపమాలంకార మని భ్రాంతిపడిరి. ఉపమానమునకు సిద్ధత్వము సాధ్యత్వము నని రెండు గలవు. ఉపమయం దుపమానమునకు సిద్ధత్వ మావశ్యకము. ఇచ్చట తిఙన్తప్రతిపాద్యము లైన లేపనవర్షణములకు సాధ్యత్వముండుట వలన నిచట నుపమాశంక లేశమును లేదు. ఇందుకుఁ బ్రమాణముగా-

"సిద్ధమేవ సమానార్థ ముపమానం విధీయతే ।
తిఙంతార్థస్తు సాధ్యత్వా దుపమానం నజాయతే" ॥ అని యున్నది.

"ఉపమానోపమేయత్వం తుల్యధర్మవ్యపేక్షయా ।
లింపతే స్తమసశ్చాసౌ ధర్మః కోఽత్ర సమీక్ష్యతే"

ఒక్కటి యైన సమానధర్మముచేతనే గదా, ఉపమానోపమేయవ్యవహారము కలుగుచున్నది. ఇచ్చట నుపమానోపమేయము లైన లింపతి తమస్సులకు సమానధర్మమెద్ది?

"యది లేపనమేవేష్టం లింపతిర్నామ కోఽపరః ।
సఏవ ధర్మో ధర్మీచే త్యనున్మత్తో నభాషతే"

ఇట్టిశ్లోకమం దివపదప్రయోగ ముండుటచేఁ బ్రాచీనాలంకారికులు కొందఱిది యుపమ యని భ్రాంతినొందిరని తెలుపుటకు దండి తనకావ్యాదర్శ

మం దీశ్లోకముల నుదాహరించి యిది యుత్ప్రేక్ష గాని యుపమ కా దని సమర్థించెను. మృచ్ఛకటికలోని "లింపతి" అనుశ్లోకము నుదాహరించిన దండి కూడ నాఱవశతాబ్దముకంటెఁ బ్రాచీనుఁడై యుండెఁ దని పీటర్సన్ పండితుఁడు చెప్పెను.

మృచ్ఛకటికలోని ప్రాకృతభాష కాళిదాసు మూఁడునాటకముల ప్రాకృతభాషకంటెఁ బ్రాచీనతరముగాఁ గానవచ్చుచున్నది గావున మృచ్ఛకటికను రచించినశూద్రకుఁడు కాళిదాసునికంటెఁ బూర్వుఁ డని కె. బి. పాఠక్పండితు నియభిప్రాయము. మృచ్ఛకటిక 9వ అంకము 33వ శ్లోకము- "అంగారక విరుద్ధస్య ప్రక్షీణస్య బృహస్పతేః। గ్రహోఽయ మపరః పార్శ్వే ధూమకేతు రివోత్థితః" ॥ కుమారసంభవ 2 సర్గ 32 శ్లోకము—భవల్లబ్ధవరోదీర్ణ స్తారకాఖ్యో మహాసురః। ఉపప్లవాయ లోకానాం ధూమకేతు రివోత్థితః" ॥ ఈరెండు శ్లోకములలోను గొనపాదము యాదృచ్ఛికముగా సంవదించుటవలనఁ జైని చెప్పిన విషయము సంభావనీయ మేమో యని తోఁచుచున్నది. కాని కాళిదాసునివంటి మహాకవి తనకంటెఁ బూర్వుఁడైన మఱియొకకవి వ్రాసిన శ్లోకము ననుకరించె నని తలంచుట మిక్కిలి సాహస మైనపని. సర్వస్వారనామక మగుయజ్ఞమందు శరభంగుని వలెఁ దన్నుఁదాను బలియిచ్చుకొనుట, చౌర్యశాస్త్రమును బ్రకటించిన కనకశక్తి, కుమారకార్తికేయుఁడు, భాస్కరనంది, యోగాచార్యుఁడు మొదలగువారిని జెప్పుట, యౌగంధరాయణుఁ డుదయనుని బంధనమునుండి విడిపించె ననుకథ ననుసంధించుట, ఇంద్రమహోత్సవము, రత్నషష్ఠీవ్రతము, చతుర్విధప్రమాణములు, మనుస్మృతి నుదాహరించుట, భరతుని నాట్యశాస్త్రపు పద్ధతుల నుల్లంఘించి రంగస్థలమందుఁ బ్రత్యక్షముగా వధను నిర్దేశించుట, పాయకపిండలక, గర్దభీ, శక్తి మొదలగు ద్యూతపారిభాషికపదములు, వైశికీ, వరండలంబుక మొదలగు వానిని వాడుకచేయుట, బౌద్ధమతాభివృద్ధి, బ్రాహ్మణుఁడు శూద్రస్త్రీని వివాహము చేసికొనుట, మొదలగు నంశము లీనాటకముయొక్క ప్రాచీనతను స్థిరపఱుచుచున్నవి. ఈనాటకము క్రీస్తుశకము ప్రథమదశకమందు వ్రాయఁబడిన దనికొందఱభిప్రాయపడుచున్నారు.

అగాధమైన కాలసముద్రమందు మునిఁగియున్న భాసనాటకచక్రమును పైకిఁదీసి ప్రకటించి లోకశ్లాఘాపాత్రులు యశశ్శాలులు నగు టి. గణపతిశాస్త్రి గారికి సంస్కృతభాషాభిమాను లందఱు గృతజ్ఞులై యుండవలెను. భాసుని

నాటకచక్రములో "దరిద్రచారుదత్త" యను నాటక మొకటి యున్నది. అభినవగుప్తుఁడు తాను వ్రాసిననాట్యశాస్త్రవివృతిలో చారుదత్తనాటకమును బేర్కొనియెను. భరతనాట్యశాస్త్రములో 19 వ అధ్యాయమునందున్న 13 వ శ్లోకమునకు వ్యాఖ్యానము వ్రాయుచు నిట్లు చెప్పుచున్నాఁడు.

"సర్వస్యైవ హి కార్యస్య ప్రారబ్ధస్య ఫలార్థిభిః। ఏతా అనుక్రమేణైవ పంచావస్థా భవంతి హి."

వ్యా. నను మానుషవ్యాపారే నాయకస్య తత్ప్రతివాదేర్వా భవంత్వేతా అవస్థాః ప్రతినాయకే ప్యేవం తత్ర పరమసదుపాయాపేక్షయా యత్రతు దైవాయత్తం ఫలం నర్ణ్యతే తత్ర కథమ్ నచ వర్జ్యతాం పురుషకారమాత్రాభిమానినాం దైవముఖానానాం చార్వాకాది మతమేయుపాం నః దైవబహులమానవృత్త్యత్తయో హి పురుషకారో ప్యఫలః తదభావోపి నఫలః ప్రదర్శనీయః అత ఏవ దరిద్రచారుదత్తాది రూపకాణి తద్విషయాణి తస్మా దైవాయత్తత్వే కథ మేక దవస్థాపంచకం తత్పరిహర్తు మాహ సర్వస్యైవ హీతి దైవాదాగచ్ఛతో పీత్యర్థః। తత్రాపి హి యద్య ప్యభినాయకో నవర్తతే తథాపియత్ర ఫలంభవతి తత్రావశ్య మవస్థాభిర్భావ్యం నహ్యేవచ పరం ఫలేన తదానీమస్థీభవతి యమర్థ మధికృత్య ప్రవర్తత ఇతి హి ప్రయోజనలక్షణంవద న్తి.

తిరువాన్కూరులో ముద్రితమైన దరిద్రచారుదత్త కొసగద్యమందు "అవసితమ్" అని యున్నను స్పష్టముగా గ్రంథైకభాగమే గాని పూర్తిగా లేదు. సరస్వతీకంఠాభరణము పంచమపరిచ్ఛేదములో 599-600 శ్లోకములు "వ- •న్యః కళత్రవాన్ ముక్తవిభవో గుణవా న్విటః। న యథా। శకార కిం ప్రార్థనయా ప్రావారేణా షేణ వా అకార్యవర్జం మే బ్రూహి కిమభీష్టం కరోమి తే" అని విటుఁడు శకారు ననుగుచున్నాఁడు. ఇది భాసుని చారుదత్తనుండి తీయఁబడిన శ్లోకము. ఇచ్చట సంప్రతించుటకు సమానార్థకములైన మృచ్ఛకటికావాక్యముల నిచటఁ జూపించుట యావశ్యకము.

1. పాపం కర్మచ యత్పరైరపి కృతం తత్తస్య సంభావ్యతే.
2. సంవాహకః। స్వగతం। శిక్షితం ఖు పచ్చావణ్ణదో హ్మ కోహాణాము అప్పణా కిదం పచ్చుఅఆకెణ విణాసేది.
3. నరః ప్రత్యుపకారార్థీ విపత్తౌ లభతే ఫలం
ద్విషతామేవ కాలోస్తు యోఽ స్యాభవతు తస్య వా.

భాసునిదరిద్రచారుదత్త త్రికినాటకములవలె "తథాపీద మస్తు భరత వాక్యమ్" అను వాక్యముతో సమాప్తి నొంద లేదు. చారుదత్తచరిత్రమును బూర్ణముగా వ్రాసినవాఁడు భాసుఁడే యని మన మూహింపవలెను. భాసుని చారుదత్త మొకటి దని యును శూద్రకుఁడు దానిని జూచి తనమృచ్ఛకటికను బూర్తిగా వ్రాసె నని యు మన మూహించుకొనవలెను. భాసునిచారుదత్త పూర్తిగా లభింప లేదు. ఇది మనకుఁ బూర్తిగా లభించినయెడల భాసుని వృత్తాంతము మృచ్ఛకటికాకారునివృత్తాంతము బాగుగాఁ దెలిసికొనుటకు మనము సమర్థులమై యుందుము.

ఈదిగువ వ్రాసిన ధనికుని అవలోకవాక్యములవలన మృచ్ఛకటికా వృత్తాంత మిట్లు నిశ్చయింపఁబడుచున్నది.

1. విప్రాదీనాం శాంతతైవ నలాలిత్యం యథా మాలతీమాధవమృచ్ఛకటికాదా మాధవచారుదత్తాదిః।
2. యథామఖశతపరిపూతం గోత్రముద్భాసితం యత్।
3. కితవద్యూతకారాది ధూర్తసంకులంతు మృచ్ఛకటికాదివత్సంకీర్ణప్రకరణం।

ఈధనికుఁడు 974-995 సం॥రము లో మాళవదేశము నేలినపరమార ముంజుని యాస్థానపండితుండై యుండెను. ఇతఁడు దశమశతకాంతమునందున్న వాఁడు. ఇది మృచ్ఛకటికకుఁ జరమావధి. ప్రథమావధి నిశ్చయించుటసులభముగాదు. వామనుని సూత్రాలంకారవృత్తిలో నీశోధన కుపయోగించు రెండు శ్లోకము లుదాహరింపఁబడి యున్నవి.

1. యాసాం బలిస్సపది మద్గృహదేహళీనాం
హంసైశ్చ సారసగణైశ్చ విలుప్తపూర్వః।
తాస్వేవ పూర్వబలిరూఢయవాంకురాసు
బీజాంజలిః పతతి కీటముఖావలీఢః॥
2. ద్యూతం హి నామ పురుషస్యాసింహాసనం రాజ్యమ్.

వీనిలో మొదటిశ్లోకము కొంచెము మార్పుతో మృచ్ఛకటిక ప్రథమాంకమందుఁ గానవచ్చుచున్నది. ఇదియే భాసునిచారుదత్తలోఁ గూడ నున్నది. రెండవవాక్యము మృచ్ఛకటికద్వితీయాంకములోనిది. భాసుని చారుదత్తలో లేదు. "శూద్రకాది రచితేషు ప్రబంధేష్వస్య భూయాన్ ప్రపంచో దృశ్యతే" అను వామనోక్తిని బట్టి యీయంశమును విమర్శింపఁగా శూద్రకుఁ డష్టమశత

కములో కొన్నిభాగములఁ బ్రసిద్ధికెక్కిన గ్రంథకర్తగాఁ గాన వచ్చుచున్నాఁడు. వామనుఁడుదాహరించినశ్లోకములంబట్టి మృచ్ఛకటికను శూద్రకుఁడే వ్రాసియుండవచ్చు నని నిశ్చయముగాఁ జెప్పఁగలము. వల్లభదేవుని సుభాషితావళిలో నుదాహరింపఁబడిన,

“త్యాగోహి సర్వవ్యసనానిహంతీ త్యలీక మేత ద్భువిసంప్రతీతం
జాతాని సర్వవ్యసనాని తస్యా స్త్యాగేన మే ముగ్ధవిలోచనాయాః”

అను శ్లోకమొకటి-యీనాటకము తప్ప శూద్రకవిరచితములు మఱియేవియుఁ గానరావు.

ఈవిషయ మింతమట్టుకుఁ జర్చించి యీవిమర్శనమునకుఁ బాణుని కాదంబరీహర్షచరిత్ర లెంతమట్టుకు సహాయము చేయునో యిఁక విచారింతము. బాణుఁడు హర్షచరిత్రావతారికలో “సూత్రధారకృతారంభై ర్నాటకై ర్బహుభూమికైః సపతాకై ర్యశో లేభే భాసో దేవకులై రివ” అని భాసుని శ్లాఘించి శూద్రకుని పేరెత్తలేదు. గుణాఢ్యుఁడు రచించిన బృహత్కథయే కాదంబరికి మూలగ్రంథ మని విద్వాంసు లందఱు నెఱిఁగినవిషయమే. క్షేమేంద్రుఁడు రచించిన బృహత్కథామంజరి సోమదేవభట్టుని కథాసరిత్సాగరము నని దానికి రెం డనువాదములు కలవు. బాణుఁడు కాదంబరిని వ్రాయుటలో నసలుకథకు నాయకుఁ డైన కాంచనపురాధీశుఁ డగు సుమనాసునికి బదులుగా విదిశానాయకుఁ డైన శూద్రకుని బెట్టెను. తొల్లి శూద్రకుఁ డను నొకరాజు చూతచకోరవంశస్థుల కధిపతి యైన చంద్రకేతు వనువానిని వానిమంత్రి ని వధించె నని హర్షచరిత్రములో నున్నది. కాని యీవృత్తాంతము ప్రకృతమున కేమియు నుపయోగింపదు. కళలయందు, శాస్త్రములయందు బహునిపుణుఁ డనియుఁ జక్రవర్తి యనియు వర్ణింపఁబడిన కాదంబరీనాయకుఁ డైన శూద్రకుఁడును మన కుపయోగింపనివాఁడే. అతఁడు కవి యని కాని, పుత్రవంతుఁ డని కాని యెచ్చటను జెప్పఁబడియుండలేదు. పురాణోక్తము లైన రాజవంశావళుల నన్నింటిని బరిశీలించిన F G Pargiter శూద్రకుని నెచ్చటను జెప్పలేదు. క్షీరస్వామి అమరవ్యాఖ్యానములో ద్వితీయకాండమందు, చక్రవర్తుల జాబితా నొకదాని నిచ్చెను. “విక్రమాదిత్య స్సాహసాంక శ్శకాంతకః। శూద్రక స్త్వగ్నిమిత్రో వా హాలస్స్యా చ్ఛాతవాహనః ॥” అని యిచట నొక శూద్రకుఁడు, భర్తృహరి వ్రాసిన వాక్యపదీయముయొక్క వ్యాఖ్యానమం

ద్రాకశూద్రకుఁడు చెప్పఁబడిరి. ఎట్లనఁగా;—లోకే రాజపురుష ఇత్యుక్తే కస్యరాజ్ఞ శూద్రకస్యేతి ప్రశ్నోత్తరయోః రాజపదార్థప్రతిభాగః॥

దండికావ్యాదర్శమునకు "హృదయంగమ" మనువ్యాఖ్యానము వ్రాసిన గ్రంథకర్త ప్రథమపరిచ్ఛేదము 15 వ శ్లోకవ్యాఖ్యానములో "హార్ష శూద్రకోద యనాది సత్పురుషసమాశ్రయమ్" అని వ్రాసియున్నాఁడు. రామిలసోమిలు లుభయులుఁ గలిసి యొకశూద్రకునిచరిత్రమును వ్రాసి రని రాజశేఖరుఁడు చెప్పినట్లు Bhandarkar's Report on the search for Sanskrit Manuscripts 1887-91 లోఁ జెప్పఁబడినది. పూర్వోక్త వాక్యములవలన శూద్రకుఁ డను నొకమహారాజు పూర్వముం డున్నట్లు ప్రాచీను లెఱుంగుదురు. ఈవృత్తాంత మును మృచ్ఛకటిక ప్రస్తావనలోఁ గ్రంథకర్తయే చెప్పియున్నాఁడు. "లబ్ధ్వా చా యుశ్శతాబ్దం దశదినసహితం శూద్రకోఽగ్నిం ప్రవిష్టః" అని నూఱుసంవత్స రములుం బదిదినములు బ్రతికి కొనకగ్నిలోఁ దన్నుఁదాను హోమముచేల్చు కొనియె నని యున్నది.

వంగదేశము నేలినరాజులలో శూద్రకుఁ డనునొకరాజు 90 సంవత్సర ములు రాజ్యమేలె నని Abdul Fazal వ్రాసిన "ఎయిని అక్బరి" అను గ్రంథ మం దున్న దని Col. H. S. Garatt చెప్పియున్నాఁడు. కాని యిదివాస్తవ చరిత్రమైయుండనేరదు. ఈనాటక ప్రస్తావనలో శూద్రకుఁడు తన్నుగుఱించి యిట్లు చెప్పుకొనెను.

"ద్విరదేంద్రగతి శ్చకోరనేత్రః పరిపూర్ణేందుముఖ స్సువిగ్రహశ్చ।
ద్విజముఖ్యతమః కవిర్బభూవ ప్రథిత శ్శూద్రక ఇత్యగాధసత్త్వః॥"

అపిచ। ఋగ్వేదం సామవేదం గణిత మథ కలాం వైశికీం హస్తిశిక్షాం। జ్ఞాత్వా శర్వప్రసాదా ద్వ్యపగతతిమిరే చక్షుషీ చోపలభ్య్వా। రాజానం వీ క్ష్య పుత్రం పరమసముదయే నాశ్వమేధేన చేష్ట్వా। లబ్ధ్వా చాయుశ్శతాబ్దం దశదినసహితం శూద్రకోఽగ్నిం ప్రవిష్టః। అపిచ। సమరవ్యసనీ ప్రమాదశూ న్యః కకుదం వేదవిదాం తపోధనశ్చ। పరవారణబాహుయుద్ధలుబ్ధః క్షితిపాలః కిల శూద్రకో బభూవ॥ ఇది యంతయు బ్రస్తావనలోఁ జెప్పఁబడిన శూద్రకుని వృత్తాంతము. ప్రస్తావన వ్రాసినగ్రంథకర్త శూద్రకుని వర్ణించుటలో "బభూవ" అని పరోక్షమందు "లిట్" ప్రయోగించెను. ప్రస్తావన వ్రాసినగ్రంథకర్త శూ ద్రకునికంటెఁ గొంతకాలము ముందు వాఁడై యుండవలెను.

ప్రకృతపు స్థితిలోఁ బూర్వోక్తవృత్తాంతము నంగీకరించుటకు మన కవకాశము లేదు. గుప్తరాజులచే స్థాపింపఁబడిన బ్రాహ్మణశాఖచే నీతనియం దింతమట్టు కతిశయ మారోపింపఁబడియుండవచ్చును. రాజతరంగిణి III వ అధ్యాయము 343—

శ్లో॥ సంత్యజ్య విక్రమాదిత్యం సత్త్వోద్రిక్తంచ శూద్రకం।
తాభ్యాంచ భూపాల పర్యాప్తం స్థైర్య మన్యత్ర దుర్లభమ్॥

అనియొక శూద్రకునిం జెప్పుచున్నది. ఇందువలన శూద్రకుఁడు విక్రమాదిత్యునికిఁ దరువాతివాఁడని కల్హణుఁడు తలంచినట్లు కానవచ్చుచున్నది ఈ విక్రమాదిత్యుఁ డెవఁడో మనము నిశ్చయముగాఁ జెప్పలేము. మాతృగుప్తుఁడు, రెండవప్రవరసేనుఁడు, భర్తృమెంఠుఁడు, విక్రమాదిత్యుఁడు, సమకాలికులని కల్హణుఁడు చెప్పియున్నాఁడు. ఇదిసంస్కృతవాఙ్మయసంప్రదాయమం దంద జెలంగిన విషయమే ఇందువలన శూద్రకుఁడు క్రీస్తుశకము 550-600 లో ప్రాయికముగా నుండవచ్చును. "లింపతీ వ తమోఽంగాని" అనుశ్లోకమును విక్రమాదిత్యుఁడు వ్రాసిన దని జల్హణవల్లభదేవులు, విక్రమాదిత్యుఁడు భర్తృమెంఠుఁడు కలిసి వ్రాసిన దని శార్ఙ్గధరుఁడు ప్రతిపాదించిరి. ఈశ్లోకము భాసుని బాలచరిత్రలోను, చారుదత్తలోను గానవచ్చుచున్నది. కావున నీతిపద్యావళులు వ్రాసినవారి నవ్వుపుట్టించు గందరగోళము, Pischel పండితుని భ్రాంతిమూలకము లగునూహలు మనము మెల్లఁగా దాఁటి పోవచ్చును. హర్షచరిత్రోపోద్ఘాతములో నందలి కవులు నెన్నియో గ్రంథములును శ్లాఘింపఁబడినను శూద్రకుని మృచ్ఛకటిక పేరైన నెత్తఁబడలేదు. అ దేమి చిత్రమో బాణుని కాలమున క్రీగ్రంథ మంత ప్రచురముగా లే దేమో? పంచతంత్రము రచింపఁబడకమునుపే మృచ్ఛకటిక ప్రసిద్ధిగా నుండెను. మృచ్ఛకటిక 4 వ అంకములోని 14, 15 శ్లోకములు, పంచతంత్ర ప్రథమతంత్రమందు సంగృహీతములై యున్నవి.

"ఏతా హసంతి చ రుదంతి చ విత్తహేతో ర్విశ్వాసయంతి పురుషం నతువిశ్వసంతి
తస్మా న్నరేణ కులశీలసమన్వితేన నార్యః శ్మశానకుసుమా ఇవ వర్జనీయాః॥
"సముద్రవీచీవ చలస్వభావా స్సంధ్యాభ్రలేఖేవ ముహూర్తరాగాః।
స్త్రియో హ్యకార్థాః పురుషం నిరర్థం నిష్పీడితాలక్తకవత్త్యజంతి"॥

మృచ్ఛకటిక 3 వ అంకములోని 25 వ శ్లోకము- "శంకనీయా హి లోకేఽస్మి న్నిష్ప్రతాపా దరిద్రతా" పంచతంత్ర ప్రథమతంత్రములో 99వ శ్లోకముగాఁ బఠితమైనది.

ఇప్పుడు మన కెఱిఁగిన పంచతంత్రము దామోదరగుప్తుని (775 క్రీ-శ) శంభలీమతముకంటెఁ బ్రాచీనతరము కాదు. రుద్రటుని శృంగారతిలకమందలి "పర్యంక స్స్వాస్తరణః". "సార్థం మనోరథశతై స్తవ ధూర్త కాంతా" అనుశ్లోకములు నాల్గవతంత్రములోనికిఁ జేఁబడినవి.

భాసుని చారుదత్తనాటకము సంపూర్ణముగా, నవఁగాఁ బంచమాంకము కొనవఱకు లభించినఁ గాని మృచ్ఛకటికలోని బౌద్ధమతము, అధికరణమందుచారుదత్తునివిచారణ మొదలగునవి మన కేమియుఁ బ్రయోజనకరములు గావు.

[పైవ్యాసమున మృచ్ఛకటికా నాటకకర్త యగు శూద్రకుని గూర్చియు, నాతని దేశకాలములఁ గూర్చియు జర్చ యసంపూర్ణముగా నున్నది. తిరువనంతపురమునఁ బ్రకటింపఁబడిన చారుదత్తము అభినవగుప్తాదుల గ్రంథములఁ గానవగు దరిద్రచారుదత్తమని యు, నది యసంపూర్ణమని యుఁ బలువు రంగీకరించియున్నారు. మోర్గన్ స్టిరన్ చారుదత్త మృచ్ఛకటికాదులయందలి ప్రాకృతభాషను జర్చించి చారుదత్తమే ప్రథమమున రచింపఁబడె నని నిర్ధారణ చేసెను. మఱియు గ్రంథములఁగల యితరవిషయములఁ బరిశీలించినచో నదియే స్థిరపడఁగలదు. తిరువనంతపుర నాటకములు భాసవిరచితము లగునా కావా యనువిషయమునఁ బండితులు భిన్నాభిప్రాయు లయిరి. 'ప్రథితయశసాం భాసకవిసౌమిల్లకాదీనాం' అని కాళిదాసు స్తుతించియుండుటచే భాసుఁడు కాళిదాసునకు రెండుమూఁడు శతాబ్దు లయినను బూర్వుఁ డనవలయును. తిరువనంతపురనాటకములు భాసవిరచితము లగుచోఁ జారుదత్తాదులు క్రీ. శ. మొదటి రెండుశతాబ్దముల రచియింపఁబడవలయును.

మృచ్ఛకటికకర్త యగు శూద్రకవి కాళిదాసునకుఁ బూర్వుఁడా యర్వాచీనుఁడా యను విషయము నిశ్చయముగ నిర్ణేయము గాదు. పిశ్చల్ గారిమతము నంగీకరించి మాక్డొనెలుగారును దండియే మృచ్ఛకటికమును రచించె ననియు, కొంకణీఁ దండియే యగు శూద్రకమహారాజుపేర దానిం బ్రకటించి యుండవచ్చు ననియు నూహించుచున్నారు. కార్పెంటరుగారు క్రీ. శ 7, 8 శతాబ్దముల నీగ్రంథము రచింపఁబడె ననిరి. సంస్కృత నాటకచరిత్రమును వ్రాసిన డెవెడీలు కీత్ గారు గ్రంథకాలమును బరిశీలింప వీలులే దని నుడువుచుఁ గాళిదాసునకుఁ బూర్వులగు నాటకకర్తలయందు శూద్రకునిఁ జేర్చిరి. వామనుఁడు శూద్రకవిరచితప్రబంధముల నుదాహరించుటచేతను ధనికుని దశరూపకవ్యాఖ్యయందు మృచ్ఛకటిక ముదాహృత మగుటచేతను గ్రంథకాలము క్రీస్తుశకారంభము కాదేర దనియే చెప్పనగును. కాని కాళిదాసునకు శూద్రకుఁడు ప్రాచీనుఁడా యర్వాచీనుఁడా యనువిషయము దానివలనఁ దేలుట లేదు. కల్హణుని రాజతరంగిణియందు విక్రమాది

త్వశూద్రకులు పూర్వకంతు లని తెలుపఁబడియున్నది. స్కాందపురాణమున నాతఁ డాంధ్రభృత్యు లలో మొదటివాఁ డని యున్నది. దశకుమారచరితము, కాదంబరి, హర్షచరితము, కథాసరిత్సాగ రము, వేతాళపంచవింశతి మున్నగు గ్రంథముల శూద్రకప్రశంస గానవచ్చుచున్నది. అందుచే పలువు రాతని పురాణపురుషునిగ (Legendary Person) భావించుచున్నారు. ఆంధ్రరాజుల లోఁ గడపటిరాజులకు నిర్జించి చేదికనుము ప్రాపక మొదర్చిన ఈశ్వరసేనునితండ్రి యగు శివద త్తుఁడే శూద్రకుఁ డని యీ నాటకకాలము క్రీ. శ మూఁడవశతాబ్ద ప్రారంభ మగు ననియు కో నోగారు వర్ణించియున్నారు (Konow). కాళిదాసునకుఁ బూర్వు లగు రామిలసోమిలులు శూ ద్రకకథ యను గ్రంథమును రచించిరి. మఱియు, విక్రాంతశూద్రకము, శూద్రకవధ యను గ్రంథము లున్నట్లు తెలియుచున్నది. మఱియొకవిషయము— గ్రంథప్రస్తావనను గాంచినచో నది శూద్రక విరచితముగా దని స్పష్టము. గ్రంథాంతభాగములు పిలకంత విరచితము లని కొంద అభిప్రాయప డుచున్నారు. ఇంకను కొన్నివిషయములఁ జర్చింపవలసియున్నది.]

విమర్శనసమాధానము.

— అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు- కొవ్వూరు —

ఈయేఁటి యాంధ్రసాహిత్యపరిషత్తులోఁ జదివిన సభాపాలకోపన్యాసమున నా తెలుఁగుకావ్యాదర్శము విమర్శింపఁబడినది.

“శ్లిష్ట మస్పృష్టశైథిల్య మల్పప్రాణాక్షరోత్తరం
శిథిలం మాలతీమాలాలోలాలికలిలా యథా.”

అనుశ్లోకములోని “యల్పప్రాణాక్షరోత్తరం” అనుపదము శిథిలపదమునకు సంబంధింపఁజేయఁబడినది. అల్పప్రాణాక్షరోత్తర మై యస్పృష్టశైథిల్యమయినవాక్యము శ్లిష్టము అను తెఱఁగు దూషింపఁబడినది.

తరుణవాచస్పతివ్యాఖ్యలో నీయన్వయమే కలదు. జీవానందవిద్యాసాగరునియు, కవితార్కిక నృసింహదేవశాస్త్రి దర్శనాచార్యునియు రెండువ్యాఖ్యలలోను చెనిఁగించినయన్వయమే కలదు. “అల్పప్రాణాక్షరము లెక్కువగాఁ గల” యనునర్థమే వ్యాఖ్యలలోఁ గన్పట్టు. తరుణవాచస్పతికూడ నల్పప్రాణాక్షరమ యమనియే వ్రాసినాఁడు.

అల్పప్రాణాక్షరము లెక్కువగా నుండవలె నన్నమహాప్రాణాక్షరములు కొలఁదిగ నైన నుండవలె నని తోఁచును. కానమహాప్రాణాక్షరములు తక్కువగను అల్పప్రాణాక్షరము లెక్కువగను గలది శిథిల మని యర్థము.

ఈలక్షణము “మాలతీమాలాలోలాలికలిలా” అను శైథిల్యలక్ష్యమునఁ బట్టదు. దీనిలో మహాప్రాణాక్షరము లేమియును లేవు.

మఱియు నస్పృష్టశైథిల్యము శ్లేషగుణ మనినఁ మహాప్రాణాక్షరమయ వాక్యము శ్లిష్టము కావలెను. “మాలతీదామలఙ్ఘితం భ్రమరైః” అను శ్లేషలక్ష్యములో మృద్వక్షరములే యెక్కువగ నున్నవి. ఙ్ఘి, భ్ర, అను రెండక్షరములే కఠినములు, శిథిలమునకు లక్ష్య మైన “మాలతీమాలాలోలాలికలిలా” అనులక్ష్యమువలనను “బంధశైథిల్యదోషస్తు వర్జిత స్సర్వకోమలే” అనుదండివచనమునను కేవలమృద్వక్షరవాక్యమే శిథిల మని తోఁచెడిని.

శ్లేషగుణము—సర్వవర్ణములును మృదువు లగుటనెడి శైథిల్యము లేక యల్పప్రాణాక్షరము లెక్కువగా నుండుట. ఇది యాంధ్రీకరించిన యన్వయము. అట్టైన రెండులక్ష్యములలో సరిపోయినది.

"మాలతీమాలాలోలాలికలిలా" అను శైథిల్యోదాహరణమున సర్వ వర్ణములును కోమలములే. "మాలతీదామలఙ్ఘితం భ్రమరైరితి" అనుచో, అల్పప్రాణాక్షరోత్తరత గలదు. ఙ్ఘి, భ్ర, అను రెండువర్ణములు గాక మిగిలిన వెల్ల మృదువర్ణములే కదా? ఇట్టియెడ గౌడిని వైదర్భిగా వైదర్భిని గౌడినిగాఁ జదువరులు భ్రమపడుదు రని యధ్యక్షులవారు విచారపడు టెందుకో తెలియఁజాలకున్నాను.

క్రమదీశ్వరుని శ్లేషలక్షణము—"అల్పప్రాణేషు వర్ణేషు విన్యాసోఽప్యంతరాంతరా । మహాప్రాణస్య చ శ్లేషో యథాయం భ్రమరధ్వనిః । అనుప్రాసధియా గౌడై స్తదిష్టం బంధగౌరవాత్ । వైదర్భైర్మాలతీదామలంఘితం భ్రమరైరితి" అనుచో బంధగౌరవాత్ అనుదానిని పూర్వమున కన్వయించిన వ్యాఖ్యాతలును గలరు. వారు కవితార్కికనృసింహదేవశాస్త్రి, జీవానందవిద్యాసాగర భట్టాచార్యులు, అనువారు. తరుణవాచస్పతి కయితే యన్వయించెను. అనుప్రాసమువలనను బంధగౌరవము కలదని కొంద అనిరి. "గౌడీయై రిష్యతే తత్తు బంధప్రాశస్త్యగౌరవాత్" "గాఢబంధమోజః" అను దాని యుదాహరణమున ననుప్రాసప్రవేశము నొసర్చిన కావ్యాలంకారసూత్రవృత్తియాశయము స్పష్ట కన్పట్టెడిని.

ఆంధ్రీకరించిన యన్వయమున శిథిలమునకు లక్షణము కన్పట్టదు. లక్ష్యముతోడనే దానిని దండిచూపెను. ఇట్లు చూపుట మఱొకచోఁ గలదు. "అర్థవ్యక్తి రనేయత్వం" అని మొదలిడి "మహీమహావరాహేణ లోహితా దుద్ధృతోదధేః ఇతీయ త్యేవనిర్దిష్టే నేయత్వ మురగాసృజః."

అర్థవ్యక్తిలక్షణఘటక మగు నేయత్వమున కిక్కడ లక్షణము లేదు. శ్లేష లక్షణఘటక మగుశిథిలత కక్కడ లక్షణము లేదు. ఇట్టి దండియులవాటు ననుసరించి వ్యాఖ్యాతలు చూపిన యన్వయముతో నెనఁగించుటలోని యపచార మేమో కనుఁగొనఁజాలకున్నాను.

తప్పులుదిద్దిన మరల గ్రంథ మగునను భీతి పెద్దలకుండుట లోకమునకు క్షేమదాయకము కాదు. వ్యాసపీఠము విద్యారణ్యపీఠము మొదలైన విజ్ఞ పలువురిచే గ్రంథములు వ్రాయించుచు సంస్కరించుచు లోకసంగ్రహ మొనర్చియుండె నని కొంద అందురు. ఎంతగొప్పపండితు లైన స్వోక్తిచేతిమీఁదుగా సర్వగ్రంథసృష్టినిఁ జేయఁజాలరుకదా—

క. శ్రీనెగడుచుండి చతురా, స్యానవవనజవనహంసి యై బహిరంత
స్స్థానసిత యగు సరస్వతి, మానక రమియించుఁగాత మచ్చిత్తమునన్.

ఇందుఁ జిత్తమున హంసి రమియించుట బాధిత మనిరి. ఈ క్రింది విట్టి ప్రయోగము లగునో కావో చూడుఁడు.

అహవే జగదుద్దండరాజమండలరాహవే
శ్రీనృసింహమహీపాల స్వస్త్యస్తు తవ బాహవే. ౧

రాహువున స్వస్త్యశంస బాధితము కాదా ?

పాంతు వో జలదశ్యామాః శార్ఙ్గజ్యాఘాతకర్కశాః
త్రైలోక్యమండపస్తంభా శ్చత్వారో హరిబాహవః. ౨

రక్షణము స్తంభముల బాధితము కాదా ?

అలౌకికమహాలోకప్రకాశితజగత్త్రయః
స్తూయతే దేవసద్వంశముక్తారత్నం న కైర్భవాన్. ౩

ప్రకాశితజగత్త్రయత్వము ముత్యమున బాధితము కాదా ?

విద్వన్మానసహంస !……………సామ్రాజ్యం పరవీరవత్సరశతం వైరించ
ముచ్చైఃక్రియాః. ౪

సామ్రాజ్యచ్ఛత్రీకరణము హంసమున బాధితము కాదా? మూలములోని మానసపదము పడినసారస్యము లేకపోలేదు. కావుననే చివర తప్పొప్పుల పట్టికలోఁ జేర్పఁబడినది, యీపద్యముమార్పు.

కాని యీయాంధ్రీకరణమువంటి యేకదేశత్యాగములోడి యాంధ్రీకరణములు శ్రీనాథాదుల రచనలలో వేనవేలు కలవు.

అఘూర్ణితం పక్ష్మల మక్షిపద్మం ప్రాంశుద్యుతి శ్వైత్యజితామృతాంశు
అస్యా ఇవా స్యాశ్చలదింద్రనీలగోలామలశ్యామలతారతారమ్.

(అని శ్రీహర్షమహాకవి.)

క. చలదింద్రనీలగోళా, మలకోమలతారతారమండలముల ప
క్ష్మలములు ప్రాంశుశ్వేతం,బులు చపలములౌర మెఱుఁగుఁబోఁడినయనముల్

(అని శ్రీనాథమహాకవి.)

మంతనము.

శ్రీ. తి. క. నారాయణస్వామిగారు—దుసింగిఅగ్రహారము.

క. మనుచూలిఁ గనిన వినుమను, మనిమనవిని వించు పడతిన్నిసొన లోగిం
దనుగొలువఁ జని సువేలం, బున విడిసెన్ రాముఁ డెదిరి పోడవడఁగింపన్.

శా. గం జేపారఁగ రావణు న్బ్రదివి చ న్క్రాడంగఁ జేరినున
స్పంస్ష న్గోళ్ళఁ గఁగారులై యలరుసేర్పర్గిందఱో పొఁజులై
యుండ న్గొల్వఁగ సంద్రము న్గడచి దాయన్వచ్చె రాముం డటం
చుం డింగి ళ్లపరించు వేగరుల యూసు ల్పచ్చె సవ్యేటిలోన్. ౨

శా. ఆమాట ల్విని రక్కస ల్గములలో నారాట మేపారఁ దా
రోమాటముల నేడి పెన్నిటులతో "మున్నాడి కయ్యం బెదేన్
రా మార్కొఁదగ ద్రించు దెల్పఁదగు మే రజ్ఞియఁగా నెంచి మేల్
దీమమ్ము స్వడిఁ జేరి మంతనము లెంతేఁ జేసి రీతిరున్. 3

క. రక్కసలలోన నొకజడ, రక్కసి యిటువల్కు వింటిరా జేనికతల్
దక్కెనని రొయిరుల విడిముడి, నుక్కిప్పలై మ్రుచ్చిలింప నోర్తుర గఁటువల్? ౪

మ. వలవంతం గొని వింతమానిసిని బ్రోవ న్వచ్చె మన్నీఁడు తో
య్యాలి నంకించిన తుల్వ మే స్వడిగ ప్రయ్యం జేయుపంతానఁ జె
ట్టలసట్టు ల్దనుగొల్వ గట్టు విడిపట్టం జేసె రాముండు, నెం
జలియా; దయ్యము సత్తితో బ్దెలియ నొచ్చెం గాని యెవ్వారికిన్. ౫

స్వాగతము. జేసికంటిదొర విల్గానితుంటల్, జేసి పిన్నపుడె జెట్టియనంగా
వాసిగన్న పడ వాలగురాముం, డాసి గెల్వఁగలఁడా మనఁజేఁడున్ ౬

ఉ. కొండికనాఁడె రక్కసులఁ గొండొలమందఁగఁ జేసె, దుంపలుం
బందులు మెక్కుకోఁతిగమి బంటులుగా నలసీరువామిపై
గుండులఁ జేలఁ జేసి మన కొండపయి న్వడిపట్టుసేసె నీ
దండిమగండు; దయ్య మిఁక దాయరొ నెయ్యుఁడొ చూడఁగల్గెదిన్. ౭

క. మనయేలికఁ గొనికడలిన్, మనుముంచిన వాలియానెదు మలుచ నెఱుఁగుదే
తనతూపున రాముం డా, తనిఁ జంపె నటన్న జేఁ డతని గెల్చునటె! ౮

తోటకము.

మలమన్నిగము లిక్షిమానసులున్నై, బలుగుండులఁ జెట్టులు వాలులునై
పొలదిండుల మొత్తగఁ బోవుకత, ల్గలనే న్మనుగంటె జగమ్ములలోన్. ౯

నవనందిని.

మలమ్మూత్రములు న్నిలుగుమానిసులు జేసిరి, గెలువంగలారె యని కేరకుఁడు;రాముం
గలన న్దరల్పుఁడగు గామిడికలండే?,నలఁతుల్గదా పెనకువన్దులువకోఁతుల్. ౧౦

క. విలువగనరానిక్రోఁతులె, తలకించు న్మనల? ననుచుఁ దలఁపఁగఁదగ దీ
విలువగనరానిక్రోతి యె, తలకించె న్మన్ను నల్ల ద్రావుడుదొరలన్. ౧౧

శా. జంకన్మాట యొకింత నెన్న కొకవెంచం జేసి నీర్వానిని నీ
లంకం గిత్తికి బుత్తిగా నొసఁగె నా లన్మైనచో మాస్తురన్
లెంకల్గా గుదెతాల్పుపీటికిని దోలెన్ విన్నుమన్నం బోకం
డింకం గల్గినకోఁతులెట్టిదొ కదే యింతి! తలంకయ్యెదన్. ౧౨

ఉ. కావున నీవజీవుఁ డెపకంబెనలారఁగ మన్నుచూలిపై
వాలిరి నగ్గలించు నలవంత నడంచుచు రాముదేవరిన్
వేవఁగలైన కానుకల వేకొని మారతియబ్జదోయికిన్
క్రేవల నుంది వేఁడుకొన జేరికిఁ గీడు తొలంగి లగ్గగున్. ౧౩

గీ. అనిన నొంటికంటియసుర యుట్టను దన,మనినిఁ గల్గుతగులు మాటుపటిచి
తులువమాసి తగునె తొలివేల్పురుస్న్నిని,వలన గారవమ్ము వడయ నకట.

క. అనిమిషుల యేలిక వి,న్నాణుల మేల్బంతి మారుననవిల్తుండీ
జాణ యెడకాఁడుగా విరిఁ,బోఁడి వడయు టది తొల్లి పున్నెంబె సుమీ ౧౪

మ. దొర యొండు న్గనరాని దొడ్డదొర యింతో వేళ్ళ నమ్మానిసిన్
మరుపుమూల్గుల కగ్గమై నలచెఁబో మారాడ కాజంత కూ
న్తిరహింస న్దొలివేల్పురాయ నెనయ న్మైలై చొకాటంపుబం
గరుకున్దావి యొనంగునట్టులయి యుక్క జెల్మి యింపారదే? ౧౫

మ. వడయ న్గల్గునె లేకిమానిసి తలంప న్గూస్తవంబైన యీ
పుడుకుంజెట్టులఁ బుట్టి క్రొన్ననల కంపుల్ క్రేవల న్బస్వఁగా
దడమా గొజ్జఁగపటిపెట్టెరువు చెంత న్మాలరాకట్టుకో
త్తడము న్జేరి నజీకుతో నెనయు వింతల్గులుసాతోనముల్. ౧౬

పణవము. వేల్పుం జెట్టుల విరి కెత్తావుల్, పొల్పై మించఁగఁ బుట్టెంట న్మే
ల్గొల్ప నైనిని గొలువంగా మే, తొల్పు ల్గోరఁగఁదగు నెప్పాటన్.

క. అన వించు రేయి దిమ్మరి, చెనఁటిపొక లె వల్లు నిట్లు జెట్టులతలక
ట్టనవలరు మనవజీరుం, డనద దొ? మానిసుల నెదిరి యుడలఁ గలనులన్.

క. పలిమెల్లనీడ జగములఁ, గలుగుండువడంగనీక కాపాడెడువేఁ
వలఁతి యలఁతిమానిసిరో, త్రలకుఁ దలఁకు పన్న గుండుదాటు లురులవే?

చ. తొలిదెసతేఁడు వేగనులతోఁ గనెదుర్ వలపక్కితేఁడు ని
ర్భలు గుడెకాళ్ళపుర్ గడలిసామియు నీరయి జాలువారు లి
బ్బులదారఁ గిబ్బగాతు దెసఁ బొల్పరి దాగెడు నేపతేరు న
గ్గలికకు బిట్టుగాఁ దలఁకి గంపరగండఁ దరం దలంతియే. ౨౧

మందారదామము.

ఏమేటి యానల్వ యుంపొండఁగోర్చుల్, సేయున్న స్రష్టోన స్పీతుదీర్చ
నీమాటి! యామేటి సిగ్గొంద కయ్యం, బీమానుస స్తోఁతులే చేయువారల్

ఉ. కంటున మచ్చరించి కడకంటఁ గనుంగొనునే ప్పటేరుఁ దీ
కంటవలంతి బిట్టదరుఁ బయ్యెరయు న్నుడియ స్తలంకు వే
గంటివటీరుదొట్టి కడగండ్ల కలంచురి లోఁగువార లీ
దంటమె? పేదమానిసులదాడికి స్రుక్కెదు సిగ్గుగల్గెడిర్. ౨౩

ఉ. కొండలపిం దగల్పఁగ జొబుగుత్తెరువు స్మదువంగ నంద్రమున్
బిండలివందుగాఁ గలఁచ వేఁడిమి నించెడు కెట్టిదెట్టువల్
దండలఁగొల్వ మానిసుల తాఁకువకు న్సగదొంది తొయ్యలిం
గొండొకనాక రామునకుఁ గూర్పఁదలంపఁగ తేఁడు వెక్కెయే. ౨౪

కం. మానిసులదిండి దొరయుఁట! మానిసియే త్తటుకు సడలి మనుమాలిని దా
కానిపకొలె రామునకేఁ, బూవఁదివురుపంట! యిట్టి పూన్కి కలుగునే?

క. అవ నుష్ట్రిముఖయునంగాఁ, జనుస్త్రనిలంత వట్టిఁ జయ్యన జేఁడి
మ్మనుమాలి న్వెడనాడక, గవఁజాలఁడు కీరితియు నుకమ్మ జగానర్. ౨౫

క. ఎడమనుపయ్యె స్తనసం, జానుదిండికొలంపు మేర సూడులకొలపుర్
మకఁలిం దమికొని తెకరుం, పుడుక త్తెగ జేఁడు నిల్పఁబోవుట కతనన్. ౨౬

ఉ. ఏలిద మయ్యె రక్కసుల యేలిక వాసి జగమ్మునందు తా
వాలకియాచు మానిసుల యున్నవత్తె వలవంతగూరి యా
పాలసురాలిఁ దెచ్చి పలుబాములకు న్గురియయ్యె వరొయ్య రా
మాలిని పీడకుంకుటలు సూదితిరో”! యని లాఁతులెన్నఁగన్. ౨౭

మ. నలువం దొట్టియు వాసిగాంచిన కొలాన న్వట్టి యాలస్ములన్
వలతు ల్నిద్వరగండి మెచ్చఁదగు చేవన్గూపి లెంపర్లకుం

దలఁకట్టా పొలదిండి నెక్కరి నెలంత న్గొరి శీమానిసీ
కలన న్మార్గానుకన్నలొచ్చుపని యింక న్గల్గునే యక్కటా. ౨౯

మ. పొలఁబోనంపుఁదుటారికత్తియలు వేల్పుంగుబ్బెత ల్జక్కిరా
తలిదుంబోఁడులుఁ బాఁపతొయ్యలులుఁ జెంతం జేరి యేప్రొద్దుఁ బ
న్నులకై యేకరమాని మానిసులపూవుంబోఁడి నీ రైదు మో
ములఁ జేఁదెంచె నటంచు విన్నఁ దమ మోము ల్వంచరే రక్కసుల్. ౩౦

ప్రహరణకలిత.

అనుపలుకులు విన్ననువున, వినుచుం దనమనమున నీ తలఁపు లొలయఁగా
వినిచె నొకతె యీ విలనున మనరా, యునిఁ దెగడెద రీయుబుసులు తగునే.

ఉ. దయ్యమటన్న జేఁడనినఁ దంత్రి యటన్న మగండటన్న నో
తొయ్యలి! నల్వవంగడపు దొడ్డ యితండె యటంచు నెన్ని నీ
యయ్యనె కొల్చి యుంటి మిపు డంగదరా నెకిమీనిగుండియల్
వ్రయ్యఁగ డిగ్గనాడి బవరంబులకు జ్జనకున్ని నాయమే? ౩౨

చ. పుడమి నెనంగు చొక్కమగు పూరియు తేనికె చెందునన్న నా
నుడి యుడిపొవ్రనే? యనము నాల్గొన నాగెము లేలునట్టి మా
రొయదయఁడు కంటి కించె నని, రొమ్ముప్పగ నిమ్మనుచూలి వాలిఁగాఁ
బడసెనొ కాక యింతె కలవా తెలవా! తెలవ ల్వలంతికిన్. ౩౩

మ. కలరింక న్వనపాటితొయ్యలులు లంకం జెక్కురాబోటులన్
బిలువం బంచి తలఁపుల న్దలిపి పై పీలెంచి కయ్యంబులన్
దలకోరా దని రామ మెలంగఁదగు వెంటం గాంచుటొ నల్పి సి
ల్గులకు న్దవ్వగుతీరున న్దిరుగుకీలు న్వాడ మేలయ్యెడిన్. ౩౪

మత్తకోకిల.

కయ్యపున్దరియాట నిండెనకంబు మీఱఁగ వేగువా
రొయ్యన న్దిరుగాడుచుండుదు రోలి జేఁసిది విన్నమే
ల్సవ్వయ్యఁజేయఁగ నప్పనంబిడు వాదులాడక మిమ్ము మే
మెయ్యెడ న్గనసాని యుంచుక యేర్పరించి తొలంగుఁడి. ౩౫

మహాభారతవిమర్శ

కేతవరపు వేంకటశాస్త్రిగారు—విశాఖపట్టనము.

మహాభారతమును పెక్కండ్రు మహాశయులు విమర్శించినారు. ఆవిమర్శనము లనేకవిధములుగా నున్నవి. అవి సంస్కృతమహాభారతము ననుసరించి యున్న వని చెప్పుటకంటె దానిపరివర్తనముల ననుసరించి వ్రాయఁబడిన వని చెప్పుట మేలు. వారలు చేసినవిమర్శనములు, ఊహాపోహలచే నిర్మితమే కాని నిజముగా భారతకథావిధాన మెట్లు జరిగినదో సరిగాఁ జూచి వ్రాసినవి కావు. నేనొనర్చువిమర్శనము నట్టిదే కాని పద్ధతి వేఱని మనవిచేయుచున్నాఁడను.

ప్రస్తుతము మనము చదువుచున్న మహాభారత మంతయు వ్యాసరచితము కా దనియు, వైశంపాయన కర్తృకము కొంతయు సౌతికృతము కొంతయుఁ గలదని విమర్శకు లనుచున్నారు. అందులకు వీరు చూపినకారణములు నిస్సారములు ను, ఊహాకల్పితములు ను మాత్రమే కాని యథార్థము లని నిర్ణయింప వీలు లేదు. మహాభారతసంహిత వ్యాసవిరచితమై తచ్ఛిష్యపరంపరచే లోకమున వ్యాప్తి గాంచిన దని చెప్పనొప్పును. వైశంపాయన జనమేజయాదుల ప్రశ్నోత్తరరూపము లగుకొన్నిశ్లోకములు పాఠకుల సులభావగాహనము నిమిత్తము తరువాతివారిచేఁ జేర్పఁబడియుండిన నుండవచ్చును. అంతియే కాని గ్రంథమందలి కొన్నిపర్వములే యితరులచేఁ జేర్పఁబడిన వనుట సముచితము కానేరదు. వ్యాసవిరచితమహాభారతసంహితాశ్లోకసంఖ్య తగ్గుటవలన నమ్మహానుభావునకుఁ గొఱంత వచ్చునేమోయని భయపడి నే నిట్లు వ్రాయలేదు. మహోత్కృష్టము లగుపెక్కుగ్రంథములను రచియించి పేరొందిన వ్యాసభగవానునకు నిది లోప మగునా? కానేరదు. కాని యీవాదము సామాన్యముగా గ్రంథరచనావిధానమునకు విరుద్ధముగా నున్నది. ప్రారబ్ధగ్రంథము సమాప్తి నొందింపకుండ విరమించుట మహాకవిసంప్రదాయము కాదు. దైవవశమున గ్రంథరచనకు విఘ్నము ప్రాప్తించుట వేఱు. వ్యాసకవి కట్టిదైవవశమున విఘ్నము చేకూరిన దని చెప్పలేము. యుద్ధపంచకముతోనే భారతము సమాప్తి చెందరాదా యని కొందఱు ప్రశ్నింపవచ్చును. కాని యట్లన వీలులేదు. భారతకథావిధానమునకుఁ బ్రధాను లగుధర్మరాజాదుల

యుత్తరచరిత్రమునుగూడఁ జేర్చినఁ గాని గ్రంథసమాప్తి యెట్లగును? సామాన్యముగా మనము చదివిన గ్రంథములం దట్టిపరిసమాప్తి లేదు. అంతియుకాక యది కవిసంప్రదాయమును గాదు. కావున మహాభారతమునఁ గలపదునెనిమిదిపర్వములును వ్యాసకృతములే యని నాయభిప్రాయము. గ్రంథమునం దంతటను బూర్వాపరములకు విరుద్ధము లగుపెక్కుభాగములు కలవు గదా గ్రంథకర్త యట్లు చేయునా యని ప్రశ్నింపవచ్చును. నిజముగా మహాబుద్ధిమంతుఁ డగువ్యాసుఁ డట్లు చేయ లేదు. తరువాతి కాలమున నవి గ్రంథమునఁ జేర్పఁబడి యుండవచ్చును. ఆప్రక్షిప్తభాగముల నైనను వైశంపాయనుఁడు గాని సూతుఁడు గాని చేర్చియుండరు. ఇంకను దరువాతివారు చేర్చియుందురు. ఆప్రక్షిప్తభాగములవిషయమై కొంచెము చర్చించుట యనవసరము గాదు.

భారతయుద్ధకాలమును గుఱించి పలువురు పలువిధములుగా వ్రాసియున్నారు. భారతయుద్ధము కలియుగారంభమున జరిగిన దని యు నిప్పటికైదువేలవత్సరము లై యుండు నని యుఁ గొందఱు వ్రాసియున్నారు. మఱి కొందఱు క్రీ. శ. పూర్వము పదునైదువందల సంవత్సరముల కాలమునాఁడే భారతయుద్ధము జరిగిన దనుచున్నారు. ఇంకొక కొందఱు పదునాల్గువందల వత్సరములే యనుచున్నారు. సంస్కృతభారతమున యవనశబ్దము ప్రయోగింపఁబడిన దనియును, యవనశబ్దము హిందూదేశముపై దాడివెడలి వచ్చిన అలగ్జాండరునకును దత్పరివారమునకును జెల్లు ననియు నందుచే భారతరచనాకాలము క్రీస్తుపూర్వము రెండుమూఁడుశతాబ్దముల క్రిందటనై యుండవచ్చు ననియుఁ జెప్పెదరు. ఆలోచింప నిట్టివి కారణాభాసములు గాని సరియగు కారణములు కావు. మనసంస్కృతభాషలో నంతకుఁ బూర్వము యవనశబ్దము లే దని చెప్పఁగలమా! క్రీస్తునకుఁ బూర్వము, ఆఱవశతాబ్దమునాఁటివాఁడు పాణిని యని కొందఱును, పదవశతాబ్దమునాఁటివాఁ డని కొందఱును, జెప్పుచున్నారు. ఆపాణిని "ఇంద్రవరుణ" సూత్రమునందుయవనశబ్దమును జేర్ప లేదా? కావున నిన్నివందలకుఁ బూర్వము జరిగినవిషయములను గూర్చి చర్చించి కారణాభాసములచేఁ గాలనిర్ణయ మొనరించుట సరి కా దని నాయభిప్రాయము.

ఒకదొరగా రిట్లు వ్రాసియున్నా రనియు, తిలకమహాశయుఁ డట్లు వ్రాసియున్నాఁ డనియు, వైద్యాగా రన్నా రనియుఁ జెప్పినంతమాత్రమునఁ గాలనిర్ణయము సరియైన దని నిర్ణయింపఁగలమా!

మొదటిమతాచార్యులు సత్త్వప్రధాను లయి యింద్రియనిగ్రహు లై మహాప్రభావయుతు లై యున్నను, రానురాను కొందఱు కేవలము మతావేశదూషితమనస్కు లై తమమతము నెగ్గించుకొనుటే ముఖ్యమని యెంచి పలు మోసములు గావించినారు. ఇందుల కొక చరిత్రాంశము గలదు.

బౌద్ధులు తమమతవ్యాప్తికై బర్మాదేశమునకుఁ బోయియుండిరి. అచ్చటి రాజులకును, ప్రజలకును దమయందు నమ్మకము గల్గించుకొనుటకై చెట్లకుఁ గన్నములు చేసి వానియందుఁ గొన్నియుత్తరములు వ్రాసిపెట్టి యాకన్నములుపూడిపోవువఱకును గొంతకాలము వేచియుండి వారిసముఖమునందే యాచెట్లను పగులంగొట్టించి యాయుత్తరములు వారికిఁ జూపి యీశ్వరుఁడు చెట్లద్వారమున మనకు మహోపదేశము చేయుచున్నాఁడని చెప్పి వారి నాశ్చర్యచకితులనుగాఁ జేసెడివా రని బర్మాచరిత్రవలనఁ దెలియుచున్నది.

మతద్వేషములు పెచ్చుపెరిఁగినకాలఁదిని బౌద్ధులేకాక మనహిందువులుకూడ మతవిరుద్ధము లగునంశములను బెట్టిని బుద్ధపిటకములలోఁ జేర్చినట్లును, అశోకచక్రవర్తి నానాదేశములనుండి, ఆఱువందలమందిపండితులను రప్పించి తొమ్మిదినెలలకాలము సభ గావించి చైనా, జపాను, సింహళము మొదలగు దేశములనుండి వచ్చినవారిగ్రంథములలోఁ గనఁబడక, కేవలము హిందూదేశమునఁ గలబౌద్ధగ్రంథములలో మాత్రమే యున్న మతవిరుద్ధభాగములను, ప్రక్షిప్తాంశములని వారిమతగ్రంథములనుండి తొలఁగించి శిలాఫలకములపైఁ దన్మతధర్మములను జెక్కించినట్లు నశోకచరిత్రమువలనఁ దెలియవచ్చుచున్నది.

పై యంశముల నాలోచింప మనగ్రంథములలో బౌద్ధులును, బౌద్ధగ్రంథములలో మనవారును వారివారి కనుకూలములును, రెండవవారికిఁ బ్రతికూలములు నగుప్రక్షిప్తభాగములం జేర్చి రనుట నిర్వివాదాంశము.

బౌద్ధమతగ్రంథములను నశోకచక్రవర్తి నిర్దుష్టములుగాఁ గావించినట్లు మనహిందూమతగ్రంథములను బరిశోధించి ప్రక్షిప్తములను నిర్ణయించి వానిని దొలఁగించునట్టి మతాభిమాని పుట్టకపోవుట మనదురదృష్ట మని చెప్ప వలసియున్నది. కొంతకాలమునకు మనమతగ్రంథములందు బౌద్ధు లొనర్చు నాక్షేపణము లుండుటచే మనవారు చేయునది లేక వానియందు దేవతామహిమ లారోపించి యెట్లో సమాధానములు చెప్పుకొనవలసినవా రైరి. వ్రాత

రూపముగా నున్నమతగ్రంథము లన్నియుఁ గొంతకాలమున కచ్చుపడి దేశ మందు వ్యాపించి స్థిరపడి పోయినవి. ఆ గ్రంథములలోని యంశముల నేమాత్రము మార్చినను మహాప్రత్యవాయము సంభవించు నని కూడ హిందూపండితులు నమ్మసాగిరి.

ఇట్టిమార్పులు మనమతగ్రంథములందుఁ గల్గుట మొన్నమొన్నటివఱకును గూడఁ గల దని నా ప్రత్యక్షానుభవము. శ్రీయుత శ్రీనివాసయోగి గారు శ్రీమద్రామసభకువచ్చి, విధవావివాహము వేదసమ్మత మనియు నా యంశము వేదములలోనే యున్న దనియుఁ జెప్పి యొకసభ గావింపఁగోరిరి. అది విని యచ్చటిపండితమండలి యంతయు నాశ్చర్యముచెందినది. మధ్యాహ్నము సభ. అందు మహామహులగు శాస్త్రపండితులు వేదపండితులును పెక్కుమందలమంది గూర్చుండి యోగిగారికి వార్తపంపఁగా వారు "తలనొప్పిచే బాధితులగుటచే సభకు రాఁజాల మ"ని చెప్పి తమయొద్దనున్న వేదగ్రంథమును పంపించిరి. వారు చూపినభాగమున విధవావివాహవిషయ మున్నది. అందులకుఁ బండితు లాశ్చర్యముచెంది వేదపండితులను బిలిచి యాభాగమును జెప్పఁ దనఁగా వారు పూర్వపుపనస మొదలుపెట్టి యనర్గళముగాఁ జదువఁ దొడఁగిరి. కాని యాపనసలోని కొంతభాగ మెవ్వరికిని రాలేదు. అందుచే నది ప్రక్షిప్తాంశమై యుండవలె నని నిశ్చయించిరి. అంతలో నూరకుండక కాశీపట్టణమునుండియు, బొంబాయినుండియు వేదగ్రంథములను దెప్పించి చూడఁగా నాయంశ మాగ్రంథములందుఁగూడ లేకపోయెను. అది యొక్క కలకత్తాప్రతిలోమాత్రమే కలదు. అదియు నీశ్వరచంద్ర విద్యాసాగరులు ముద్రింపించిన ప్రతిలోమాత్రమే ? ఆకాలమున విద్యాసాగరుఁడు విధవావివాహప్రచారము చేసినవాఁడు గావున నది తత్కృతమై యుండవలె నని నిర్ణయించిరి.

ఈయంశముల నాలోచింప మనమతగ్రంథములు ప్రక్షిప్తభాగదూషితము లైన వని నానమ్మకము. అట్లు ప్రక్షిప్తదూషితములైన గ్రంథములలో మహాభారత మొకటి.

భారతః పంచమో వేద'' యను పండితోక్తిగలదు. భారతము సకలశాస్త్రసమ్మిళిత మనియు మహోత్కృష్ట మైన దనియుఁ జెప్పుట యతిశయోక్తి కాదు. ఆభారతమును ధర్మజ్ఞులు ధర్మశాస్త్ర మని, తత్త్వజ్ఞులు వేదాంత మని

యు నీతివిశారదులు నీతిశాస్త్ర మనియు, కవులు మహాకావ్య మనియు నిట్లు సర్వజనపూజితమైన దనుటకు సందేహము లేదు. ఈమహాగ్రంథమునఁ బ్రక్షిప్తాంశములు పెక్కులుచేర్పఁబడినట్లు విమర్శకు లందఱు నంగీకరించియే యున్నారు. కాని వారికిని నాకును నొక భేదము, వారాభాగములను వైశంపాయనుఁడో సౌతియో చేర్చెనని యందురు. అట్లు చేర్చినవారు హిందూమతద్వేషులైన బౌద్ధులు కాని వైశంపాయనాదులు కారని నామతము.

హిందూమతవిరుద్ధము లగు ప్రక్షిప్తభాగములు భారతమునం దున్నవన్న దృష్టితోనే భారతమును విమర్శింపవలయును గాని యున్న దున్నట్లు విమర్శనార్హము కాదని నాయభిప్రాయము.

మహాజనులారా! మహాభారతమున నాదిపర్వమునందుఁ బ్రక్షిప్తభాగము లని నాకుఁ దట్టినవానిని గొన్నింటి నుదాహరించుచున్నాను. నాచెప్పినది పూర్వపక్షముగా భావించి యది న్యాయ్య మని తోఁచినచో మేధావంతు లగుపండితు లందఱును సిద్ధాంతమును గావింపవలయు నని నామనవి.

బౌద్ధులు మనహిందూమతమున ముఖ్యులైన వారికి లోపము లంటఁగట్టవలె నని తలంచి హిందూమతబోధకము లగుపెక్కుగ్రంథములను రచించి మతోద్ధారకుఁడును, మతగురువు నగు వ్యాసునియందు లోపము లారోపించుటకు భారతమునఁ గొన్నిభాగములు గల్పించినారు. బౌద్ధకల్పితభాగములు సత్యము లని నమ్మి, వైద్యాపండితుఁడును, పండిత సుబ్రహ్మణ్యశాస్త్రిగారు మొదలగువారు, ఆభాగమును విమర్శించి వ్యాసుఁడు, సంకరజాతివాఁ డనియు నిషాదుఁ డనియు, చండాలుఁ డనియు వ్రాసినారు. మనచరిత్రకారు లిట్లు వ్రాయుట వలన బౌద్ధుల కోర్కులు సఫలము లైనవి. మనహిందూమతము సర్వోత్కృష్ట మైన దని మనపండితులు వాదించునపుడు బౌద్ధులు పై భారతభాగములను జదివి "ఓహో! మీమతము చెప్పెడిదేమి? మీవ్యాసుఁడు నిషాదస్త్రీకిఁ బుట్టినవాఁడు. వాఁడు చండాలుఁడు. వాఁడు మీకు మతగురువైనాఁడు. అతని శిష్యులగు మీరందఱును చండాలురకే" అని మనమతమును, మనమతగురువులను నిందింప సాధనము లేర్పఱుచుకొనిరి. గ్రంథస్థము లగునాయా భాగములను జూచి మనపండితులు చేయునది లేక వాని నుపాయాంతరముచే సమర్థింపఁ బ్రయత్నములు చేయఁదొడఁగిరే కాని యది యెంతవఱకు సత్యమో యోజింపరైరి. అందుల కలనియందు దేవతామహిమ నారోపించి వ్యా

సో నారాయణో హరి" అన్నాఁడు, అతఁడు కేవలము భగవంతుఁడే, అతనికి లోపము లేదు?'' అని యెట్లో సమాధానపడి యెదుటివారిని సమాధానపఱుపఁజూచిరికాని మతద్వేషు లీస్ఫూరమును గల్పించి యుందు రని యూహింపరైరి. ఒకవేళ వ్యాసుఁ డట్టిచండాలుఁడే యైనచో నాకాలమునఁగాని తరువాతికాలమునఁ గాని సదాచారసంపన్ను లగు మును లాతనిని బహిష్కరించి యుండరా? మనవిమర్శకులే యతనికి పైల సుమంతు జైమిన్యాదులు శిష్యులని యంగీకరించినారు. బ్రాహ్మణజాత్యభిమానవంతు లగువా రతనియొద్ద శిష్యత్వము నంగీకరింతురా? జాతిభేదము లేదని సర్వజాతిసమ్మేళన మిప్పటివారిలోఁ గొంద అంగీకరించినను బూర్వకాలికు లట్టివారు కారుకదా? ఋగ్వేదదశమ మండలములో **42-43-44**, సూక్తములు వ్యాసప్రోక్తము లని శ్రీయుత సుబ్రహ్మణ్యశాస్త్రిగా రంగీకరించియున్నారు. వేదమునకు శూద్రులు గూడనర్హులు గారని వాదించు మనపూర్వులు కిరాతుఁ డగువ్యాసుఁడు ఋగ్వేదసూక్తములకుఁ గర్తగా నెట్లంగీకరించియున్నారో? అట్టివ్యాసుని మనవార లిప్పటికి నెట్లు గౌరవించుచున్నారో యోజింపవలసియున్నది. శ్రీసుబ్రహ్మణ్యశాస్త్రిగారు వ్రాసినట్లు వ్యాసుఁడు కిరాతుఁడే యైనచో, అతఁడు విధవలగు సంబాంబాలికలతో సంగమించి గర్భము గావించినవాఁడే యగుచోఁ, గులాభిమానులును, గౌరవాభిలాషులునగు పూర్వులు వ్యాసుని సంఘబహిష్కృతుని జేయకమానరు. అతనియం దింతయును గౌరవ ముంచరు. ఎంత గొప్పవాఁడైనను సరియె యించుక లోపములు గలవాఁడైనచో వాని నాకాలపువారు గాకపోయినఁ దరువాతివా రైనను సగౌరవింపక మానరు. ఇది మానవస్వభావము. ఇట్లుండ నన్నో వేలవత్సరములనుండియు గౌరవింపఁబడుచున్న వ్యాసున కిట్టి లోపము లుండునా యని మనమాలోచింపవలసియున్నది.

వ్యాసునియవతారఘట్టమును బరిశీలింప నెంతయసందర్భముగా నున్నదో చూడుఁడు. పరాశరుఁడు వసిష్ఠసంతతిలోనివాఁడు. జితేంద్రియుఁడు, మహాతపోధనుఁడు, తీర్థయాత్రాపరుఁడు. అతఁడు యమునానదిని దాఁటుచుఁ బడవనడుపుచున్న సత్యవతిని గాంచి కామించి పగటిపూఁటఁ బరులు చూడకుండ నీహారమును గల్పించి యచ్చటనె సంగమించి వ్యాసునిఁ గన్నట్లు భారతమునఁ గలదు. ఆలోచింప నిట్టిసంఘటనము కేవలము స్వభావాతిక్రాంతమనుటకు సందియములేదు. అట్టి జితేంద్రియుఁ డగుపరాశరుఁడు, ఒకవ్యాపా

మెయుండదనురాగము గలవాఁడైనను నగుఁగాక, అంతియకాని ముండలముటంకో రనఁదగినవాఁడు కూడఁ జేయఁజాలని కృత్య మాచరించెనా? నిజముగాఁ బరాశరుఁ డట్టిచంచలుఁడైననో, నంతటి నీచుఁడైనచో వానిగౌరవమునిలుచునా? మఱియు సంస్కృతమున "పరాశరేణసంయుక్తా సద్యోగర్భం సుషావసా, జజ్ఞేచ యమునాద్వీపే పారాశర్య స్సవీర్యవాన్" అని యున్నది. ఇదియెట్లు సరిపడును? తత్కాలమున గర్భోత్పత్తి యయిన నగుఁ గాక, కాని, తాత్కాలికజన్మ మెట్లు సందర్భించును? కావున లోకస్వభావ విరుద్ధ మగునీపుట్టము విశ్వాసార్హము కాదు. ఇది కేవలము హిందూమతద్వేషు లగువారు కల్పించినది.

మఱి వ్యాసజన్మ మెట్లని ప్రశ్నింపుదుము. భారతములోఁ బెక్కు భాగములు ప్రక్షిప్తము లనియుఁ, దారుమారు అయిన వనియు విమర్శకు లందఱును సమ్మతించిన విషయమే. అందుండి సత్యమును నిర్ణయించుట కష్టసాధ్యము. పెక్కండ్రు పండితులు చేరి హిందూమతసంప్రదాయస్వభావముల ననుసరించి నిర్ణయింపవలెను. నే నొకమార్గమును జూపెదను, అందలి గుణదోషములను బరిశీలించి సిద్ధాంతీకరింపవలసినవారు పండితులు. సంస్కృతమహాభారతమును బరిశీలనదృష్టితో నీవ్యాసావతారపుట్టము, ఉపరిచరవసువృత్తాంతములోఁ జెప్ప నవసరము లేదు, ఇది యిక్లిందులకు మార్పఁబడె ననఁగా నుపరిచరుని వీర్యోత్పన్నురాలగు సత్యవతిని బరాశరునితోఁ గూర్చుటకు. కాని, యది సరిగాదు. యమునాద్వీపమునందుఁ బరాశరుఁ డనుమహాముని గలఁడు. అతని తపోమహిమను గుఱించియు గుణగణములను గుఱించియు భారతమునందు వర్ణన గలదు. అట్టిపరాశరునికి సత్యవతి యనుభార్య గలదు. ఆసత్యవతీపరాశరుల వలన వ్యాసుఁ డుదయించెను. పరాశరుని యపత్య మగుటచేఁ బారాశర్యుఁ డనియు, సత్యవతి కుమారుఁ డగుటచే సాత్యవతేయుఁ డని యు, నల్లని దేహచ్ఛాయ గలవాఁ డగుటచేఁ గృష్ణుఁ డనియు, ద్వీపమున జనించినవాఁ డగుటచే ద్వైపాయనుఁ డని యు నామములు గల్గినవి. పరాశరునిభార్య సత్యవతివేఱు, ఉపరిచరుని కూఁతురగు సత్యవతి వేఱు. లోకములో నామసామ్యుఁ డుండఁ గూడదా! శంతనువంశోద్ధారకురా లగుసత్యవతికి వ్యాసుఁడు పుట్టె నని చెప్పి కథను తారుమారుచేసినారు. అందలితత్త్వమును గ్రహింప యత్నింపని మనవారికిఁ బూజనీయుఁ డగు వ్యాసభగవానుఁడు, నిషాదుఁడుఁ జండాలుఁడు

నైనాఁడు. ఆవ్యాసమహర్షి మహాతత్త్వవిదుఁ డగుటచే నతఁ డొకవేళ నీకాలమం దున్నను, తన్ను నవసరముగా నమితముగా నిందించుచున్న వారిపైని దగవులు తెచ్చువాఁడు కాఁడు. అందుచే నతఁ డందఱకును లోకువనై పోయినాఁడు.

వ్యాసమహర్షి పురాణములను, శాస్త్రములను, బ్రహ్మసూత్రములను మతమునకును, లోకమునకు నుపయోగించువానిని వ్రాసియున్నాఁ డని చిరకాలమునుండి పండితులు చెప్పుచున్నారు. హిందూమతాభివృద్ధికిఁ బ్రధానుఁ డగు వ్యాసున కిట్టికళంక మారోపించి హిందూమతమును, హిందువులను నిందించుటకుఁ దగినయవకాశములను మతద్వేషులు కల్పించుకొన్నారు.

ఇట్లే కుంతి, ద్రౌపది, పాండుఁడు, ధృతరాష్ట్రుఁడు, ధర్మరాజు మొదలగు వారియందుఁ గూడ లోపము లారోపించినారు. వానిని గూర్చి ముందు వ్యాసములలో వ్రాసెదను.

వ్యాసావతారఘట్టము నిట్లు సరిచేయుటవలనఁ గొన్నిశ్లోకములు మాత్రమే ప్రక్షిప్తము లనవలసివచ్చుచున్నది. కాని, విశేషభాగము కాదని మనవి చేయుచున్నాను.

శ్రీరస్తు.

ఆంధ్రసాహిత్య పరిషత్ప్రశంస.

— అల్లముసెట్టి అప్పయ్యగారు, పొందూరు. —

గీ. ఈవు జనియించి యబ్దంబు లిరువదయ్యెఁ, గ్రొత్త వైరి పరిష్టముల్ వాసిపోవు
నేఁడు వైశాఖపురి నిన్నుఁ జూడఁగంటి, యాంధ్రసాహిత్యపరిషదంబా! జోహారు.
గీ. పండితాఖండలుల చేత నిండియున్న, నేఁటిసాహిత్యసభ కధినేత యగుచుఁ
దాత సుబ్బరాయుఁడు నీపి తనరియుండఁ, బరిషదంబ భవద్భాగ్యపటిమ కాదె.
సీ. ఆంధ్రభాషాభ్యుదయాభివృద్ధికి సదా పూనుయత్నమె పెనుమ్రాను నీకు
హృదయంగమానేకపద భావరచనలే భవ్యశాఖాపరంపరలు నీకుఁ
జర్చాసమాధానపదములోద్వృత్తులే రామణీయక పత్రరాజి నీకుఁ
బ్రస్ఫురద్రసయుక్త పద్యజాలంబులే యామోదమధుర ఫలాళి నీకుఁ
గాఁగ, సువిశాలకల్పవృక్షంబవగుచు వెలసియుంటివి యాంధ్ర భూవలయమందు
స్థిరతరోన్నతిఁ గాంచి వర్ధిల్లెదుగాక, భవ్యకవిరాణ్నిధానంబ! పరిషదంబ!
సీ. శ్రీపీఠికాపురీభూపాలవర్య సత్కృప గల్గియుండ నీ కేమికొదవ
కార్యభారంబు బూని కాపాడెడు జయంతి రామయార్యుం డుండ నేమికొదవ
యండవాయక మహాపండితోత్తములు నిన్నెలమి నారాధింప నేమికొదవ
పరిపూర్ణభక్తితత్పరులు లౌచు బహుజనుల్ ప్రేమించుచుండ నీ కేమికొదవ
తీరుతీయములైన నీ తెనుఁగు నుడువు, లెంత కాలము పృథివిపై నెసఁగుచుండు
నంత కాలము స్వేచ్ఛమై నతిశయిల్లెదు, ప్రథితవిద్యాకదంబ! శ్రీపరిషదంబ
సీ. నేలపాలయినట్టి నిఖిలశాసనముల గ్రహియింపఁగా సమకట్టినావు
శిథిలతం గన్న ప్రాచీనపుస్తకముల ముద్రణం బొనరింపఁ బూనినావు
ఆంధ్రవాఙ్మయకీర్తి యనుసరించుటఁ జూచి పలు తెలుంగుల మేలుకొలిపినావు
ఆంధ్రాభ్యుదయమున కగు కార్యముల నెల్లఁ జక్కఁ జేయుచుఁ గృషి సల్పినావు
సకలవిద్వత్కవీశానసంస్తుతిఁ గొని, జరపుచున్నావు సభలు విస్తారముగను
ఏమి లోటగు నీపుత్రు లిందఁబూఁడ, భాసురయశోధనాలంబ! పరిషదంబ!
సీ. గ్రాంథిక భాష యోగ్యతఁ దెల్పదీక్షమై నొకనిఘంటువుఁ గూర్చుచుంటి కొలఁకు
గ్రామ్యవాదస్ఫురము ఖండింపఁ దగినట్టి పత్రికఁ జేపట్టి ప్రబలుకొలఁకు

విద్యాధికులకు సద్బిరుద పట్టము లిచ్చి తన్మూలమున ఖ్యాతిఁ దనరుకొఱకుఁ
తెలుఁగువాఙ్మయ మదెంతే యభివృద్ధిఁ గాంచు భారము నిర్వహించుకొఱకు
జననమందినావు జ్ఞాతశేంద్రులప్రాపుఁ, జెందినావు యశము నందినావు
ధన్యచరిత నీవు తలఁపందగదె నిన్నుఁ, బ్రబుధనికదంబ! పరిషదంబ! ౬

సీ. ఘనుని వాగనుశాసనుని మెచ్చుకొనినయా రాజమహేంద్రునినాఁటి ప్రతిభ మెల్లఁ
దిక్కనాదులఁ జాల మక్కువంగను మనుమసిద్ధీశ్వరునినాఁటి స్థిరత యెల్ల
శ్రీనాథసుకవిరాణ్ముఖులలాలించు రెడ్డిభూపులనాఁటి రీతు లెల్ల
అల్లసాని పెద్దనాదులకు గౌరవమిచ్చు కృష్ణరాయలనాఁటి విభవ మెల్లఁ
గాలవశతను లభియింపఁగలదు నీకు, భవ్యతరకీర్తిఁ బోలి కాపలలి నునిచి
మధురగీతలు పాడు సత్కృతులు గలదు, భాగ్యశాలిని వయ్యెదు పరిషదంబ.

శా. శాస్త్రోద్ధారమనీష లంచితకళాచాతుర్యధుర్యుల్ మహా
ధీరుల్ నీతనయుల్ గదమ్మ! యిఁక నేఁడీ నీకుఁ గష్టం బహో!
సూరిధ్యేయవు నై యిలోధికయశస్తోకప్రభావాఢ్య నై
భూరిప్రాభవ మొప్పఁగాఁ బరిషదంబో! చాల్కి వర్ధిల్లుమా ! ౮

గీ. భక్తిపారవశ్యం బగు ప్రణతి నిట్లు, పద్యమాలికలను సమర్పణ మొనర్చి
యాంధ్రసాహిత్యపరిషత్సభాంతరమునఁ, బలికె నల్లమునెట్టియన్నయ్యశాస్త్రి.

శ్రీరస్తు

సంగీతసాహిత్య సమ్మేళనము.

(వీణాదిసంగీతస్వరపరాత్పరస్తుతి)

తోడిరాగము—రూపకతాళము.

— సత్యవోలు రాధామాధవరావుగారు —

సీ. ధానిని ధనిగాగ దానిగానగదపమరిమరిసదమనీగరిమగాద
నీపాదదాసరి నీధామగనిపాగనీపపాదమగదా నిగమధామ
నీపాని మామానినిగదా గదాధారి పాపారిమదదమపాదపాధ
పాపగాపరినిమాపగదరినిధనిగా గనిమరినీధామ మనిరిగాద
సాగరిసమాగమా! మాని సన్మదమగ, సదగ పరిపరిపధగ సపామగాని
మామమామ, మదాపదమాపదగద, సరిగనీపదమదగనిసపదదాన.

టీక. ధాని=ధానములు-అకుకులుగలవాఁడు, ధాని=కుచేలుఁడు, వానిని, ధనిగాగ=ధనవంతుఁ డగునటుల, దాని=ఏనుఁగు ల్చ్, గానక=మంఖమును, గదప=రోఁగొట్టుటకు (గజేంద్రునిరక్షించుటకును) మరిమరి=ఎక్కి. సదమ=దమయుక్తుఁడా, నీగరిమగాద=నీ ప్రభావముగాదా! నీపాద దాసరి=నీపాదభక్తుఁడు, నీధామగనిపాగ=నీస్థానమగు వైకుంఠపదము నొందుటకు, నీపపాదమగదా=నీయనుగ్రహమేగదా, నిగమధామ=వేదము నిలయముగాఁగలవాఁడా, నీపానిమామానినిగదా=నీభార్య లక్ష్మీదేవిగదా_గదాధారి, గదయను నాయుధమునుధరించినవాఁడా, పాపారిమదదమ=పాపులగు శత్రువుల మద మణంచువాఁడా, పాదపాధ=పాదములం దుదకముగలవాఁడా, పాపగాపరిని మాపగ=శిశుపాలుని మాపుటచే, దరిని ధనిగాగనిమరి, సమీపమున నే మృతిఁబొందినవానిగా పతనిజూచి, మరినీధామమనిరిగాద=మరియునది, నీమహాశక్తి యనిరిగాదా, సాగరిసమాగమా=లక్ష్మీసమాగమముకలవాఁడా, మాని=అభిమానవంతుఁడా! సన్మదమగ=సంతోషముగా, సదగ=మంచిపర్వతముల విహరించువాఁడా, పరిపరిపధగ=అనేకవిధము లగుమార్గములు గలవాఁడా, సపామగాని=సామగానవేత్తలతోఁగూడినవాఁడా, మామమామ=మామకు మామయైనవాఁడా, మదాపదమాపదగదా=మాయాపదలనడంపరాదా, సరిగనీపదమదగని=సరిగానీపాద మదియే ధనవిశేషము, సపదదాన=పాదభక్తులతోఁగూడి యుండువాఁడా!

— మృదంగవాద్యాదిశబ్దస్తుతి —

సీ. కృతతతోంకృతి, కణాకృతిధుతాబ్ధిదళాంగ తతతిమితమధితోదధికిణాంగ
ధృతకిటిత, హతాహిత, తలాంగధుతతమ, దారితారితకృత్తతాళతతిది
గధిగతదీధితికటధిగతాహత, దధిధిధీధిక్కృతదరకృతాంత
ధారితారిదరాంగ తద్ధితోదధిధవా, కృతకఘనాంకృతిఝరినృత్తరంగ
తారితభవోదధిహృతాధితత్తదహిత, కృధనితాంతాంతరంగామితధిధుగుదధి
దరదరద ముక్త దిక్కరి తారగిరివి, యత్సరిత్కందరదకుందయశ ముకుంద.

టీక. కృత=చేయఁబడుచున్న, తతోంకృతి=వ్యాప్తమైన, ఓంకృతిగలవాఁడా, కణాకృతి=అణుస్వరూపుఁడా, ధుతాబ్ధిదళాంగ=ఉప్పొంగుచున్న సముద్రమందలి వటపత్రమున శయనించు శరీరముగలవాఁడా, తతతిమిత=వ్యాప్తమైన మత్స్యభావము గలవాఁడా. (మత్స్యావతారమా) మధితోదధికిణాంగ=తరచునట్టి సముద్రమున కాయలుగాచిన దేహము గలవాఁడా (కూర్మావతారమా) ధృతకిటిత = ధరించిన వరాహరూపము గలవాఁడా, హతాహిత = శత్రుసంహారకా (నృసింహావతారము) తలాంగ = భూమిపై దేహమును ధరించిన వామనమూర్తీ, ధుతతమ=మోహమును, వీడినవాఁడా, దారితారిత = కొట్టఁబడిన శత్రుత్వముగలవాఁడా, (పరశురామావతారమా) కృత్తతాళతతి = నఱికివేయ[ఁ]బడిన సప్తతాళ వృక్షములు గలరో శ్రీరామావతారమా, దిగధిగతదీధితి=దిక్కులయందు పొందఁబడిన కాంతిగలబలరామావతారమా, కటధిగతాహతదధి=అగ్రస్థానమును పొందినట్టియు. తీసికొని క్రోలుచున్న పెరుఁగుకుండలు గల శ్రీకృష్ణావతారమా, ధీధిక్కృతదర=బుద్ధిచే తిరస్కరింపఁబడిన భయముగలవాఁడా, స్వబుద్ధిచే సంసారభయమును నశింపఁజేసిన బుద్ధావతారమా, కృతాంత=చేయఁబడిన యంతముగల కలికిస్వరూపా, ధారితారిదరాంగ=ధరించఁబడిన, చక్ర, శంఖములు, గలవాఁడా, తద్ధితోదధిధవా=నీకుహితురాలైనమహాలక్ష్మిగలవాఁడా, అకృతకఘనాంకృతి ఝరి=సత్యమైన ఘనాకారముగల ఆకాశగంగగలవాఁడా, నృత్తరంగ=నాట్యముచేయు రంగస్థలముగలవాఁడా, రాసకేళీవినోది! తారితభవోదధి=తరింపఁజేయఁబడిన సంసారసముద్రముగలవాఁడా, హృతాధి=హరింపఁబడిన యాధిగలవాఁడా, మనోవ్యాధులడంచుమహానీయా! తత్తదహితకృతి=ఆయాశత్రువులందుఁ గోపముగలవాఁడా, నితాంతాంతరంగామితధీ=ఎల్లప్పుడు హృదయమునం దమితమైన బుద్ధిగలవాఁడా, ధుగుదధి=పాలసముద్రము, దర=శంఖము, దరద=పాదరసము, ముక్త=ముత్యములు, దిక్కరి=దిగ్గజము, తారగిరి=వెండికొండ, వియత్సరిత్=అకాశగంగ, కంద=మేఘము, రద=దంతములు, కుంద=మల్లెమొగ్గలు, ఇటువంటి, యశ=కీర్తి గలవాఁడా, ముకుందా=పరాత్పరా!

స్వాగతగీతి.

— సెట్టి లక్ష్మీనరసింహముగారు బి. ఎ., విశాఖపట్టణము. —

స్వాగతము, స్వాగతము, మా విశాఖపురికి, ఆంధ్రసాహిత్యపరిషన్మహాజనులకు
మీకుఁ, దత్పరిషత్సభాలోకనేచ్ఛ, వచ్చియున్నట్టి మీకును స్వాగతంబు!
మొదటవిశ్వవిద్యాలయమ్ములు నెలకొనఁ, బిదపసాహిత్యపరిషత్తులొదవివివిధ
విద్యలను బహుధా నభివృద్ధిపఱుచు, నాంధ్రవిశ్వవిద్యాలయంబరుగుదెంచె;
యాంధ్రసాహిత్యపరిషత్తు నరుగుదెంచ, మా విశాఖపురమునకు భావివృద్ధి
కలుగఁ గలదనుటకు సూచకమ్మియుష్మ, దాగమన మట్టిమీకెల్లస్వాగతంబు!
ఆంధ్రభాషాపరిశ్రమయందు పెరుకఁ, బడిన జిల్లా యిదను నభిప్రాయము గల
యట్టివారలయ్యు వ్యయప్రయాసములకు, జంకకరుదెంచితిరి మా విశాఖపురికిఁ
గవులు, పండితుల్విద్వదగ్రణులు గ్రంథ, కర్తలు విమర్శకులు, పత్రికాపతులున
నేకశాస్త్రవేత్తలగు మీకిట్టిచోట్ల, యతిథులకు మీకిదే మాదు స్వాగతంబు !
మా పురమునకు మిమ్ము నామంత్రణంబు, చేసినట్టి వారీపురవాసులందు
వాసి గని యాణిముత్తెపుం బూస భంగిఁ, గా వెలుంగు శ్రీవిక్రమదేవవర్మ
గారు; జయపుర రాజ్యరమారమణి స్వ, యంవరవధువు కాఁగలదాయనకేఁక;
మిగులఁగ శుభప్రదంబయ్యె మీదు రాక, యాకతంబున మీకు మా స్వాగతంబు
ఆంధ్రపుస్తకాలయసభ యయ్యెఁ గాక, యుక్తసంవత్సరమున మా యూరమున్ను
విజయనగరాధినేతయై వెలసినట్టి, శ్రీమదానందగజపతిక్షితిపమౌళి
లేక పోయెనంచును జాలిలిబిమినాఁడు, ఆంధ్రభోజుఁడా రాజ లేఁడన్న కొఱఁత
యాంధ్రవిక్రమార్కాభిధకష్టుఁడగు సుధీవరుఁడు శ్రీవిక్రమదేవవర్మ
భూవరుండు వాపెను దత్ప్రభుని యతిథుల-రైన మీకెందులకుఁ దగు స్వాగతంబు!
ఆమహారాజ హృదయంబున ట్లగాధ, మైతనర్చెడి యంబుధియందుఁ గలత
రంగముల జనించి, తదంతరంగమట్టుఁ, లార్ద్రమై మృదువై చల్లనైన యుచటి
తెమ్మెరలు మంచి యగ్నికతైరలలోన, నేగుదెంచినమీకిచ్చు స్వాగతంబు !
అంతేకాని మాదృశులు మీయట్టివారి, కర్హమగు స్వాగతమ్మునీయంగఁ గలమె
లోటుపాటులెన్నియొ యుండు లోపములను, గడుపుకొని మేము జరుపని గౌరవంబు
లెల్ల జరిగినయట్లుగానే తలంచి, సాదరమునఁ గైకొనుఁడు మా స్వాగతంబు.

గ్రంథస్వీకారము.

కళింగదేశ చరిత్రము.

ఆంధ్రేతిహాసపరిశోధకమండలివారిచే బ్రకటితము—సంపాదకులు శ్రీయుత రాళ్లబండి సుబ్బారావుగారు, ఎం. ఏ., యల్. టి., రాజమహేంద్రవరము 705 + 110 పుటలు- వెల 7-8-0.

ఈమండలివారిచే బ్రకటింపఁబడిన రాజనరేంద్రపట్టాభిషేకసంచిక పాఠకలోక మెఱిఁగినదియే. 1926సంవత్సరముననే కళింగవర్ధంతి జరుపుట కేర్పాటుపఁ బడినను, గొన్ని కారణములచే 1927 సంవత్సరమున జూను నెలలో ముఖలింగమున జరిగినది. అం దుపన్యసించిన పండితులయొక్క వ్యాసములను, మఱికొన్ని వ్యాసములను గూర్చి సంపాదకు లీగ్రంథమును ముద్రించిరి. కళింగదేశశిల్ప నాగరికతాదుల సూచించు ఛాయాపటము లిందుఁ జేర్పఁబడినవి. గ్రంథానుబంధమునఁ గళింగశాసనములు కొన్ని యాంధ్రానువాదములతోఁ బ్రకటింపఁబడినవి. ఈగ్రంథమును నేటికయినను పాఠకలోకమున కందఁ జేసిన మండలివారికిని, ముఖ్యముగ సంపాదకులకు మనము కృతజ్ఞులమై యుండవలయును. సంపాదకులచే నూటయిరువది పుటలలో నుత్తరదేశచరితము వ్రాయఁబడినది. డాక్టరు కృష్ణస్వామి అయ్యంగారు, పండిత నీలకంఠదాసు, గోడవర్తి రామదాసుగారు, మల్లంపల్లి సోమశేఖరశర్మగారు, కుందూరి ఈశ్వరదత్తుగారు, బుఱ్ఱా శేషగిరిరావుగారు మున్నగు చరిత్రవేత్తలవ్యాసము లిందుఁ గలవు. కేవలము చరిత్రాత్మకములయినవే గాక ఆంధ్రవాఙ్మయచరితమున కుపకరించు కళింగాంధ్రకవులు, కళింగదేశ శతక వాఙ్మయము, కళింగశాసనములందలి తెలుఁగుభాష మున్నగువ్యాసములును, ముఖలింగక్షేత్ర మాహాత్మ్యమును, సవరలు, కోదులు, కళింగ వైశ్యులు, ఓఢ్రులు, మున్నగు మానవచరిత్రాత్మకవ్యాసములును గలవు. కళింగదేశచరిత్ర మింకను సమగ్రముగ నెవ్వరును రచించియుండలేదు. ఇటీవల బెనర్జీగారి యుత్కళచరితమునఁ బ్రథమభాగము ప్రకటింపఁబడినది. పెక్కుశాసనము లింకను బ్రకటింపఁబడుచున్నవి. వానియొక్కయు నిందలివ్యాసములయొక్కయు సహాయమున విపులముగ నాంధ్రమునఁ గళింగదేశచరితమును రచింపవలనుపడును. ఈగ్రంథమునఁ గల వ్యాసములలోఁ గొన్ని యొక్క విషయమునే విశదీకరించినను, వ్యాసకర్తల వివిధోద్దేశములచే సహృదయరంజకములు గాకమానవు. ఆంధ్రపరిశోధకమండలివా రిట్టిగ్రంథముల నింకను బ్రకటించి కృతకృత్యు లగుదురుగాక యని తలంచుచున్నాము.

శ్రీశూన్యలింగశతకము.

ఇది కాకినాడ లోకల్ ఫండ్ సబ్ డివిజన్ కార్యాలయములో నుద్యోగి యగు మ. ఓలేటి సుబ్బరాయఁడుగారు రచించినది, శ్రీసీతారామాంజనేయ సంవాద సార సంగ్రహరూపము. ఇందు తారకయోగమున ౧౬ పద్యములును సాంఖ్యయోగమున ౨౮ పద్యములును, అమనస్కయోగమున ౪౫ పద్యములు నుగలవు. ఆటవెలఁదిగీతములు. వెల రు 0-1-0.

1 దినము దినమునందు తేజరిల్లు సుషుప్తి, జన్మజన్మమధ్య చావు వెలయు
సుషుప్తిమృతులయందు శోధింపబ్రహ్మంబె, సుభగపుష్పభృంగ శూన్యలింగ.

2 ఘటముగన్నవాఁడుఘటసాక్షియనియాస్త్ర,ఘటముతానుకాకటిగాదుదలఁప
దేహసాక్షియన్న దేహంబు తానౌనె,సుభగపుష్పభృంగశూన్యలింగ.

పతివ్రతాశతకము.

నూజివీడులో శ్రీ మీర్జాపురం ఎస్టేటుగవర్నెసు (రాజభవనము)గా నగు శ్రీ. సౌ. చేబ్రోలు సరస్వతీదేవిగారిచేఁ బూర్వకవిశిఖామణుల గ్రంథముల నుండి సంగ్రహింపఁబడిన పద్యముల సంపుటి. ఇందు, కవిత్రయము, ప్రౌఢకవి మల్లనార్యుఁడు, శ్రీనాథుఁడు, భాస్కరుఁడు, మారన, నంది మల్లయ్య, ఘంట సింగయ్య, పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి, గోపినాథము వేంకటకవి, మాదయగారి మల్లన్న, పింగళి సూరనామాత్యుఁడు, మనువారిగ్రంథములలోని పద్యములు గలవు. 8 పుటలు టిప్పణి గలదు. పతివ్రతలు చదువందగినది. వెల రు 0-4-0. మ. శ్రీ చేబ్రోలు రాజగోపాలరావుగారియొద్ద 6/443 కొత్తపేట, నూజివీడు వ్రాసినదొరకును.

కవికల్పలత.

శ్రీమాళవేశ్వరప్రధానామాత్య దేవేశ్వరమహాకవి ప్రణీతసంస్కృత మూలమును, బ్ర. శ్రీ. కల్లూరి సుబ్రహ్మణ్య దీక్షితులవారి యాంధ్రవివరణ మును గలది. ఇది కవికల్పలతయే. ఇది శబ్దస్తబకము, శ్లేషస్తబకము, కథాస్తబకము, అర్థస్తబకము నని 4 భాగములుగా విభజింపఁబడినది. ప్రతి స్తబకము నను నంతర్భాగములు పెక్కులుగలవు. కవిత్వావశ్యకములగు పదసంఘటనము, భావకల్పనము, రససామగ్రి, వర్ణనావిధానము, శ్లేషాదివివిధాలంకార రచనాభ్యాసము, సాదృశ్యవస్తునిరూపణము, గద్యరచన, చిత్రకవిత్వపద్ధతి, సమస్యా

పూరణము మొదలగు ననేకలక్షణము లిందుఁ జెప్పఁబడినవి. బ్ర॥ శ్రీ గరిమెళ్ళ సోమయాజిశర్మగారు కోటిపల్లిలో ఈకవికల్పలతను గొంతభాగము సంపాదించి యాంధ్రీకరింప మొదలిడి స్వర్గతులు కాఁగాఁ దదసంపూర్ణగ్రంథమును దీసికొని పూర్ణమాతృకను సంపాదించి పైదీక్షితులుగారు పూర్తిచేసి లోకోపకారమొనర్చిరఁట. ఇందుఁ గవి నేర్చికొనవలసిన యనేకవిషయములుగలవు. మచ్చుచూడుఁడు.

స్థిరములు—శ్లో. స్థిరాణ్యాజౌ భట స్సాధ్వీ ధర్మాధర్మౌ సతాం మనః
అస్థిరములు—అస్థిరా గ్యాబలా దోలాపాంగ పవనచంచలాః
స్వామిప్రసాదేభకర్ణ స్వప్న మత్స్య కపిశ్రియః.
మందగాములు—మందగాని శనిశ్చాని వృషహంసగజస్త్రియః
శ్లో. రూఢయౌగికమిశ్రాఖ్యాః త్రిధా శబ్దాః ప్రకీర్తితాః
వ్యుత్పత్తివర్జితా రూఢాః శబ్దా ఆఖండలాదయః.
యోగో గుణేన క్రియయా సంబంధేన కృతోన్వయా
గుణాస్స్యు న్నీలపీతాదిర్నీలకంఠాదయస్తథా
సంఖ్యాఅపి గుణాఏవ వైశేషికమతే తతః
పంచేషుమస్త్రఖదశగ్రీవైకదశనాదయః
కవిరూఢిచ్యుతా శ్శబ్ద వపు ష్షట్పంధరాదయః.
శ్లేషస్తబకము- రూఢాదికుసుమము.

ఇట్టివానికన్నిఁటికి దీక్షితులుగారు వివరణమును, నవసరమగుతావులఁ బ్రతిపదార్థమును రచించిరి. 336 పుటలు. డెమ్మీ. దీనివెల రు 2-8-0. గోదావరి మండలములోని పోలవరములో ప్రకాశకులగు బ్ర॥ కల్లూరి వేంకటసుబ్రహ్మణ్య దీక్షితులుగారియొద్ద దొరకును.

ఆశ్చర్యచూడామణి.

శక్తిభద్రకవివిరచితసంస్కృతనాటకమునకు, విజయనగరము, నాట్యభారతీగ్రంథమాలికసంపాదకులగు బ్ర॥ మల్లాది విశ్వనాథకవిరాజుగారి తెనుఁగు-ఏడంకములు రామాయణకథ. ఇందలియితివృత్తము సీతాపహరణము మొదలు సీతాస్వీకృతిపర్యంతమును- శక్తిభద్రుఁడు 1100 సంవత్సరముల క్రిందటిదాక్షిణాత్యుఁడును శ్రీశంకరాచార్యశిష్యుఁడు నఁట. ఉన్మాదవాసవదత్తమను కావ్యమును గూడరచించినవాఁడఁట. ఈసంస్కృతనాటకముఁ గళాశాలలలోఁ బాఠ్యగ్రంథము

గానిర్ణయింపఁబడియున్నది. బాలమనోరమా సంపాదకులు దీనిని సంపాదించిరి. అంగీకరించిన యీవిశ్వనాథకవిగారు ప్రకృతమున నాంధ్రలోకమునఁ బ్రసిద్ధులై యుండి నాట్యభారతీ గ్రంథమాలికను నిలకొల్పినవారు. కావున వారింగూర్చి విస్తరించి వ్రాయ న్క్కఱ లేదు. ఉభయభాషా ప్రవీణులు, వీ రుచితగతి నాంగీకరించియున్నారనుట చాలును. ఈనాటకముపైవిపుల మగువిమర్శనమును విశ్వనాథశర్మగారు ముందుఁ బ్రకటించెద మని తెల్పుచున్నారు. "ఇందలిగుణము లెల్ల శక్తిభద్రకవివి దోషముల స్వామ్యము పూర్తిగ నాదే" యని తమయనౌద్ధత్యమును ప్రకటించుకొనిరి. వీ రిట్టిసంస్కృతనాటకములం బెక్కింటిం దెనిఁగించి యున్నారని వినుచున్నారము. అవి యన్నియుఁ గ్రమముగ నాట్యభారతీ గ్రంథమాలికలో నాంధ్రలోకము చూడఁగలుగు నుపాయము నాంధ్రభాషాభిమానులొనర్తురుగాక. శైలికై రెండుపద్యములు:—

శ్లో. ఏతేష్వర్ణవిభూషణం విటపినో మన్దాకినీరోధసో
దీనం పశ్యతి దేవభర్తరి మహీం నేతుం మయోన్మూలితాః
ఏషాంచుచ్యుతి రాజహంసమిథునం హేమామ్బుజాన్యేకతో
దృష్ట్వా పల్లవ జేకతః సకలికం మాద్యన్తి పుంస్కోకిలాః. 5-24

ఉ. నాకవిభూషణంబు లివి నందనవృక్షము లింద్రుఁడుండ మం
దాకినియొడ్డునుండి భుజదర్పమునం బెకలించి తెచ్చితిన్
ఈకడ నంచజంట మొగి హేమసరోజమరంద మానుఁ బుం
స్కోకిలముల్ చిగుళ్ల నవకోరకము ల్గొని చొక్కు నియ్యెడన్.

శ్లో. నయతి నయనే సావజ్ఞం మాం కరోతి కరావృతాం
శ్రుతి మసహనా శ్రోత్రాసక్తం వచో మయి జల్పతి
విలపతి పురో రామం బద్ధాఞ్జలౌ మయి తిష్ఠతి
ప్రతిదిన మహం జానే నాస్యాః ప్రసాదనసాధనమ్. 5-26

ఉ. నేఁ గన నన్నవజ్ఞఁ గను; నే శ్రుతిపేయముగా వచించినన్
దాఁ గరపల్లవంబులను దాచును వీనుల; నమ్రమూర్తినై
నేఁ గనుదోయి కట్టెదుట నిల్చినఁ దాఁ బలవించు రామునిన్
జాగు దినంబు లిట్టులుగఁ జానప్రసాదనసాధనం బెదో.

అచ్చు చక్కగాను క్రొత్తమార్గముగా నుండవలయు ననియుఁ బ్రయత్నించిరి గాని పుటలయందుగల సంకె లుండుట మీఁద నంకములు గాని

గ్రంథనామము గాని తెలియకుండ విమర్చుట విలక్షణముగాఁ గనఁబడుచున్నది.

దీని వెల రు 1—0—0.

శ్రీనాథకవి.

ఇది శ్రీనాథమహాకవి జీవితము-మా॥ శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు రచించినది. రాజమహేంద్రవరము ఆర్యపుస్తకాలయమువారు ప్రకటించినది. ఏడధ్యాయములు- వీరభద్రరావుగారు శ్రీనాథమహాకవిజీవితము ను, చరిత్రమును బహుపరిశ్రమ చేసి యిందుఁ జేర్చిరి. తగినంత ప్రమాణము లేనిదే యేవిషయమును వ్రాయలేదు. ఇతరులయప్రమాణవాక్యములకుఁ దగురీతిని యుక్తుల చూపియున్నారు. వీరు శ్రీనాథకవి నెట్టివానినిగా నెంచిరో యేవిధముగా నమ్మహాకవిచరిత్రమును వ్రాసిరో యాక్రింది పీఠికలోనివాక్యములను జదివినఁ దెలియఁగలదని వానింగొన్నింటి నిటఁ జూపుచున్నారము.

"వీరేశలింగముగారు ఏవిధమైన ఋజువుభారమును వహింపక గాలికబుర్లను పోగుచేసి యేనూఱు సంవత్సరములకుఁ బూర్వమున నున్నవానివర్తనము తాము ప్రత్యక్షమునఁ దమకన్నులతోఁ జూచినట్లుగా 'స్త్రీలోలుఁడై వయఃకాలమున విచ్చలవిడిగాఁ దిరిగి కాయమును ధననికాయమును చెడఁగొట్టుకొన్న మహాపాపి యని నిందించుటయే గాక యాతనికాలమునాటి యాంధ్రహిందూసంఘము జారత్వమును ప్రతిష్ఠావహమైనదిగను, శ్లాఘ్యమైనది గాను భావించునంతటిదౌర్భాగ్యస్థితియం దుండెనే యని యేమో దూషించి నిర్హేతుకముగా ద్వేషబుద్ధిని బూని దురభిమానపూరితము లైన యుక్తిరహితదూషణములచేఁ దమ యాంధ్రకవులచరిత్రము శ్రీనాథకవిజీవితమునంతయు గళంకపఱచియున్నారు—ఇదియెంత సంతాపకరమైనవిషయము. ఆశాపరుఁడై... తిరిగి దేహమును ధనమును జెడగొట్టుకొని... వృద్ధదశను... దిక్కులేక చచ్చినట్లుగా దేల్చినట్టి వారి వ్రాఁతనైపుణిని జూచినప్పుడు నాకుం గలిగిన పరితాపమునకు మేర లేకుండెను." అని-

ఇట్లు వ్రాసినవీరు శ్రీనాథమహాకవిచరిత్రము నెంతవఱకుఁ బరిశుద్ధముగా వ్రాసియున్నారో యొకరు చెప్పకుండఁ బ్రతిమనుజునకును దెలియవచ్చుట లేదా. అభిప్రాయభేదము లందందుండినంత దానలోపమేమి? చారిత్రకులు దీనినాదరబుద్ధితోఁ గ్రహించి విద్యార్థులు కలాశాలాదులలోఁ బఠనీయముగ నేర్పఱచి శ్రీనాథునికిఁ గల యపవాదములను బోఁగొట్టి సాధారణులలో శ్రీనాథునిపైఁ

గల పుణ్యక్షేత్రపురాణముల యవిశ్వాసమును బోఁద్రోలుదురుగాక ! ఇందు 282 పుటలు గలవు- డెమ్మీపుస్తకము. రాజమహేంద్రవరము ఆర్యపుస్తకాలయములో దొరకును.

శశిరేఖ.

డిటెక్టివునవల-ఆంధ్రప్రచారిణీగ్రంథమాల ౨౦ వ పుష్పము. బ్ర॥ శ్రీ నందివాడ కామేశ్వరరావుగారు రచించినది. మూఁడుఖండములు 186 పుటలు. ఇది స్వకపోలకల్పిత మగుసాహసకనవల- ఆంధ్రప్రచారిణీ గ్రంథనిలయము, పిఠాపురములో దొరకును. వెల రు 1-8-0.

నానారాజసందర్శనము.

బహురాజసంస్థానములకుఁ దాము చనినప్పుడు సందర్భానుసారముగ శతావధానులు తిరుపతి వేంకటేశ్వరకవులు రచించినది. రెండవముద్రణము. ఇందు, పూర్వార్థమున 11 విషయములు నుత్తరార్థమున 104 విషయములు గలవు. 226 పుటలు, 1187 పద్యములు. "ఇప్పటి ముద్రణమున మునుపటికన్న రెట్టింపు గ్రంథము పెరిఁగినది. కాని యిప్పుడేని యాయాప్రస్తావములయందలి పద్యములన్నియు సేకరింపఁబడినవని యనుకొనరాదు. మామా శ్రద్ధాలోపము వలన నెన్నియోపద్యము లంతరించిన" వని బ్ర॥ శ్రీ వేంకటశాస్త్రిగారు పీఠికలోన వ్రాసియున్నారు. వెల పోస్టేజీసహా రు 2-0-0-ఈస్టుగోదావరిజిల్లా కడియములో బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారియొద్దఁ గాని, కాకినాడ, దిగుమర్తివారి వీధిలో తిరుపతిశాస్త్రిగారికుమారులు దివాకర్ల వేంకటావధాని గారియొద్దఁగాని దొరకును. రెండుపద్యములు-

ఉ. కాలపుబల్మిచే నిగమగాథలు పూజ్యములయ్యెఁ బూజ్యమై
మూలనణంగె నాకలలు పూనిపఠించినవారిఁ బట్టవా
పాలఁ గలట్టినాగరకసంఘము గేలిసెయొనర్పఁ జొచ్చె నీ
గాలియు వానయుం బోలియుఁగాక భవత్కృపఁ గృష్ణశాస్త్రి. 332

ఉ. నన్నయతిక్కనాదులు సనాతనులుం దదనంతరంబు పె
ద్దన్నయు ముక్కుతిమ్మనయు నాపయి గొందఱు గన్నమాన్యతల్
విన్నవి కావె వారలు స్వదేశము భాషయు నేరికేనియుక్
మన్నన దెచ్చినం జెలఁగి మానరుఁ డాంధ్రమునందు భక్తియుక్. 349

యుద్ధకాండము.

శ్రీస్కాందమహాపురాణంబున శంకరసంహితయందలి శివరహస్యఖండంబునందు ద్వితీయభాగము. తృతీయచతుర్థాశ్వాసములు. కోమారి వేంకటాచలకవి ప్రణీతము. వరంగలు శైవప్రచారిణీగ్రంథమాలలో ౨౬ వ పుష్పము. సంపాదకులు శ్రీకోడిమేల రాజలింగారాధ్యులుగారు- దీని ప్రథమభాగమును గురించి పరిషత్పత్త్రిక యీసంవత్సరము రెండవసంచికలోఁ దెలుపఁబడినది. ఈయుద్ధకాండములో రాక్షసవీరాగ్రగణ్యు లయి బ్రహ్మాండముల నేలి దివిజబృందము నంతయు నాభోశనముఁ బట్టిన శూరపద్మసింహవక్త్రతారకాసురుల వృత్తాంతము గలదు. ఈద్వితీయభాగముతో యుద్ధకాండము సంపూర్ణమైనది.

దీని వెల రు 1—4—0.

ఉ. పాయనిమోహబుద్ధి సనపాయనిశారశిలీముఖోగ్రతా
పాయనివార్యధైర్య నగపాయనిమేషవిధంగ సుప్రతా
పాయనిశాస్త్రిశస్థితకృపాయనిలోపమవేగ భానుకో
పాయని యేడ్చు భీకవ్యాదుపాయనిరూఢినిఁ బొందలే కొగిన్.

మ. భువనవ్రాత మితం డజాండసహితంబున్ వేగభక్షింపనో
పువిలాసంబున నోర్వనాఁడితఁడు విస్ఫూర్జద్గతిం ద్రవ్వనే
రువగ్రాకిన్ దండముగాఁగఁ గేలఁగొని యారూఢిం దదాస్ఫాలనం
బునఁజిం జేయ సపారమైన నునిచెం బూర్వప్రకారంబునన్. 3 ఆ. 180

ఓం.

శ్రీవ్యాసేశ్వరాయనమః.

ద్రౌపదీస్వయంవరము.

శ్రీమదాంధ్ర వ్యాస భారతనవనీతమునుండి సంగ్రహీతము.

(కీ. శే. అకుండి వ్యాసమూర్తిశాస్త్రిగారు)

శా. పాంచాలిం గనుఁగోరికం జనుచు నా పాండుక్షమాభృత్సుతు
ల్పాంచత్ప్రాతుకు లాస్వయంవరమునం బక్వాన్నము ల్భక్షిగా
ల్మించం గైకొనవేగు విప్రులు నతు ల్కీర్తింప శ్రేష్ఠి సా
ధించు స్త్రీనమాజంబు ద్రోవది నొనాహో దివ్యాకృతు ల్మీ రనఁ. ౧
క. చని పాంచాలములం గని, రనఘుః బరాశరతనూజు నభ్యాగతు వం
దనము లొనర్చి కథాంత, మ్మున ననుమతిఁ జనిరి ద్రుపదభూవిభుపురముల్.
మ. కనుచుం జక్కనిలోఁటలు న్ననతటాగమ్ము ల్పురిం గుంభకా
రనిశాంతమ్మున వృత్తివేషముల విప్రశ్రేష్ఠుల న్బోలుచుం
డ నరుల్గానర యేరు వీరల యుదంతంబు న్మహీంభర్తయుం
దనయుం బార్థున కీయఁ గోర్కి మెపుమం దాల్పుం దదర్థం బిటుల్. 3
చ. వెర వొనరించె నీవగిది విల్లొకఁ డెక్కిడరాని దొండ్లకు
న్శరములు మింట యంత్రమును సాయకము ల్వరగించి దానియం
తరమున నేయులక్ష్యము నొనర్చి ధరాపతులార ! యాధను
ర్వర మిడి యెక్కు లక్ష్యవినిపాతి మదీయసుతావరుం డగున్. ౪
మ. అని చాటించినఁ బార్థివు ల్వివి వివాహాపేక్ష నేతెంచినం
గన నాయుత్సవ మేగుదెంచిరి మును ల్గర్ణుండు దుర్యోధనుం
డును దుశ్శాసనుఁడు న్వికర్ణుఁడు సహుండు న్ధార్తరాష్ట్రు ల్బలుం
డును గృష్ణుండును సైంధవుండు విరటుండు న్వచ్చి రుత్కంఠితుల్. ౫
క. దొరలేని ద్రుపదభూపతి, సిరి గాంచుచుఁ బాండుసుతులు క్షితిసురులందుం
చిరి ద్రౌపది రంగంబున, కరుదెంచె సమస్తభూషణాలంకృత యై. ౬
గీ. రోహితాశ్వుని దనిపెఁ బురోహితుండు
పరఁగ ధరణీసురుల స్వస్తివాచనములు

నిఖిలమంగళవాదిత్రనిస్వనంబు
నిలిపి గంభీరముగఁ బల్కె నృపసుతుండు. ౭

మ. వినుఁడో భూపతులార! నాపలికిన యీవి ల్లీశరప్పు ల్నభ
మ్మున లక్ష్యమ్మిది యేయ శీలము కులమ్ము న్రూపము న్గల్గ
ల్గిన భూపాలసుతుండు నాచెలియలిం గేల్వట్టు సత్య మ్మన
న్ననుజాధీశకుమారు లెల్లరును గృష్ణం జేరుచు న్వేడుకన్. ౮

గీ. వేగవచ్చి కోరి విల్లు సజ్యముసేయఁ, గడఁగి చాల డస్సి కనిరి లజ్జ
నివురుఁగప్పియున్న నిప్పుల పోలిక, నెఱుఁగరానివారి నెఱిఁగెఁ జక్రి. ౯

మ. తెలిపె న్రామునకు న్యుధిష్ఠిరుని వాతి న్జిష్ణు మాద్రేయ ద్విజ
న్ముల రాముం దలరి న్గనుంగొనుచుఁ గన్నుం జత్రివి ల్సజ్యముం
జలిపె న్బల్పులు గూర్చెఁ బాండవులు లక్ష్యమ్ము న్ధరాప్రాప్తముం
దలఁప న్ద్రోపది సూతుఁ గోర ననిన న్గర్ణుండు గాంచె న్రవిన్. ౧౦

— అర్జునుఁడు మత్స్యయంత్రము గొట్టుట —

సీ. విప్రమధ్యమునుండి విజయుఁ డుత్థితుఁ డయ్యె నింద్రధ్వజసమానునిలనిఁగాంచి
కొందఱు మోదము కొందఱు ఖేదము గనిరొండొరులతోడ ననిరి యిట్లు
జనపతుల్ పెట్టఁజాలని యీవిల్లు జన్నిగట్టు లెక్కిడఁజాలు నెట్టు
లపహాసపాత్రుల మవుదుము రాజుల కొందరైన వారింత ముడుఁగ మేలు
యత్న, మనఁ గొంద ఱనిరి రాజాపహాస్య
లమును ద్వేష్యులమునుగాము; హిమవదచల
ధీరుఁ డితఁడు కరికరాకారబాహుఁ
డోపు నీతని కబలుఁ డే ట్లుత్సహించు. ౧౧

మధ్యాక్కర:- ఇతఁడు మహోత్సాహయుతుఁడు పృథివీసురుల కశక్యంబు
క్షితి లేదు వాయుధక్షులును స్థిరనియములు బలాధికులు
జితులైరి నృపులు భార్గవుని చెనకి; ద్విజుఁడు ద్రావెఁ గడలి
హితులు లీఁదు సందఱు గూడి యితఁ డెక్కువెట్టు విల్లనుడు. ౧౨

చ. అన నగుఁగాక యట్లని రిలామరముఖ్యులు వారివల్కుల
న్వినుచు ధనుస్సమీపమున వృత్రవిరోధిసుతుండు నిల్చె న
ద్రి ననుకరించుచు న్వరదు దేవు హరు న్బ్రణమిల్లి కృష్ణుని
స్మనమున నిల్పి యవ్వు దనమానుఁడు సజ్యముచేసె న్రేల్మిడిన్. ౧౩

గీ. ఏను బాణములుం దొడిఁ జేయఁబడిన, ధరణిలక్ష్యము యంత్రమధ్యమ్మునుండి
వ్రాలె నేలను దివి భువిఁ బూలు గురిసె, వైరిజయి పార్థునాఁదలవాసవుండు.

మ. కని వాని స్ఫురితమంతు సంతసమునం గావింప సాహాయ్యము
న్గొనలం గూడి తలంచెఁ గృష్ణ విజయుం బుసింపలు వీక్షించి త్రి
తిని గొంచుం దెలిపూలదండ నగుచు న్దవేరిగాఁ జేరెఁ, దే
కొని కాంత న్భుజవీర్యవిన్నుతిఁ జనెం గుంతీసుతుం డింటికిన్. ౧౫

— రాజులు ద్రుపదుపైఁ గోపించుట —

మ. అపు డారాజు తనూజ బ్రాహ్మణుక కీయం గోరుచుండ న్ద్రుప
ద్నృపతి లక్ష్మిరి చూఁడారం గని నృపాలీకంబు రావించి, మా
న్యపదం బిచ్చి తృణీకరించి మనల న్బ్రాహ్మణం బిప్పు క
న్నె నొసర్పం దలఁచె న్ఫలం బిపుడెకీ న్జెండె న్నుపుష్టాగమున్. ౧౬

క. మనల నధిక్షేపించిన, జనపతి దుష్టాంతరంగుఁ జంపెదము వెసం
దనయునితోఁ దగఁ జీరఁడు, మనచే గారవముఁ జెంద మహిపతులారా!

సీ. పృథివీశుఁ డితండు; పిలిచి రాజుల నెల్ల నాదరమున మృష్టమన్న మొసఁగి
మనలఁ దలంపఁ డమర్త్యులఁబోలు నీ ధరణీవల్లభులలోఁ దగిన వానిఁ
గనఁ డాయె నొక్క యీ జనపతి యెట్లని, వరణపాత్రులుగారు ధరణీసురులు
వసుధేశులకు స్వయంవరము వైధము కన్నె, యిది యేనృపునివరియింపకున్న
నగ్గిఁ జేరఁ జేసి పోవుద మాత్మరాష్ట్రములకు నిపుడు చాపలమున నొసర్చె
నని యక్రియమిది నధియింపఁ దగదు, బ్రాహ్మణార్థమె మనసిరి ప్రాణములును.

సీ. ఈగతి గాకుండ నితరస్వయంవరముల కవజ్ఞాత్రాస మునపటాచుఁ
దాఁకిరి ద్రుపదవధముఁ గోరి యాయుధపాణులై ద్రుపదుఁడు వారిఁ గాంచి
సాధ్వసమున విప్రశరణార్థియయ్యె రోషవశులై మదసామజములపోల్కిఁ
దొరవచ్చు వారి సమర్థాని రర్జునభీమసేనులు వజ్రవిగ్రహులు
భీముఁ డొకచెట్టు చేతులఁ బెల్లగించి, దళవిరహితముగావించి దండిదండ
మువలెఁ గొనిదరినుండ నన్నృపబుద్ధిమెచ్చు, నన్నుపవిగని, కని మున్ను తాధయముల.

— శ్రీకృష్ణుఁడు పాండవుల నానవాలుపట్టి బలరామునకుఁ దెలుపుట —

చ. విలుఁగొనియుండ నర్జునుఁడు వీరుఁడు కృష్ణుఁడు వారి గాంచుచు
న్బలికె బలు న్మృగేంద్రవృషభప్రతిమానవిలాసగామి వి

ల్బలిమిని బూనఁ దాలమిఁ బార్థుఁ డితం డగుఁ జెట్టు లాగి రా
జుల నడఁపం గడంగు బలశౌరి మరుత్తనయాన్వయుం డౌ దగున్. ౨౦

చ. ఇతఁడు యుధిష్ఠిరుండు గమలేక్షణుఁ డశ్వితనూభవు ల్గవా
ప్రతిములు, వీర, లెంతు నిఁక, పాండవు లస్త్రయుజాతుపాలయ
ప్రతిభయదాహముక్తు లనువార్త వినంబడె నన్న, నన్నయుం
బితృభగినిం దనూజుల నవిప్లుతుల న్వని గాంచె మోదమున్. ౨౧

— బ్రాహ్మణులు యుద్ధసన్నద్ధు లగుట —

గీ. బ్రాహ్మణోత్తము లవుడు సాధ్వసవిహీనుఁ
మేము గెలిచెద మరుల సమిన్నిపుణుల
మని కమండలువులును గృష్ణాజినములు
విసర వస్త్రముఁ దసె కౌసమునఁగ విల్లు. ౨౨

ఉ. భూసురులార ప్రక్క నిలువుండు కనుంగొను డీరు శత్రుల
స్వోసర కేన యాఁగెదను వేలకొలంది శరమ్ముల, స్రుబా
వాసనమంత్రరాజి ననిలాహుతిఁ బోలె నటంచు నొల్లబా
కాసనమంది నిల్చె మరుదాత్మజుతో గిరిరాజు పోలికన్. ౨౩

క. కని కర్ణాదులఁ బార్థివులను నమకోన్ముఖుల గజములను బ్రతిగజరీ
తిని బెదరక డీకొని రర్జునుఁడు భీముండు భూభుజాలు స్థిరరీతుల్. ౨౪

గీ. తరుణములు బోరఁ గో...పాలులకును, వధము పాపము గాదని వాసవసుతుఁ
దరణిధనుజుఁడు భీము నద్రవతి శల్యుఁ, దవని సురలను దుర్యోధనాదు లెల్ల.

చ. ఎదిరిరి తీక్ష్ణబాణముల నేనిశిగ్ధని ఫల్గునుండు బ
ల్లుదరముల న్వడిం బఱపి ప్రచ్చనఁ జొచ్చి చెండెఁ దద్భుజా
మద మింతలేని దంచు నరు మార్గణము ల్గరలించి యార్పినం
జనులు ప్రశంసచేసి రది సైనికు లెల్లరు కర్ణుఁ డిల్లనన్. ౨౫

చ. అలరిటి మేదినీసురవరా! భవదీయభుజాబలంబుచే
నలయుని శస్త్రశాస్త్రజయమ్మున మూర్తిమదస్త్రవేదమో
బలరిపుఁడో జనార్దనుఁడో భార్గవరాముఁడో సవ్యసాచియో
తలఁతు మహీసురాకృతిని దాలిచి నన్నెదిరించెఁ బోరునన్. ౨౬

— భీమార్జునులు శల్యకర్ణుల నోడించుట —

మ. అనినం బార్థుఁడు సెప్పె నుత్తరము కర్ణా కానుసేఁ బార్థుఁడన్
ధనురామ్నాయము రాముఁడు న్హరి ననంతాదేవుఁడ న్శస్త్రవే

దనిరాఘాటబలుండ నిగ్గెలువ బద్ధశ్రద్ధుఁడ, స్నానమూ
నిన నేవీరుఁడ నంచు నింకు నిలుమూ నీరింతసేసేసియుఁ. ౨౯
గీ. అనిన బ్రాహ్మణు తేజ మత్యుగ్రతయని యెంచి పోరునోలంగెబలంబుడించు
శల్యభీములు మత్తకుంజరములవలెఁ, బాసిరి రొండొరు జానులఁ బిసికికొనుచు.
క. వెరుకకు నెమటికిఁ బ్రక్కలు, కురు నోంటొరు లాగి రాలఁగొట్టిన పగిది
ఘ్నసఘోషమడరెఁ దలముల, ననిలసుతుం డపుడు శల్యుహస్తయుగమునన్.
గీ. పట్టి మెగిది నేలఁ బడవేయు నగిరి భూ, మిపుడు లచ్చెరువడి దురుజులోనమి
పవనిపాలు రెల్ల నడఁగి వృకోదరుఁ, డట్టుఁగొనిరి వలికి రిట్లు కూడి. ౩౧
తరువోజ. మేలు పీరత్వరో మేత్రపీతుమల మేటులు తెలియుగ మేలగుమనకు
నాలమునం గర్జ వజ్రములు చంత వస్త్రం జెవం జోపువారయఁ గెలువఁ
గూలసేయు నెవండు క్రోధి ద్రకుటిఁగుంతి రెండవకొడుకు నకితరుండు
చాలింపఁ దగు విప్రపంథ్వృతి మాణి జన్నిగట్టుల నెప్డు సారె సేవలయు.
క. వసుదేవసుతుఁడు మాధవి, యసమపరాక్రమము గాంచి యరసి నిజపిత్రు
ష్వసరుఁ దనూజుల వారి, న్వేన నాఁపె నృపుల ధర్మవిజితమతి యగుచున్. ౩౩
క. విని కృష్ణుని ప్రియవాక్యము, చని రచ్చెరువడి నృపతులు స్వభవనములకున్
ద్విజని రంగము బ్రహ్మాత్తర, మనసిరి పాంచాలి విప్రు లిట్లు నుపుడున్.
క. దురుగృత్తిధరులు ధరణీ,సురు లలమికొనంగ భీమసుగ్రామసుతు
ల్కురనాథనందనా సహా, చరులై వచ్చిరి కులాలసదనమ్మునకున్. ౩౫

— వేళకుఁ గొడుకులు రామిఁ గుంతి చింతించుట —

సీ. అంతకు రాకున్న నాత్మజు ల్గడచిపో భిక్షము సమయము వారితల్లి
బహువిధానర్థము భావించి వగఁజెందె, హాతులైరొ ధృతరాష్ట్ర సుతులచేత
విజ్ఞాతులై దృఢవిద్వేషు లసురులు ఘోరకర్ములఁ మాయఁ గూల్చిరొక్కొ
యామహాత్ముఁడు వ్యాసునాకూతమును విపరీతమయ్యెనటంచు జాతమోహ
వృథ వగచుచుండ నపరాహ్ణవేళ జలధ
రావృతుండవు రవిభాతి నవనిదేవ
పరివృతుఁడు కుంభకారభవనముఁ జొచ్చె
వజ్రనుఁడు వాయుసుతుఁడు తో సరుగుదేర. ౩౬
గీ. ఆమహానుభావు లమిలహర్షమ్మున, నన్న! భిక్ష యనిరి యాజ్ఞసేని
నింటనుండి చూడ కీరందఱుభుజింపుఁ, డని మెఁగుంతిపిదపఁగని పదూటి. ౩౭

గీ. కృష్ణఁ గష్టము నాపలు కెట్టిలో యని, ధర్మశంకిత చేకొని ద్రౌపది శుభ
బుద్ధిపలెఁ బల్కె ధర్మజుఁ బుత్త్రి నీయు, నుజులభిక్షను ద్రుపదతనుజఁ దెలిపిన. ౩౮

గీ. ఏను నుదితముగాఁ గూడి యెల్లరు భువి
యింపుఁ డంటేఁ బరాకున నెట్లు నేఁడు
గాదు నాపలు కస్మృతము కౌరవాగ్ర
చెపుడ ధర్మము పాంచాలిఁ జెనక దెల్లు. ౩౯

తరువోజ. అని తల్లియుడిగిన;నవనిపుఁడింత, యాకసిమాకొను హర్షముఁ జేయ
ననిరె ధనంజయు, నస్థన నీ వుపార్జించితివి, ద్రుపదాధీశపుత్త్రి
ననలుఁ బ్రజ్వలితుని నాచరింపు జల, జాక్షి పాణి గ్రహింపు మరితిమి కార్య
యున నర్జునుఁ డనె నవనీశ! నన్ను, నన్యాయ్యవర్తనుం దనిపింప గన్న. ౪౦

మానినీవృత్తము. కా దిది ధర్మము కౌరవనందన కావలె నాదిని గేస్తుఁడ నీ
వాధృతి మారుతి యూపయి నేను యమాగ్ధాత యంటట యెల్లరము
న్నీ దయఁ గోరెద మేయది ధర్మము నిశ్చితముం బొనరింపుము క
న్యామనకు న్నితమారయ నెయ్యది యానతియి మ్మఖిలార్థనిధీ! ౪౧

క. విని యర్జునునస్నేహావ, చన మెల్లరు ద్రుపదపుత్త్రి నప్రణయకటా
క్షనిరీక్షణ విశదీకృత, మనసిజహాంఢిత్యఁ గనిరి మన్మథువాఞ్ఛ. ౪౨

గీ. బ్రహ్మ నిర్మించెఁ బంచాలరాజదుహితఁ, గన్నుదృష్టి హరానమకాంతిరూప
ధర్మసుతుఁడు తదింగితధర్మవేది, తలఁచె ద్వైపాయనోక్త మంతయు మనీషి.

క. మన కందఱ కా లవ్వ నీ, మనుజాధిపదుహిత యనిన మాన్యుఁడు భేద
మ్మునకు భయమ్మున సోదరు,లను ధర్మజుఁ దతనికలుకుల న్వదితమ్మెల్. ౪౪

గీ. అన్నమాట లరసి యాయర్థమె తలంచ, నింపుఁ జెందుచుండఁ గృష్ణుఁ డేగు
దెంచె రాముతోడ గాంచె ఘనుసజాత, శస్త్రుఁ జుట్టు నున్న జ్వలననిభుల.

గీ. ఎదుర నని ధర్మజాంఘ్రులఁ దెరఁగి యేనుఁ
గృష్ణుఁడ నని బలుండు ను నిట్లు నేనె
హర్షమున వారిఁ బాండవు లాదరించి
రత్త యుడుగులకును మ్రొక్కి రాయదువులు. ౪౬

గీ. అడిగి కుశలముఁ గృష్ణుఁ బాండవాగ్రజాగ్ర
జుండు వారు వచ్చె, వాసుదేవుండ యుండు

నెఱిఁగితివి గూఢుల న్మము నెల్ల నెట్టు
లనిన నగి వసుదేవజుఁ డతనిఁ బల్కె. ౪౭

గీ. మృగమదము పట్టఁ బెట్టిన నెఱుఁగరాదె
కలరు పరు లెవ్వ రీపరాక్రమముసేయఁ
బాండవులుగాక మీ కగ్నిభయము తలఁగ
నెలమి దొర మంత్రియు నభీష్టహితు లైరి. ౪౮

గీ. మీ కగును మేలు గూఢము మీ రెసంగుఁ
జెరియువహ్నులపోలిక నెఱుఁగకుండు
రవని పాలురు మిమ్ము మేమెరిగెద మని
నెలవుగాని చని సవ్యయుశ్రీబలుఁడును. ౪౯

క. వెనుక ధృష్టద్యుమ్నుఁడు, చని భీమార్జునులు చనెడుగమయమ్మున నె
వ్వనికిం గనరాక గులా, లని కేతనమందు డాఁగి దగ్గఱఁజొచ్చెన్. ౫౦

క. నంజ న్భీమార్జునయమ, లాంజన్యమునం జరించి యన్నము భైక్షం
బాజలి ఘటించి యున్నకు, నంజలి నివేదించునదనున ద్రుపదసుతన్. ౫౧

మ. పలికె న్గుంతి యొసంగు మన్నము బలి న్భూతంబు విప్రార్థిక
న్యల కన్నార్థుల కున్నయన్నమున సామోదంబ్ర పెట్టందగు
న్బలవన్నారి వృకోదరుఁ డితనికిఁ బాఁబా ల్లలువ్వ రే నీవు త
న్వలర న్భిక్షఁ దగు న్నలంగి యిడుమన్నా! యన్న మోదమ్మునన్. ౫౨

క. ఆరాజపుత్త్రి మే లగు, నారామసుభాషితమ్ము లాలించి విశం
కారహితయై యొసంగఁగ, నారీతి న్దినిరి రండ లాయన్నమ్మున్. ౫౩

గీ. పృథివిఁ బఱచెఁ గుశల మాద్రిపిన్నకొమరుఁ, డత్తఱిఁ బల్లిరి పఱచినిజాజినములు
దక్షిణాభిముఖంబుగ దలలు కుంతి, యెదుట వారికిఁ గాళుల నొదిఁగికృష్ణ.

క. పన్నుండెఁ బాండవులతోఁ, డన్నేలఁ బదోపధానిదంబునఁ గుశలం
బెన్నదు మదినే నలమట, నన్నరపుంగవులఁ గాంచ దవమానమునన్. ౫౫

సీ. అబిరుదులు పల్కి రందు దడమ్ముల యద్భుతకథలు, దివ్యాస్త్రములయు
రథకరిఖడ్గశరశ్వథములవార్త లవి యున్ని విని ద్రుపదాత్మజుండు
నరపతి కెఱిఁగింప నరిగెను ద్వర రాజు వగచెఁ బాండవులుగ వారివగవఁ
జాలక యడిగె ధృష్టద్యుమ్నునిమహాత్ముఁ డెం దేగె నాకన్న నెవఁడుగానియె

హీనకులు వైశ్య శూద్రులే నవయుదు గద
యుండ నే సత్త్రిపడుసుకా లోలికి దండ
పడరె; కౌననే నృపతి యుగ్రవర్ణుఁడేని
యలఁతి మొకమకా లిడఁడె నాఁతలతనూజ! ౫౭

— ధృష్టద్యుమ్నుఁడు జేతలవృత్తాంత మెఱిఁగివచ్చి తండ్రికిఁ దెలుపుట —

క. నరవృషుఁ డగ్రపార్థునిచేఁ, బణితోఁ సుతను గాంచి పరితుష్టుఁడవై
పరితాప మందకుండుమనె, కురువృషభులు పాండుసుతులకు స్నేహంబే. ౫౮

క. అని యిట్లడిగిన తండ్రికి, జననాథాత్మజుఁడు పల్కె సంతోసమున
స్తనుపెన్ను పట్టి గెలిచెగా, ట్టినతరుణుఁడు విప్రసుతుఁడు కీలిం జనిరెచ్. ౫౯

సీ. అతనియుత్తరీయముకృష్ణమృగకృత్తి గైకొని పెన్నానఁ గలని గలని
వలెఁ గృష్ణ పెనుఁజెట్టుఁబట్టి రాజులఁ గొట్టినాతఁడు నతఁడు చంద్రాస్త్రులట్టు
మెలుఁగుచు నగరము వెలికులాలగృహంబుఁ జెందిరి కూర్చుండ శిఖిశిఖవలె
నందు వారల తల్లి యనుకొందు నట్టిరె దరిని గూర్చున్నముగ్గురు స్త్రీలు
లా యిరువురు శ్రీ రాముపాదములకుఁ, గృష్ణ మ్రొక్కు మనిరి కొలనందె
యున్నకన్నెఁ జేకొని సన్నుతు లెచ్చిన, భిక్ష యందఱకును పెట్టెఁ గృష్ణ.

క. తినిరొం డానను దర్భా, జినరత్నాస్తృతధరిత్రిఁ జెంది పరుండం
గను వారికాళ్లకడ నుం, డెను కృష్ణ సమయమమోదనినదులు వారల్.

గీ. ఆచరించిరి మాట లాడిరి ద్విజులకు, సర్వశూద్రులకును నలవడనివి
నిశ్చితంబు వారు నృపవరేణ్యులు మన, యానపండెఁ బార్థులభయులంద్రు.

గీ. సజ్యమొనరించె విల్లు లక్ష్య మ్మదేసె, నాతఁ డనోన్యభావముపట్టి వరయ
వారు గూఢవిహారులు పాండుసుతులు, నిక్కువమ్మనఁబొంగియా నృపతిమౌళి.

— ద్రుపదుఁపురోహితుఁడు వరు కులము దెలియవచ్చుట —

చ. అనిపెఁ బురోధ మిమ్ముఁ దెలియన్వలెఁ బాండుతనూజ లౌదురో
యనుచుఁ బురోహితుండు గోనియాడి యనె న్రుపదుఁడు లక్ష్యభే
దనుఁ గని చెందె మోద మదిఁతమ్ము కులక్రమ మానతిండు శ
త్రునిచయమ స్తవాఁ బడనిధూలిము తన్పుఁడు నన్ను మానృపుల్. ౬౩

గీ. పాండురాజు ద్రుపదపార్థివునకుఁ బ్రియ, సఖుఁడు లతన్సుతుండు సవ్యసాచి
తనకునల్లుఁడగనదలఁచు మా దొరయన, ననఁ బూజతుద్విజునని మెరాజు.

సీ. తావులు వెదచల్లు పూవు లన్నియుఁ బుచ్చి కచముల జడముడిగా నొనర్చి
కట్టిన వెలిపట్టుపుట్టంబు సడలించి కర మొప్పఁ బ్రేత చెంగావి గట్టి
చందనమృగనాభిచర్చలు వోఁ జేసి మృదులనిర్మలభూతి మేన నలఁది
ధవళముక్తామయతాటంకములు పుచ్చి ప్రవిమలస్ఫటికము ల్చెవులఁ బూని
తొడవు లూడిచి రుద్రాక్షతొడవు పెట్టి, వరతపస్వినిరమ్యభావంబుతోడ
నితరు లెవ్వరుఁ దా నని యెఱుఁగకుండ, నంబుజానన యన్నగరంబు వెడలి.

వ. వేత్రవతీతీరంబున నత్యంతవిస్తారోదారం బగు కమలాకరస్కంధావారంబు దరియం జొచ్చి పేరోలగంబున సింహాసనాసీనుండును సేవాగతానేకభూవల్లభకిరీటరత్నదీపికానీరాజితపాదారవిందుండును జామరగ్రాహిణీకరచామీకరచామరసంచలనచలితకుంతలుండును నై యొప్పారు నప్పృథ్వీవల్లభు నల్లనఁ జేరం జని. ౬౯

క. అగణితవిలాసుఁ డగునా, జగతీపతిమూర్తి మానసంబును జూపుం
దగులఁగ వసంతరాజ్యం, బగుఁగాక యటంచు భూతి యల్లన నొసఁగెన్.

గీ. భూతి యిచ్చునపుడు భూపాలనందను, కరసరోరుహమునఁ గరము గదియ
నెఱుకు లాడ నేసె నెఱుఁగు బాణంబులు, క్రొత్తబత్తురాలిఁ గుసుమశరుఁడు.

క. చెలువ యిటు పుష్పపాయక, దళితహృదయ యన్యోఁ దనవిదగ్ధతకతనం
బులకలుఁ జెమరుం గంపము, వెలయఁగ నీదయ్యె నపుడు వెంపెసలారన్.

వ. అవ్విభుం డాభూతిఁ బుచ్చుకొని సముచితాసీనం గావించి యెచ్చటినుండి వచ్చితని యడిగిన నది క్రమ్మఱ దీవించి. ౭౦

క. ఏను బహుదేశచారిణి, నీనిఖిలవసుఁ దెలియ నాకు నిష్టం బగుటన్
శ్రీనిధి నిను దర్శింపం, గా నరుదెంచితి ననినను గౌతుక మొసఁగన్. ౭౧

క. అనవుడు నాదరమున నా, జననాయకచంద్రుఁ డుచితసత్కారము లిం
పొనర నిడి పీడుకొల్పిన, మనసిజదందహ్యమానమానస యగుచున్. ౭౨

వ. చనుదెంచునప్పుడు దనయంతరంగంబున. ౭౩

ఉ. ఈనరపాలు రీమహిమ యీయవికారత యీవిలాస మీ
రాసిరి యీయుదారత ధరావరు లెవ్వరియందుఁ గల్గునే
యేసుకృతంబు చేసినమృగేక్షణ కబ్బునో భూతలంబుపై
నీసౌభాగ్యుండు నాథుఁడుగ నింపులఁ దేలెడు నిత్యధన్యతన్. ౭౪

వ. అని యభినందించి మొక్కలపటోపాయంబుఁ జింతించి హంసావళి నవ్యకు నలినమీఁద నరుదిపుట్టునట్లుగాఁ బలికి మాయోపాయంబున నివ్విభుని సేవ

వరియించెద రాత్రి లగ్నం బగుట నా కవ్విధంబు సిద్ధించు నని నిశ్చయించి యబ్బాలికపాలికిం జని యేకతంబున ని ట్లనియె. ౮౫

క. కమలాక్షి భవన్మానస, కమలాకరమిత్త్రుఁ డైన కమలాకరభూ
రమణుండు గాఁడు దన్నా, మము వాఁ డితండు రాజనూర్తి మరయఁగ. ౮౬

గీ. వికృతవేషి మఱియు వృద్ధు క్రూరాత్ముండు, పాపకర్ముఁ డధికచాపలుండు
కుఱుచ తెవులుగొంటుపలికగడ్డమువాఁడు, గదలఁ డేమి చెప్పఁ గమలవదన.

క. కడవతల గొగ్గిపండ్లును, మిడిగుడ్లులుఁ బల్లపల్లవిలాసంబులు దే
గడ చెవులు గూనిమూఁపులు, బడఁగ బకుగు వానిఁ జెప్పఁ బని లేదు చెలీ.

శా. చెల్లంబో నిను వీని కిఁ దలఁచె లక్ష్మీహాని కోర్వంగ లే
కుల్లం బన్నరనాథచంద్రునకు రాదో కాక నీ యట్టియు
త్ఫుల్లాంభోరుహనేత్రకు న్మగఁడె యీదుర్భావుఁ డేమందునో
తల్లీ యాతనిఁ జూచి గుండె పగిలెం దయ్యంబొ యస్నీతిచేఁ. ౮౯

క. తగుమగనికి నీ నుచితము, దగుఁ దగఁ దనుమాత్రమైనఁ దగు నొసఁగంగా
మగక్రోఁతి యైనఁ బోఁడవగుఁ, దగునే తగుకన్య నొసఁగ ధరణీశువకుఁ.

క. గారా మైనతనూభవ, నూరక యాచెనుగుముదుక కొసఁగెద నని యీ
యూరెల్లను వెలఁ బొందెను, నీ రాజున కేల బుద్ధి యిటు లయ్యెనొకో.

గీ. ఏమి చేయుదాన నెక్కడఁ జొత్తు నే, నితనిఁ బొందునిన్ను నెట్లు చూతు
ననుచు మాయజంతె యస్రులు నించిన, నమ్మి సామ్యవోయె నళినవదన. ౯౨

వ. ఇట్లు మూర్ఛ మునింగి హంసావళి యబ్జముఖి తన్నుఁ దెలుపఁ దెలిసి యి ట్లనియె. ౯౩

ఉ. కామిని యట్టిరూపుఁ బొడగాంచినఁ బ్రాణము విడ్తు నవు నా
కా మగఁ డేల యట్టి వికృతాకృతి కిచ్చెడు తండ్రి యేల నీ
వేమియు నైన రాత్రి నను నిచ్చటు వాపి మదీయవేషముఁ
శ్రీ మెయిఁ దాల్చి యాతని వరింపఁగదే యని యడ్డి వేఁడినఁ. ౯౪

క. తనతలఁచినట్ల యగుటకు, నను మోదముఁ బొంది ప్రమద మానసపద్మం
బునఁ దోఁపఁగ నేటికి నిటు, నను వేఁడఁగ నీదుపను పొనర్చెదఁ జెలియా.

క. కూరిమి చెలికిం దానొక, పోరామికిఁ గానిబోటి బోటియె నిను నీ
వారికిఁ దప్పించి తగ, స్త్రీరూపముఁ దాల్చి యాతని వరింతు ధృతిఁ. ౯౬

క. అనుటయును మాయ దెలియక, యనుకూలతగాఁ దలంచి హంసావళి చ
య్యనఁ దనచీరలుఁ దొడవులుఁ, దన నెలవును దాని కిచ్చి తద్దయు భీతిఁ.

వ. నన్ను స్వప్నదశ దాఁ జెదరుటయు సంధ్యాసమయానంతరంబ యంధకారం
బున నమ్ముత్పలగంధి ముఖంబు వెలిఁగింప గాని చని యొక్క పూఁదోఁటలో
పల నత్యంతవిస్తారంబై తనరు చూతవృక్షానికోటరంబున నునిచి వేగుజా
మునన్వాచాకమలాకరు వంచించి నీపాలికిం జనుదెంచిన వెలవకుండు మని
యూఱడించె. ౯౮

సీ. ....యక్షకాలంకృతం బైన సముదీర్ణభద్రగజంబు నెక్కి
కుంజరా. ోళిశాఘోటకాహదు లై ప్రాణమిత్రులు తన్ను బలసి కొలువఁ
జారకనికురుంబపరిసరవంబులు కర్ణామృతంబు లై కరము మెఱయ
ముందట నెలకొన్న సందడిఁ దొలఁగించు నురువేత్రహస్తులయులిడి చెలఁగఁ
జారుకరదీపికాసహస్రములు వెలుఁగఁ
బెండ్లిశృంగారమునఁ జాలఁ బెంపు నొంది
యఖిలకమలాకరుఁడు కమలాకరుండు
రమణ నిట్టాఁగ విదిశాపురంబు సొచ్చె. ౯౯

వ. అయ్యవసరంబున. ౧౦౦

క. మదగజఘోటకములతో, మృదుపాఠకరవము చెలఁగ మే నలరంగా
నెదురుకొనియెఁ దనయుల్లుని, విదిశాపురనాయకుండు విభవం బెసఁగన్.

వ. ఇ ట్లెదురుకొని తోడ్కొని చని దైవయోగంబున హంసావళీభావంబు గలిగి
నా దని యెఱుఁగరాని కమలమంజరిని మహావైభవంబున వివాహంబు
గావించుటయు నాఁడు విశేషశుభదినం బగుట నశోకకళికతోడ నయ్యం
దువదనం దోడ్కొని కరదీపికాసహస్రంబులు ప్రజ్వరిల్లం గమలాకరుండు
శిబిరంబున కరుగునప్పుడు కుంజరంబుమీఁద నన్నరేంద్రకుంజరు వెనుక
నున్న కృతకహంసావళి తానురాజనందన నునిచివచ్చిన శాల్మలీపాదపంబుఁ
గనుఁగొని యుత్తరుణి తా నత్తరువు దహింపనుపాయం బూహించి యొడలికి
వడంకు దెచ్చుకొని పతిం గౌఁగిలించిన. ౧౦౨

క. వలఁగి కనుంగొని ధరణీతలవిభుఁ డిది యేమి యనినఁ దాఁ బలుకక క
న్నులు మోడ్చియుండెఁ బలుమఱుఁ, దెలుపఁగ నొకకొంతవడికిఁ దెలిసినభంగిన్

వ. కన్ను లోడించుక దెఱచి యీ రెలుంగున పతినికి వినవచ్చునట్లుగా నిట్లనియె.

మ. అలభూజంబుననుండి దైత్యపతి యత్యాభీలభంగిన్ దృగం
చలముల్ విస్ఫులవిల్లి గొల్చ ననుఁ దా జంకించినన్ భీతినై

నులుకం గన్నులు మోడ్చి ధ్యానతనుతి నై యున్నంత నావ్రేల ను
జ్జ్వలవిస్ఫూర్తిం దోంచి యుల్లసిలు వాత్సల్యంబు దీపింపంగన్. ౧౦౯

ఉ. ఇక్షుజ మగ్ని దేవుసకు నిక్కప దూతలచేతం గ్రుంగు నీ
రక్షణం గ్రుంగకున్న బిడి రాసుతుతో మననిను నిన్ను నీ
వెక్షుకుంభీతిన్నిం గలంగ నేటికి నీపతితోడ నింతయున్
బ్రక్షగ చెప్పు మా చరిగ నోంకుచు బాయం దోమంగ నంతటన్. ౧౧౦

క. నావుసు నే సద్విధమునను, నేనే చేయింతు నీవు వెఱవకు మని దం
తావళము నిలుపంబంచి మ, హీంద్రుం డయ్యింతి వ్రేల నిడుకొని కడకన్.

క. భటకోటిం జూచి రూ కీ, విటపిని దహియింపుం డనిన వెసం గాష్ఠము లొ
క్కట మొదల నొంటి యుం కు, గ్గముగ పలుదెసల నగ్గి దరికొల్పి రొగిన్.

సీ. అంతకముంద యుత్తుంగకోటకంబున నురగభయంబుచే నుండ నోడి
హంసావళి తొలంగి యక్కోట యంగొక్కకో శాక పాదరింటిలోన నుండి
యున్నహీజము గాల వదరు పెన్మంటలం బగలింటిగతి దీప్తి పరంగుటయును
బహుశతకరదీపపంక్తులు వెలుంగొంద ధ్వజగజంబుపైం బ్రజ్వరిల్లం
గమలమంజరి వ్రేల దగ్గతి వసింప, నతిమనోహరమూర్తిం గెం పందియున్న
చెలువుంగమలాకరునిగన్నులలరంజూచి, యచ్చెరువురాగశోకములాత్మంబనర.

క. రాదిలుక మున్ను వ్రాసిన, యాదిత్రము గజము విూండి కరుడెంచిన యు
ల్లె చూపులకుం దువ యుగు, నా చెలువుని చెలువ మాత్మ నలరింపంగన్.

శా. ఈరా జాతకరాజు చెప్పినతం డా నీచెల్వ చెల్వంబుం గ
న్నారం గన్గొని కాముబారిం బడి మూండు ల్వన్ని వన్యాపి నే
ర్పారంగా వరియించె నన్నిభకి నాహారంబు గావించెం దెం
పార న్నాకొలుకు కుజంబు నిటు నేయుం బంచెం బాపాత్ముడై. ౧౧౧

సీ. ఈవరు మదిం గోరి యుచటి కేతెంచిన నిదలోన వనమూంద పేల పుట్టి
వరునియున్నడకు జవ్వనిం బంపం దగ దన కేల పంపితి దీని నితనికడకు
నితని నిందించిన నిట్టివాండు నృపాలుండే యనుబుద్ధి నాకేలపుట్టె
హీనభావునకు నన్నీండని రొట్టంగియు నాతం డి మది నేల నమ్మనైతి
నిట్టిపాతకిం జెలిం జేసినట్టి బ్రహ్మ
యన్నివిధములం దెలియంగ నేలయిచ్చు
నన్నియును నేల యతండు ప్రాణేశ్వరుండుగ
నోము నే నోమంగాక తొల్యాముసందు. ౧౧౨

కం. ఈయింతి తలఁచినట్లుగ, నీయగ్నిం గాలనైతి నీభూజముతోఁ
గాయజువహ్నుల నిచ్చలు, నేయనువునఁ గాలుదాన నింకిటవిధియా. ౧౧౩

వ. అనుచుఁ గన్నీరు వెల్లిగొన నన్నీరజనయన బహుప్రకారంబులం బలవించు
చుండె నంత నప్పుహారమకోమహాంబు హుతాశనుని కళనంబు చేసినదాన
సంతుష్టహృదయ యైన యయ్యింతితో శిబిరంబున కరిగియున్నంత. ౧౧౪

కం. కమలాకరునై దైవక్ప, తమునం బ్రబలజ్వరంబు దనుకొందుటఁ గ్ర
వ్రీమహాంసావళి తవచి, త్తమునం జింతింపఁ దొడఁగెఁ దద్దయు భీతిన్ ౧౧౫

గీ. శిరమునందుహాంసావళి కరము వెట్టి,జ్వర మతిత్వరగతి మాను జనుల కనుచు
విన్న వాఁడిప్లునన్ను బిద్విధము చేయఁ,బనిచిబోం త్రై వననుమానవపుబిభుఁను.

కం. నాచెలి యశోకకలికయు, నా చేసిన చేఁత తెలుఁగు నరపతి యనుగన్
వే చెప్పనేని నక్కట, యేచంద మొనర్చుదాన నేనిటమీఁదన్. ౧౧౭

వ. అని చింతించి యనంతరంబ నెయ్యిత్తెలుంగు గాంచి శూన్యలింగంబున భాగ
రక్తాభిషేకంబును దన్నాంనపూజనంబును నరబలియు నొనర్చిన జ్వరశాంతి
యగునఁట మున్నొక జోగి నీచే వింటి నని యశోకకళికతో నరబలి ప్రకారం
బు చెప్పక తక్కినవిధంబు చెప్పి శివలింగస్థానంబునకుం దోకొని చని యే
మాటించి వధియించి యీ కూఁకద నిర్వహించెద నని నిశ్చయించి యప్పొ
లంతితోడం జెప్పవలయు వార్తలు చెప్పి ప్రతీహారపాలాధ్యక్షుం డగు వృద్ధ
రావించి. ౧౧౮

సీ. వసుమతీశ్వరునకు జ్వరము మానంగ రక్షావిధికృత్యముల్ సలుపవలయు
నర్ధరాత్రమునప్పు డాఁడువారెవ్వరు వెడలివచ్చిన నడ్డుపడకుఁ డనుచుఁ
జెప్పి పోవఁగఁబంచి చెలియును దానును భాగపూజాద్రవ్యచయముఁగొనుచు
నసిహస్త యై శూన్యహరగృహమ్మునకేగి యజరక్తమజ్జనం బాచరించి
యయ్యతివ శంభుపూజ సేయఁగఁబంచి,తత్పరతఁబూజ మొనరించుదానిఁ జేరి
తద్గళము వ్రేయుటయు హేతిధార దప్పి, దైవవశమున నష్టంబు దాఁకుటయును.

వ. అశోకకళికయు వెగ్గలి యగ్గలంపు హాహారవంబు లెసంగ గుడి వెడలి కలి
వందోడంగిన. ౧౨౦

కం. తలయును జీరయు వీడఁగ, బలుబూరతను బోలె వాలఁ బడి చనుదేరం
గలఁకుచు నశోకకళికయు, నలఁ గత్తి విహాద మడర ని ట్లనిపలికెన్. ౧౨౧

గీ. పాడుగుడిలోనిభూతము గూడముట్టి, వెన్న డింపఁగఁ దొడఁగె నోయన్నలార
కంటి కేయుచు మొఱవెట్టఁగాఁ దొడంగ, నయ్యెలుంగు విని తలవరు లక్షగించి.

వ. వస్త్రాభరణయు నాలంబకేశభారయు నాభీలకరవాలహస్తయు నై దాని
వెంటం బఱతేర వారలు గనుంగొని భూతం బనుచుం బాఱిన పలుతునియ
లు గావించిన. ౧౨౩

గీ. అత్యుశోకకలిత యుత్తనిస్సత్త్వ యై, యంతిపురము సాధ్వి యంతలోన
శంభుపూజకతన జ్వరముక్తుఁ డై యున్న, మనుజవిభునిఁ జేరి వివశ యగుచు.

వ. కమలమంజరి చేసిన కపటకృత్యం బెఱింగించిన నరపతి వెఱఁగుపడి హంసా
వళివలని బలవంతం బైన వలవంత నొందుచు నాక్షణంబున మంత్రుల రా
వించిన నందఱుం జింతాక్రాంతు లై యున్నసమయంబున భీమభటుండు
జ్యోతిశ్శాస్త్రపారగుం డైన వసంతకు నాలోకించి ప్రశ్నం బడిగిన. ౧౨౪

గీ. అవలనిహారిఁ బడకు హంసావళీకన్య, సేమమున నరేంద్రుఁ జేరు ననిన
మదిఁ దలంకు మాలి మాళవాధిపునకు, వార్తఁ జెప్పెఁ దగినవారిఁ బనిచి.

వ. భీమభటుండు దిగ్గన లేచి మనసేర్పువిధంబున మాళవేంద్రకన్య నరయుం
తము రం డని చెలులం దోడుకొని యత్యంతసంభ్రమంబునం జని. ౧౨౫

మ. సరసానందనశస్త్రశాగమకరీశాకృష్టకందార భా
స్వరనానారసభావసంస్తవన భోజక్ష్మాప విద్యానిరం
తరగోష్ఠీజగదేకమల్ల బహుశాస్త్రగ్రంథసిద్ధాంతవి
స్తరవిజ్ఞానకవిత్వతత్త్వకలనా సర్వజ్ఞసోమేశ్వరా. ౧౨౬

క. వీణావాదనచలదలి, వేణీవేణీప్రసూనవిహారస్తభుజ
శ్రేణీగానాకర్ణన, ఘూర్ణీకృతనేత్ర హారితగోత్రపవిత్రా. ౧౨౭

లయగ్రాహి.

చంద్రరుచిరాననమహేంద్రబహుభోగభుజగేంద్ర మృదుభాషణదినేంద్రసమతే
జాహంద్రశుభలక్షణధనేంద్రధనవైభవమృగేంద్రపటువిక్రమగిరీంద్రనిభధైర్యా
మంద్రజయఘోషగాఢగేంద్రజవవాహన శచీంద్రఘనదానమనుజేంద్రహితకృ
త్యా, సుంద్రమతిజృంభణరతీంద్రలలితాంగరగజేంద్రబలబంధురకవీంద్రనుతకీర్తి

గద్యము—ఇది శ్రీమద్వెన్నెలకంటి సూరనామాత్యపుత్ర హారితసగోత్ర పవి
త్ర సుకవిజనమైత్రీవిధేయ అన్నయనామధేయప్రణీతం బైన షోడశకుమార
చరిత్రంబునందు సప్తమాశ్వాసము.

శ్రీరస్తు.

షోడశకుమారచరిత్రము.

—। అష్టమాశ్వాసము ।—

క. శ్రీభాసమానసానా, వైభవ జయలాభ.........సనితాంత
స్వభా...తసారభ, శోభితపాండిత్య యన్నసూరామాత్యా. ౧

వ...............మంబులు గడపి విరహతాపోపశమనార్థంబు మహీపాలవా
ఘుండు శీతలచ్ఛాయ నొక్కరుండును నాసీనుండై యుండి యశోకకలిక నచ్చ
టికిం బిలువంబంచి సమీపంబున నునిచికొని హంసావళి యేమయ్యె...౨

క. భూనాథ కమలమంజరి, తో నాఁడటు నేను నరిగి తుదముట్టంగా
మానుగ నవ్విధ మంతయు, నే నెఱుఁగుదు విన్నవింతు నేర్పడ నెఱుఁగన్. ౩

వ. సకలలోకాభిరామం బగునారామారత్నం బొక్కనాఁడు నర్తనాగారంబున
కరిగి తదీయకుడ్యభాగంబునందు- ౪

చ. నరవరముఖ్య నీదయిన నవ్యమనోహరమైనరూపు చి
త్తరువున వ్రాసి యున్నఁ గని తద్దయు వేడ్కలు నివ్వటిల్లఁగా
నరులున వెప్పవెట్టక చలాకృతిగుం............నేపుదానుజ
త్తరువునఁబోలె నుండి వనితామణి రాగపయోధిమగ్నయై. ౫

వ. అప్పుడు— ౬

సీ. సుదతి యారూపంబు చూచినయట్లైన లీలమై ఱెప్పలు వ్రాలవైచు
భామ యారూపంబు పలికినయట్లైన వేడుక మాటలు వినఁగఁగోరు
నింతి యారూపు దన్నేలయించినట్లైన నర్థిఁ జేరఁగఁ జన నప్పళించుఁ
గాంత యారూపంబు గదిసినయట్లైన నాలింగనముసేయ నాససేయు
నివ్విధమునఁ జిత్తమెంతయుఁ దగిలినఁ, దన్ను మఱచియుండె ధవళనయన
లలితచిత్రమగుటఁ దెలిసియుఁ దెలియక, మరుఁడు దన్ను మిగులమరులుకొలుప.

వ. ఇట్లత్యంతసుందరం బగు సచ్చిత్రరూపంబుఁ జూచి యుచ్చట నీరూపం
బెవ్వరు వ్రాసి రని యడిగిన సకలవిద్యావిశారదత్వంబు......... ౮

చ..................

నోప్పునలారరక్తచం
దనమున వ్రాసి యింతి మఱునాఁడు ప్రమోదము నివ్వటిల్లఁగన్. ౯

క. చిలుకఁ బిలిపించి రసవ, త్ఫలములు పసదనము నిచ్చి తథ్యసువర్ణో
జ్జ్వలచేల ముసఁగి సద్గుణ, కలితా పురుషార్థనిధివి గమ్మని పలికెన్. ౧౦

క. ఆర్యనుతిపాత్ర మగున, య్యార్యం జదివిచూడ దెచ్చి యాశుకమును రా
హార్య మగునీకు శిక్షచం, బ్రార్యమనయనసము నర్మహోత్సునిఁ దెత్తున్. ౧౧

వ. అని పలికి సముచితప్రకారంబున వీడుకొని రాజశుకంబు చనుటయు నది యవశ్యంబు నిన్నుఁ దెచ్చు ననునాన నాఁటఁడి యనేకదివసంబు లెదురుచూచి రాకతడసిన నొక్కనాఁ డప్పంజువాణి కమలమంజరి దెసఁ గనుంగొని.

క. అచిత్రాకృతి పతి ద్వ, గ్గోచరుఁ డగుటయును గలదొకో యొకనాఁ డా
రామాలిని విట్లన వల, రాచయురులఁ బెట్టనొక్కొ రాచిలుక చెలీ. ౧౩

క. మెచ్చునొకో యార్య యిచ్చకు, వచ్చునొకో రాజశుకము వాక్యములతనిం
దెచ్చునొకొ చిలుక యెంతకుఁ, దెచ్చునొకో మరుఁడు నన్నుఁ బతిఁ జేకున్నన్.

వ. అనినఁ గమలమంజరి యిట్లనియె. ౧౫

క. నీచెలువము రసికాగ్రణి, యాచిలుక నుతింప మిగులనరయుకయుండన్
నీచిత్తమువాఁడే పతి, యోచెలి యిటు జాల చింతనొందఁగ నేటన్. ౧౬

వ. అనిన నమ్మాటకు నెమ్మనమున నమ్మిక జనింపకున్న నచ్చెలువ నెచ్చెలి నాలోకించి. ౧౭

ఉ. ఓజలజాక్షి నీవు నను నూఱడఁ బల్కెదు గాక వచ్చునే
రాజశుకంబు, వీడ్వడలి రమ్మనిన న్నను మేల, యమ్మహా
రాజున కిచ్చ గూర్చి యిటు రా మనమెక్కడ నాతఁ డెక్కడే
యోజఘటించుఁ గార్యము శుకోక్తుల నిట్టడియాస బెట్టనో. ౧౮

క. అని పలుమఱుఁ దలపోయఁగ, దినదినమున కంగజుండు ధృతిదూలింపన్
మనమునఁ గలఁగుచుఁ దేలుచు,ఘనపరితాపంబుచేతఁ గ్రాఁగఁ దొడంగెన్.

మ. క్రీడితెం జేతులకంకణంబులు సఖీబృందంబుపై మచ్చికల్
వదలె న్నత్తమధుప్రతారవముల న్యాసంతికావహ్నిచే
వదలెన్ ధైర్యము చిత్తసంభవశరవ్యంబై మనోబ్జంబు గ్ర
క్కదలెన్ మైఁ బరితాపవహ్ని పొదలెం గంజాతపత్రాక్షికిన్. ౨౦

వ. అవ్విధంబు గనుంగొని కమలమంజరి చిత్తంబునఁ జలింప నెచ్చెలి నవలోకించి. ౨౧

గీ. చిలుక వెంటన వలరాచచిచ్చు దగిలి, యకట పన్నీరు చల్లిన నాఱిపోదు
పుష్పధూళి పైఁబోసినఁ బొనుఁగుపడదు,కొమ్మ నేక్రియ నోముదు నమ్మలార.

గీ. ఇందులోన నెవ్వారికి నెఱుక లేద,యకట పూఁబాన్పు చేసెదమనుచుఁ దెచ్చి
భావసంభవునమ్ములపాన్పుమీఁద, ముదితఁ బెట్టినవారలు మోసపోయి.

ద్రుతప్రకృతిమీఁదను గూడ, తే=ఆపరుషములు, సరళా ఏవ సన్తి=సరళములే నై యుండును. అంబనుగొలిచెద, శుభమునుబడసెద.

గసడదవా స్స్యుః ప్రథమామాత్రా దాత్మాస్మదో ర్వినైవైతే
నవికృతిశబ్దా త్పరత స్సాంస్కృతికానాం భవన్తి గసడదవాః. ౭

ఇది రెండు సూత్రములు. ఆత్మాస్మదోః=ఆత్మ, అస్మచ్ఛబ్దములు, వినైవ=వినాగాను, ప్రథమామాత్రాత్=ప్రథమావిభక్తిమీఁద నున్న, ఏతే ఏవ=ఈ పరుషములే, గసడదవాః స్యుః=గసడదవ లగును. సిరిగలవాఁడు, బుద్ధిగలవాఁడు, దానముసేయును, ధీరుఁడు దక్షులఁబోవును, (ఇల్లు దామరతంపర) నిజమువల్కును. ప్రథమామాత్రాత్ అన్నాఁడు గనుక ప్రథమాసమాసమునమీఁదను వచ్చును. అప్పుడు గనిపించె, ఇప్పుడు దా వచ్చె- ఆత్మాస్మదర్థములకు లేవు. తాఁజెప్పె, నేఁజదివితి. వికృతిశబ్దాత్=తెలుఁగుమాటకంటె, పరతః=పరమైయుండెనేని, సాంస్కృతికానాం=సంస్కృతశబ్దములకు, గసడదవాః=గసడదవలు, న=లేవు. దొర కరుణించె, సిరి చంచలము, మాయయ్య టంకాయుధుఁడు, మా వేల్పు తోయాధిపతి, వీఁడు పావనుఁడు.

లు గ్వా ద్రుతప్రకృతికా త్పరత స్సరళే స్థిరే చ నస్య స్యాత్
అలుకి చ సంశ్లేష స్స్యా ద్బిన్దుం ప్రవదన్తి తం క్వచి త్కేచిత్. ౮

ఇది మూఁడు సూత్రములు. ద్రుతప్రకృతికాత్=ద్రుతప్రకృతికమీఁదను, పరతః=పరమైన, సరళే=గజడదబ లయినను, స్థిరే=యాద్యక్షరము లయినను నుండినయెడల, నస్య=నకారమునకు, లుక్ వా స్యాత్=లోపము వికల్పమున వచ్చును. కొలుతుర్ గదాధరు, కొలుతు గదాధరు. పల్కుదుర్ సత్యము, పల్కుదు సత్యము-ఇత్యాది. అలుకి=లోపము లేనప్పుడు, సంశ్లేషశ్చ=పైయక్షరముతో సంయోగమును, స్యాత్=అవును. చకారప్రయోగమువలన, స్వభావమున నున్నను నుండు ననుట. వినుతుర్ దురితము, వినుతును దురితము. తం=ఆనకారమును, క్వచిత్=సరళస్థిరములు పరమైనప్పుడు కొన్నిచోటుల, కేచిత్=కొందఱు పెద్దలు, బిన్దుం ప్రవదన్తి=సున్నగాఁ జెప్పుదురు. *మెచ్చెం మాధవుఁడు, నాకుం జనకుఁడు. ఈమతము కేచిత్పక్షము గనుక ప్రయోగ ములను.

---

* మెచ్చెమ్మాధవుఁడు, మెచెన్మాధవుఁడు.

సర్వత్రాజ్వత్కార్యం జ్ఞేయం యస్య ద్రుతప్రకృతికేభ్యః
లుక్సంశ్లేషౌ నాచి ద్రుతస్య సర్వత్ర లుక్సమాసేషు. ౯

ఇవి మూఁడుసూత్రములు. ద్రుతప్రకృతికేభ్యః=ద్రుతప్రకృతుల మీఁద నుండెడు, యస్య=యకారమునకు, సర్వత్ర=అంతటను, అజ్వత్=అచ్చునకు వలెను, కార్యం=వచ్చెడికార్యము, జ్ఞేయం=తెలియఁదగినది. లుక్సంశ్లేషములు లేవనుట. కలిగె నెయ్మి, సిరికి నెద కలిగెన్యెయ్మి యనుసంశ్లేషము గాని కలిగెయెయ్మి యనులోపము గాని లేదాయెను. అద్యగ యకారము గనుక యత్వము వచ్చినది. ఓయీ యత్వము రాఁ జెప్పనేల, అజ్వత్కార్యము వచ్చు ననవేల? అచియందు యకారము లేదు, అచ్చే గాని యనినఁ జాలదా యంటేఁ, జాలదు. ప్రయోజనాంతరము* లేకున్నను నుచ్చారణవిరోధ మగుచున్నది, గనుక, యకార మొకారము గానేరదు. లుక్సంశ్లేషౌ=వకారలోపమును, దత్సంశ్లేషమును, అచి=అచ్చు పరమైనపుడు, న=లేవు. భజియింతు నాబను, త్యజియింతు నభములు. ద్రుతస్య=ద్రుతమునకు, సమాసేషు=సమాసములయందు, సర్వత్ర=అంతటను, లుక్=లోప మగును. విరికల్వ† తెల్లదమ్మి.

సుమ్వోతః పరుషాణాం గసడదవా స్స్యుః పదాద్ద్వన్ద్వే
సామానాధికరణ్యే ప్యుదన్తానాం టుగాగమో౽పి స్యాత్. ౧౦

ఇవి మూఁడుసూత్రములు. సుమ్ చ ఉతః-ఉతః=ఉకారమునకు, సుమ్=సమాసమందు సుమ్ అనునది వచ్చును. శబ్దసూత్రప్రాప్తిని ఉకారమకారములు లోప మగును. అలరుఁజొంపము, చిగురుఁగైదువు. పదాత్=శబ్దముమీఁద నుండెడి, పరుషాణాం=కచటతపలకు, ద్వన్ద్వే=ద్వన్ద్వ సమాసమందు, గసడదవాః=గసడదవలు, స్యుః=అగును. అరిగోరులు, కాలుసేతులు, తల్లిదండ్రులు, ఊరువల్లెలు. సామానాధికరణ్యేషు=కర్మధారయసమాసములయందు, అచి=అచ్చు పరమై యుండిన, ఉదన్తానాం=ఉకారాన్తపదములకు, టుగాగమః=టుక్ అనునాగమము, స్యాత్=అగును. "శత్రువ దాదేశః, మిత్రవ దాగమః" అను న్యాయమున నుండెడివి యాదేశాగమములు. టుక్కులో, ఉకారకకారములు శబ్దసూత్రప్రాప్తిని లోప మైన నంత్యమందుఁ బొల్లుటకారము నిల్చును. అలరుటాకులు, కఱకుటమ్ములు, గిలుకుటందెలు, ఇత్యాది.

---

*ప్రయోజనోత్తరము పా. †సోమచంద్రుఁడు-పూ.

దారార్థేత ఉదపి రో మో౽స్తు విభక్త్యేకవచనకే పుంపూ
ప్రథమలు గపి ద్విసుళోర్వ్ రిచ్ఛ విభక్త్యన్తిమస్య తే రలిచ. ౧౧

ఇది రెండు సూత్రములు. దారార్థే=పత్నీవాచక పదము పరమయిన, అతః=అకారాన్తపదముల యొక్క యుకారమునకు, ఉత్=ఉకారమును వచ్చును, అపి రః=దానిమీఁద రవర్ణమును వచ్చును. సామానాధికరణ్యమే యను వర్తించునది. ధీరురాలు, శూరురాలు. విభక్త్యేకవచనకే=ప్రథమైకవచనమందలి, మోః=ముకారమునకు, పుంపూ=పు అనునదియు, బిందుపూర్వకమైన *ంపు అనునదియు నవును. సరసపుఁబలుకులు, సరసంపుఁబలుకులు. ద్విసుళోర్వః- ద్వి=ద్విత్వముగల, సుళోర్వః=ను, లు, అను వానికి, ప్రథమలు గపి=ద్విత్వములలో మొదటిదానికి లోపము నగును. కనుదమ్ము, ములుగంప. విభక్త్యన్తిమస్య=విభక్తులయొక్క తుది అకారమునకు, ఇచ్ఛ=ఇకారమును వచ్చును. నీచేతిప్రోపు, నాలోఁడివారు, తనవలనిబిరము. తే=సప్తమికి, అలిచ=అలి యను నాగమమును వచ్చును. నీయందలికరుణ.

ఔపవిభక్తికసంజ్ఞావర్ణా ష్టింట్యాదయో భవన్తిహ
రుల్వాదే ర్నామ్నాం స్యు స్తేహి విభక్తౌ సమాసే చ. ౧౨

ఇది యేకసూత్రము. ఇహ=ఈ తెనుఁగు వ్యాకరణమందు, ఔపవిభక్తిక సంజ్ఞాః=ఔపవిభక్తికము లను పేరుగల, వర్ణాః=వర్ణములు, టింట్యాదయః= టి, ంటి మొదలైనవి. భవన్తి=అగుచున్నవి. ఆదిశబ్దముచేత- తి, త్రి, మొదలైన వానికి గ్రహణము. తే=అవి, నామ్నాం=శబ్దములయొక్క, రు లాదేః=రు,లు, ఇత్యాదులకు, విభక్తౌ=విభక్తిపరమైనపుడును, సమాసేచ=సమాసమందును, స్యుః=అవును. కొన్నిచోటుల సమాసవిభక్తుల రెంటియందును గూడ వచ్చును. ఏటికి, విభక్తి; ఏటికాల్వ, సమాసము. వింటిచేత, వింటినారి. త్రాడునందు, విభక్తియందు లేదు; త్రాటిచెట్టు, సమాసమునకుఁ గలదు. ఈలాగే తెలియునది. కూటికుండ, అంబటినీళ్ళు, నేతిముంత, మిర్తిచేను, కర్తిమొన. కంటికి, గొడ్డంటి చిప్ప, పామునకు, పాఁపఱేఁడు, వేమునకు, వేఁపచెట్టు, ఇత్యాది. ఔపవిభక్తికములు బహుప్రకారములు. విభక్తిసమాసములయందు యథాయోగ్యముగాఁ దెలియునది. రుల్వాదులకే కొన్నింటికి రావు. పైరుజొంపము, కల్లుకుండ, ఎన్నుగంట-ఇత్యాది. ఔపవిభక్తికవర్ణములు గలవెల్ల సౌపవిభక్తికములు.

---

* బిందుయుక్తమైన-

వా త్వాస్మదో ద్రుతస్య స్యాల్లు గ్వాక్యాన్తగతపదానాంచ

సలడాదే రన్తరుత శ్చాన్యేషాం చ ప్రయోగమహితానామ్. ౧౩

ఇది నాలుగు సూత్రములు. త్వాస్మదోః=త్వ స్మ చ్ఛబ్దములయొక్క, ద్రుతస్య=నకారమునకు, లుక్=లోపము, వా స్యాత్=వికల్పమున వచ్చును. తాఘనుండు, తానుఘనుండు. నేవింటి, నేనువింటి. వాక్యాన్తగతపదానాం చ-వాక్య=సీసపద్యాదుల చరణములు వాక్యములు, వానియొక్క, అన్తగతపదానాంచ=అంత్యశబ్దములయొక్క నకారమునకును లోపము గలదు. అలరె నెత్తావి కేళీవనాగ్రసీమ (వనాగ్రసీమ)- సలడాదేః=స ల డ మొదలైన వర్ణములయొక్క, అన్తః=నడిమి, ఉతః=ఉకారమునకు, లోపమౌను. కిన్క, చిల్క, గాడ్పు. ఆది శబ్దముచేత రేఫాదులకు నౌను. కార్పేతు, గోడ్పులి. ప్రయోగమహితానాం=ప్రయోగపూజ్యములైన, అన్యేషాం=మఱికొన్నింటికిని, ఉకారలోప మగును. సలడాదుల మఱికొన్ని యచ్చులకు ననుట- మాన్పి, కల్గి, ఉడ్పి, కప్రము, అబ్రము. ప్రయోగమహితము లన్నందుచేత నుత్వములకును ప్రయోగసిద్ధమై ననే కాని లే దనుట. ఏనుగు, అడుగు.

శా. క్లీంకారాక్షరరూపిణీ నతజనక్లేశౌఘశంకావలీ
పంకేజాతసుహృద్ఘనాతపసదృక్పాదాబ్జ శశ్వన్నిరా
తంకాత్యూర్జిత భోగమోక్షజనకోదంచన్మహామాయకా
హ్రీంకారాక్షర హేమసౌధచర బ్రహ్మేంద్రాదిదేవార్చితా.

గద్యము. ఇది శ్రీసకలభాషాభాగానుశాసన నన్నయభట్టవిరచితాంధ్రశబ్దచింతామణియందు సకలకవితాస్వతంత్రభట్టారక మొలకూచి బాలసరస్వతి కవి మహోపాధ్యాయ ప్రణీతంబైన యాంధ్రశబ్దచింతామణిటీకా గ్రంథమునందు ద్వితీయము సంధిపరిచ్ఛేదము.

అజన్త పరిచ్ఛేదము.

డుమువులవః ప్రథమా స్యా ఞ్కార్చిలనునయో ర్భవే ద్ద్వితీయా తు
తోఁ చేతతోఁడచేచ తృతీయాయాః కొఱకు కై*చతుర్థ్యాః స్తః. ౧
పట్టివలనకంటె ఇతి పఞ్చమ్యథ లోపలకికుయొక్కాః షష్ఠ్యాః
అందిన్ఁదునాస్తు సప్తమ్యాయీ త్వామన్త్రణేచ విభక్తౌ స్యాత్. ౨

ఈ యార్యాద్వయముగళ పేఁగసూత్రము. క్రింద తెలిసి కొందురు. డుమువు లవః=డు, ము, వు, లు, అనునవి, ప్రథమా=ప్రథమావిభక్తి, స్యాత్=అవును. ఞ్కార్చిలనునయః=ఞ్కార్చి, ల, ను, ని, అనునవి, ద్వితీయాతు=ద్వితీయావిభక్తికి, భవేత్=అవును. తోఁ చేత తోఁడ చే చ=తోఁ, చేత, తోఁడ, చే, అనునవి, తృతీయాయాః=తృతీయావిభక్తికి, స్యాత్=అవును. కొఱకు కై=కొఱకు, కై, అనునవి, చతుర్థ్యాః=చతుర్థివిభక్తికి, స్తః=అగును. పట్టివలనకంటె ఇతి=పట్టి, వలన, కంటె, అనునవి, పఞ్చమ్యాః=పంచమీవిభక్తి, అథ=అవెనుక, లోపలకి కుయొక్కాః=లోపల, కి, కు, యొక్క, అనునవి, షష్ఠీ=షష్ఠీవిభక్తి. అందిన్ఁదు నాః=అందు, ఇందు, న, అనునవి, సప్తమ్యాతు=సప్తమీవిభక్తి. విభక్తౌ=తెనుఁగునందు, ఓయి ఇతి=ఓయి యనునది, ఆమన్త్రణం=సంబుద్ధి-స్యాత్=అగును.

క. డులుమువులు ప్రథమ. నినుకూ, ర్చిలలు ద్వితీయ-మఱి తోఁడ చేచేతపదం
బులు దాఁదృతీయ-కైకొఱ,కులుదలఁపఁజతుర్థియనునగును దెనుఁగునకున్.

గీ. పట్టివలనకంటెయనఁగఁబంచమీవి,భక్తి-యగుఁ గికుయొక్కలోఁపలలుషష్ఠి
జగతిలోనిందునందునసప్తమియగు,నోయియనఁగసంబుద్ధియాం ధ్రోక్తులందు.

స్త్రీపశుజడా న్వినా న్యే మహదాఖ్యా స్తద్విశేషణా శ్చాపి
మహాతోఽత ఉద్విభక్తౌ మహాతస్సో స్త్వనితో భవే త్పుంసి. 3

ఇది మూఁడుసూత్రములు. స్త్రీ పశు జడాన్ వినా=స్త్రీవాచకములు, పశువాచకములు, జడవాచకములును వినాగాను, అన్యే=తక్కినవియు, తద్విశేషణాశ్చాపి=వాని విశేషణములును, మహదాఖ్యాః=మహత్తు లనుసంజ్ఞగలవి. మహాతః=మహత్సంజ్ఞగలదానికి, విభక్తౌ=విభక్తి పరమైనపుడు, అతః=అకారాంతమునకు, ఉత్=ఉకారమును వచ్చును. అనితః=ఇకారాంతవ్యతిరిక్తమైన, మహాతః=మహత్తుయొక్క, సోః=ప్రథమైకవచనమునకు, పుంసి=పుంలింగమందు,

---

*కొందఱు కై అని, కొందఱు కయి అని వ్రాసిరి.

డుక్=డుక్ అను నాదేశము, భవేత్=అగును. సు, ఔ, అమ్ మొదలైనవి శబ్దశాస్త్రవ్యవహారమునఁ బ్రథమా ద్వితీయాది విభక్తులకు సంజ్ఞలుగాఁ జెప్పఁబడున్నాఁడు, గాని, యిందు లేవు. అది యెట్లంటేని- అర్థవదధాతు రప్రత్యయః ప్రాతిపదికం- ధాతుప్రత్యయవర్జ్య మర్థవచ్ఛబ్దరూపం ప్రాతిపదిక సంజ్ఞం స్యాత్; ధాతు ప్రత్యయవర్జ్యము, అర్థవచ్ఛబ్దరూపము, ప్రాతిపదిక సంజ్ఞగలది యగును. భూ సత్తాయామ్, డుకృఞ్ కరణే, మొదలైన ధాతువులును, శక్, శప్, మొదలైన ప్రత్యయములును గాక, అర్థవంతము లైన శబ్దరూపము లెల్లను ప్రాతిపదికము లనఁబడును. ఙ్యాప్ప్రాతిపదికాత్- ఙ్యంతాదాబంతాత్ ప్రాతిపదికాచ్చ పరతః స్వాది ప్రత్యయాః స్యుః- పార్వతీ, గౌరీ మొదలైన ఙీప్రత్యయాంతములమీఁదను, చండికా, అంబికా మొదలైన ఆప్ప్రత్యయాంతములమీఁదను, రామ, కృష్ణ, మొదలయిన ప్రాతిపదికలమీఁదను, సు మొదలయిన యేడు విభక్తుల ప్రత్యయములును వచ్చును. అవి యేవంటేని- స్వౌజసమౌట్ ఛష్టాభ్యాంభిస్ ఙేభ్యాంభ్యస్ ఙసిభ్యాంభ్యస్ ఙసోసాం ఙ్యోస్సుప్.

ఏకవచనము.	ద్వివచనము.	బహువచనము.	విభక్తి.
సు	ఔ	జస్	ఇది ప్రథమావిభక్తి.
అమ్	ఔట్	శస్	ఇది ద్వితీయావిభక్తి.
టా	భ్యామ్	భిస్	ఇది తృతీయావిభక్తి.
ఙే	భ్యామ్	భ్యస్	ఇది చతుర్థీవిభక్తి.
ఙసి	భ్యామ్	భ్యస్	ఇది పంచమీవిభక్తి.
ఙస్	ఓస్	ఆమ్	ఇది షష్ఠీవిభక్తి.
ఙి	ఓస్	సుప్	ఇది సప్తమీవిభక్తి.

ఈ యేడింటికిని నేకవచన బహువచన ద్వివచనము లైన యామూఁడేసి ప్రత్యయములును నైన వని తెలియునది. అందులోఁ దెనుఁగునకు ద్వివచనము లేదు గనుక మొదలిది యేకవచనమును, మూఁడవది బహువచనము నని తెలిసికొనఁ దగినది. విభక్తులకు మేము చెప్పిన కందగీతులలోని సంకేతములు తెలిసికొనునది. ఇందుకు శబ్దనివృత్తి చేసికొనులక్షణము. మొదట రామశబ్దము చెప్పెదము:-

సంస్కృతము, ఆద్యప్రకృతి గనుక తన్నాశ్రయమునసే ప్రాతిపదికసంజ్ఞను సర్వవ్యుత్పత్తికిఁ బట్టఁజనది. రామ సు అని యుండును. అది యాంధ్రశబ్ద

ముగా వివక్షించునప్పుడు రామశబ్దము మహత్తు గనుక, "మహత స్సౌర్డుజ్" అనుసూత్రమున సు అను ప్రత్యయమును గొట్టి డుజ్ అనునాదేశము వచ్చును. "అనుత్త మస్యవత్" అనున్యాయము చెప్పితిమి గనుక, హలన్త్యమ్, ఉపదేశే న్త్యం హలిత్స్యాత్, అనుశబ్దసూత్రముచేత డుజ్‌లోని జకార మిత్తయ్యెను. "సానునాసికోచ్చారణం శిత్" అను ప్రాకృతసూత్రముచేత దాపల వర్ధిందు యుక్తమౌను. "మహతో తడుక్త్వథక్తా" అని యకారమున డుకారము వచ్చును. "రాముఁడు" అని యర్ధానుస్వారముతో నిలిచియుండిన "అనునాసికాభావపక్షే అనుస్వార స్స్యాత్" అని పూర్ణ బిందువాసెను. కనుక "రాముండు" అని కలదు. ప్రాశ్వపరము గనుక "రాముఁడు". సర్వత్ర శబ్దనిష్పత్తి లిట్లే తెలిసి కొనునది. స్త్రీపశుజడాదులవల్ల నైన డుజాదులు లేవు. రంభ, వ్యాఘ్రము, వృక్షము. పశుశబ్దము తిర్యగ్జాతుల కెల్ల నుపలక్షణము. అటు గనుక గృధ్రము, కాకము, అనునవియును నమహత్తులు. మహత్తు లైనను జడాదులుగా వివక్షించినఁ గొన్ని యమహత్తు లగును. సముద్రము, మేఘము అజడములుగా వివక్షించితేని సముద్రుఁడు, మేఘుఁడు. తద్విశేషణములును మహత్తులే గనుక, ఘనుఁడైన రాముఁడు. అమహద్విశేషణము లైన నమహత్తులే; ఘన మైన వ్యాఘ్రము. "అవితః" అన్నందు గనుక, రఘుపతి, యదుపతి, యదుచోటుల డుజాదులు లేవు. "పుంసి" అన్నందు గనుక దశరథాపత్యము, బ్రహ్మము, అనుచోటుల లేవు.

అమన్త్రిగసుజసోః స్తః క్రమేణ చా దారదాగమా వన్తే
లుజసో లశసో లాన్తా ల్లాన్తాత్తు రురౌ తయోః క్రమేణ స్తః. ౪

ఇది రూపసూత్రములు. అమన్త్రిగసుజసోః=సంబుద్ధ్యేకవచన బహువచనములకు, అన్తే=అంతమందు, క్రమేణ=క్రమముచేత, అదారదాగమౌ= అత్, అరత్, అనునాగమములు, స్తః=అగును. ఏకవచనమునకు, అత్ వచ్చినఁ దకారము పోయెను. సంబుద్ధిప్రత్యయమునకు డుజ్ వచ్చి "రాముఁడు" అని యుండఁగా, అకార మంత్యమందు నిలిచి "రాముఁడ" అని యుండెను. బహువచనమునకు "అరత్" వచ్చి తకారము పోయి "రాములు" అనురూపముమీఁద రాములార యని నిల్చెను. అలాన్తాత్=తుద లకారము లేని శబ్దముమీఁద, జసః=ప్రథమా బహువచనమునకు, లు=లు, అనునది, శసః=ద్వితీయా బహువచనమునకు, ల=ల, అనునది యు నగును. రాములు, రాముల,

లాన్తాత్ = తుద లకారము గల శబ్దములమీఁద, తయోస్తు = ప్రథమాబహువచన ద్వితీయాబహువచనములకు, క్రమేణ = వరుసచేత, రురౌ = రు,ర, అనునవి, స్తః = అగును. బాలురు, బాలుర; లాన్తాత్ అన్నాఁడు గనుక, ల, అనునది (లకారము) తుదనుండిననే గాని లి, లు, అనునవి తుద నుండిన రురలు లేవు. బుద్ధిశాలులు, దీర్ఘతాలులు.

నిరమో మహతాం లుక్చ స్యాత్కర్మప్రవచనీయకే కూర్చి।
మహతో నిలౌ విభక్తౌ టాఙౌ వచనద్వయే క్రమేణ స్తః. ౫

ఇది నాలుగు సూత్రములు. మహతాం = మహత్తులయొక్క, అమః = ద్వితీయైకవచనమునకు, నిః = ని అనునది వచ్చును. అమహత్తులమీఁద నైనఁ బరిశిష్టమైన ను అనునది వచ్చు నని తెలిసికొనునది. రాముని, సింహమును. లుక్చ = నినులకు లోపమును వచ్చును. రాము, సింహము, కర్మప్రవచనీయకే = శబ్దశాస్త్రములోఁ జెప్పఁబడిన కర్మప్రవచనీయ మను ద్వితీయాప్రదేశమందు, కూర్చి = కూర్చి యనునది, స్యాత్ = అగును. భక్తింగూర్చి జ్ఞానము దొరకెను. ద్వితీయాబహువచనము, రాముల. మహతః = మహత్తునకు, టాఙౌ = తృతీయ మొదలైన, విభక్తౌ = విభక్తి పరమైనపుడు, వచనద్వయే = ఏకవచనబహువచనములయందు, క్రమేణ = వరుసను, నిలౌ = ని, ల, అనునాగమములు, స్తః = అగును.

టాదివిభక్తౌ నిర్నేత్యేకే నామన్త్రణే డుక్ త్వన్యే
టాఙశ్చేతో చేతః కై కొఱకూ జనిన ఉచ్యతే వలనః. ౬

ఇది రెండుసూత్రములు. టాదివిభక్తౌ = తృతీయాదివిభక్తులు పరమైయుండిన, నిః = న్యాగమము, న = లేదు, ఇతి = ఇట్లని, ఏకే = కొందఱుపెద్దలనిరి. రాముచేత, రాముకొఱకు, రామువలన, రామునకు, రామునందు. ఆమన్త్రణే = సంబుద్ధియందు, డుక్ = డుగాదేశము, న = లేదు, ఇతి = అని, అన్యే = మఱికొంద ఱందురు. ఓరామ. అడాగమము సంబుద్ధిగూడినది. టాఙః = తృతీయావిభక్తికి, చేతః = చేతాదేశము వచ్చును. మహతో నిలౌ విభక్తౌ టాఙౌ, అని నిలలు వచ్చిన, రామునిచేత, రాములచేత. తృతీయాఙౌ, అనక, టాఙౌ అని యేక వచనప్రధానముగా నిర్దేశించినాఁడు గనుక యీకార్య మేకవచనములకే యవశ్యము. బహువచనములకును, అమహత్తులకును లాగమము వచ్చు నని జ్ఞాపకము. సింహములచేత, సింహములకొఱకు. నిలలు నైనక్షితవిభక్తులందును వచ్చును. అటుగనుక సమాసముల విభక్తులకు లోపములైన నవును.

మ. కుడికన్నంబుజబాంధవుం డెడమకన్నోశాహితుం డగ్గిక
న్నడుమ న్నిక్కిలికన్ను నం దొకట నొకట న్మాట ముచ్చయ్యుఁ లిం
పడర న్నిగ్రహమం దనుగ్రహమునం దైక్యంబు సంధింతు చే
ద్పుడు వేశం బెదనాభిధానశివపూర్వస్వాద్యగస్త్యేశ్వరా. ౨౪

మ. కడువేగఁ గుడిద్రింగువాని కటలింగం బొక్క టస్థానని
న్నడి లోఁగొన్న మహానుభావునకుఁ గైవల్యంబు ముందెవ్వఁ డం
చడుగంగాఁ బనియేమి తన్నిణము వశ్యం బాటయే గాక చో
ద్యపడకున్నే పెదనాభిధానశివపూర్వ- ౨౫

మ. చనుచో నల్లక పట్టితెచ్చి మధురాజ్యక్షీరము లోఁపోసి పెం
చినసర్పంబు విషంబు మానని క్రియఁ శీలంబు లెన్నన్ని చె
ప్పిన మూఢుండు (సజుంబు) గన్గొవఁడు తద్వృత్తంబు లానైజక
ర్మనిరూఢిం బెదనాభిధానశివ- ౨౬

శా. ధీరోదారగభీరవార్ధినుర ... ...
... ... గానోపుకా
వేరీవారి మునింగియున్నశిల పృథ్వి న్మత్తనాసే కృపా
పారీణా పెదనాభిధానశివ- ౨౭

శా. అర్వాచీనవటద్రుమూలఫలవిద్యామూర్తి భాస్వన్నిజా
శీర్వాదస్థిరవర్ధమానమునిరాజీజ్ఞానదీపాంకురా
ఖర్వస్ఫూర్తి సమస్తలోకహితభక్తవ్రాతహృద్వర్తిద
ర్పార్వా (శ్రీ) పెదనాభిధానశివ- ౨౮

మ. తను వెన్నంటఁ గడంగివచ్చు యముపంతం బంత దూలించి ని
న్ననుఁగుంగాఁగిలి లోఁగొనం గనిన నిత్యానందుని స్వానిసం
దనునిం గాచి పదాహతిం గెడపి తౌ దండాయుధు న్సాధుమా
ర్గనిరోధుం బెదనాభిధాన- ౨౯

మ. కడలిం బుట్టి దివంబు ముట్టి కడిమి న్గప్పట్టి శేశేల ని
ల్పిడ లెల్ల న్విడఁగొట్టి మిట్టిపడు నా కాకోలముంబట్టి నే
రెడుఁబండుం బలెనొత్తి పట్టి నిగళార్తిం గ్రోలి తింత్రైన వ
ల్పడసీకం బెదనాభిధానశివ- ౩౦

మ. మదమాతంగబలాంతకారి చటులోన్మాదంబున న్మన్ను ద

న్నదురుం గానక నీమకయ్యమునకై యే తేరఁ బోకార్చి నే
ర్పొదవం దాల్చి తదాజినంబు కృతకృత్యుం జేసితో వానిఁ జే
వదలిర్పం బెదనాభిధానశివ. ౮౧

శా. ఔరా తారకుఁ దల్గి సర్వ మెడసేయం గల్గి పెంచినవ్వ కిం
పార న్నిన్ను మగంటిమి న్నగధి న్నిప్పి వెల్గి చల్లాఱఁ దా
నాఅంబోయిన దీపమోన భవదీయంబైన కౌమారకం
పాకోచిం బెదనాభిధాన- ౮౨

మ. సురసంఘాత విఘాతన ప్రతిఘటిష్ఠుండైన యయ్యంధకా
సురు విధ్వంస మొనర్చి (యంత) దిగఫీసు లాపూర్వసామ్రాజ్యసం
భరణుల్గా నభయప్రదాత వగుచు న్వ్యాపిల్లితో లోక భా
స్వరలీలం బెదనాభిధాన- ౮౩

మ. రథరక్షద్విరథాంగసారథిధనుర్బాణేషుధిజ్యాకియా
వృధివేదరవీందువాశ్వతిసురాద్రి శ్రీవధూనాథవా
క్షితిభోగీంద్రులుగాఁ బురత్రితయము న్నిర్జించు నీచర్య లు
గ్రధురంబుల్ పెదనాభిధానశివ- ౮౪

శా. గాంగేయాచలచాప నీకొనలు సైగంగన్నఁ గన్పట్టు నీ
లింగాంగిం గనుచో మెఱింగెడను పాళిం గొంద అజ్ఞాను లే
నుంగుం గన్గొను శుక్తులుం బలెను మన్ను న్మిన్ను నీవెన్నఁగా
వంగానాఁ బెదనాభిధాన- ౮౫

మ. శివనిందాపరు లైనవారికిది భాసిల్లంగ దృష్టంబటం
చవలీల న్మనుదీక్షితుం దహుపురాధ్యక్షుండు దక్షుండు ము
న్నవలాలాయుత మైన గోత్రలతతోడం గుందఁగా నున్న మా
న్పుదశంబే పెదనాభిధాన- ౮౬

మ. సుమనస్తుం డౌక వేళ నార్వితమనస్తోకంబుగా మ్రుట్టిన
న్నిమలజ్ఞానము గోలుపోయి నినుగా వేఱొందు చేపట్టు నే
నుమనస్సింధువు నైజ మొందదె విసార్చుల్ గ్రమ్మఱం బుట్టి తం
త్రమతోళా పెదనాభిధానశివపూ- ౮౭

మ. మలదేహు ల్పదివేలు గూడినను సామ్యం బొదురే నిత్యని
ర్మలచిత్తుం డగు న్యోక్ష భక్తునికి సామాన్యంబు పో దున్న ము

ష్కలరాయంచ కనంగుపుల్గులు సమం బౌనయ్యె వేఱొండనా
వలదింకం బెడనాభిధానశివపూర్వస్థ్యాద్యగస్త్యేశ్వరా. ౮౮

శా. నీలగ్రీవ మహానుభావ త్రిజగన్నిస్తారణపారీణ శా
కోలాహార భుజంగహార నగరాట్కోదండ సంపోషితా
భీలాంభోజభవాండభాండ సదరీభృద్వల్లభస్నేహాశ్ర
త్పౌలస్త్య పెడనాభిధాన- ౮౯

మ. బగుతుం జెంతయు నాజవంజవ సుఖభ్రాంతిం దగుల్కొన్న నీ
జిగి యజ్ఞానముగాదు వాని మొద కౌదిత్యంబు గాదేని పై
నిగుడల్ గప్పిన నిప్పునందు సెగ లేనేలేదె నాసామి నీ
వగపేలా పెడనాభిధానశివ- ౯౦

శా. ప్రాదుర్భావవివేకమర్కటకిశోరన్యాయము మింపొంద నీ
పాదాబ్జంబులవంటి జంటగనుకేవ న్నామనఃపుష్ప మా
మోదం బైనది యిందుఁ బొందుగఁ జదాభోగంబు నీకెందు కీ
వాదంబో పెడనాభిధానశివ. ౯౧

శా. పూనన్లేద బిడాలమార్త్రశిశుత్వం బొందాన నాపిల్లలై
లేనటులనఁ గ్రిప్పినం దిరుగు నింతే కాని నావల్ల నే
మౌనయ్యా ననుఁ గన్నతండ్రి విలఁ జోద్యంబే మదిన్ని కుమా
ప్రాణేశా పెడనాభిధానశివపూ. ౯౨

మ. పలుమాఱుం బలుకం బనేమిపుడు నా భాగ్యంబహో దేవ భూ
తల నిత్యోత్సవ నీవు నేననని భేదంబూన్చి నిన్నాటపా
టల ముప్పూటలు గొల్చెదన్ భ్రమరకీటన్యాయసంసిద్ధి తా
వలమయ్యెం బెడనాభిధానశివ- ౯౩

మ. ఘటజన్మార్చితపాదపద్మ నిజభక్తస్వాంతరాజీవ వి
స్ఫుటలీలామణిసద్మ సంహృతజనస్తోమార్తిమర్దాంతహృ
జ్జటిలచ్ఛద్మనమస్తయోగి సుమనస్సంవేద్య విద్యుజ్జటా
కటలీభృత్పెడనాభిధానశివపూ. ౯౪

మ. శ్రవణానందముగా భవన్మహిమ లశ్రాంతంబు నే వింటి నీ
నవహేలాకృతి లోచనోత్సవ ముదీర్ణం బైతిగం గంటి మ
ద్భవబంధంబు విడంగఁ గొంటి నిను నీ భక్తుండనై యుంటి గా

రవ మబ్బెం బెదనాభిధానశివపూర్వస్వాద్యగస్త్యేశ్వరా. ౯౫

మ. మొదటం దెల్వని గొంత ముందెలియకేమో కొంత భూషించితి
న్పది దూషించితి నిన్ను నేమయినను న్నన్నించు టర్హంబు మ్రొ
క్కెద నే దాసరితప్పు దండమున నా కీడెంచి మేలెంచ నం
బడగల్గుం బెదనాభిధానశివ. ౯౬

మ. సతతంబాన భవత్ప్రసాదమునఁ జాగ్రత్ప్రాయుడై మత్పురా
కృతదుష్కర్మనితాన మంతయుఁ దొలంగె న్నిత్యలింగార్చనా
రతి సాఫల్యముఁ జెందె నామతిఁ బునర్జన్మం బలభ్యంబు సు
వ్రతిసైతిం బెదనాభిధానశివ. ౯౭

శా. నావృత్తాంతము విన్నవించితి నకృత్యన్నంబాత యాలించి నీ
భావంబైనఁ గొఱంత లేదు కడమే లయ్యె న్నరేకాక నీ
సేవ న్నుస్థిరమైన ముక్తి నను జూసి న్నీవు నుం దోడుగా
రావచ్చుం బెదనాభిధానశివ. ౯౮

శా. ప్రారంభంబున నిష్టమృత్యేశ్వరునిగా భావించి నేఁజెప్ప నొ
ప్పారం బూనిన నీసుభక్తిశతకం బయ్యెం బ్రపూర్ణంబు చే
తోరూఢిగ నుతి చిత్తగించి ముదితాత్మం జేయవే సన్నుతా
చారీణా! పెదనాభిధానశివపూ. ౯౯

శా. ఎన్న న్వాక్యముల సన్నుతింతు నను టెంతే కాని తత్పాకలం
బెన్న న్నీస్తుతి గాదె కాన మఱి నీకే చెల్లు నిందెట్టి త
ప్పున్నన్నన్ను క్షమించి కాచుకొనుమద్యోగంబు దూరీకృతా
పన్నార్తా పెదనాభిధానశివపూర్వస్వాద్యగస్త్యేశ్వరా. ౧౦౦

శా. భావింపఁ జరులెల్ల నీభువి భవద్భవ్యాభిధానాంకితం
బై వాక్స్ఫూర్తి మీఱె సుస్థిరహితం బాచంద్రతారార్కము
... ... ౧౦౧

శా. శ్రీమంతు ల్మతిమంతు లుజ్జ్వలయశశ్శ్రీనాథనీమంతినీ
సామంతుల్ ఘనులాదురీనగరసంస్థాను ల్పదాన్వర్తినీ
నామోచ్చారణనిష్ఠఁ జేసి మఱి దీనత్రాణపారీణతా
ప్రాముఖ్యప్పెదనాభిధానశివ. ౧౦౨

శా. శ్రీయుం జేయును బాపు నాపదల మర్త్యవ్వీమహాప్రార్థనం

బాయుర్వృద్ధి యశస్సమృద్ధి హితవిద్యాబుద్ధిసంశుద్ధి ని
శ్శ్రేయస్సిద్ధి ఘనంగఁగాత నిరత శ్రీరస్తు మత్సంగత
ప్రాయస్తే పెదనాభిధానశివ. ౧౦౩

శా. ఢిల్లీలాకృతి మల్లికార్జునఇతి శ్రీపండితారాధ్యహృ
త్ఫుల్లాంభోజవిహార భూరివిలసత్ప్రవ్యంధయస్వామిత్రై
మల్లంపల్లి వసించియున్న శ్రీజగన్మాన్యుండ వీవంప్ర సం
పల్లీనా పెదనాభిధానశివపూర్వ. ౧౦౪

శా. గంగాభోగపతీభుజంగ భుజగగ్రైవేయకోత్తుంగ సా
రంగాస్యప్నవిపక్షభంగ కరసంప్రాప్తైకసారంగ సా
రంగాంక ప్రథితోత్తమాంగ మృదుసారంగీదృగార్యాపరి
ష్వంగాంగా పెదనాభిధానశివపూర్వస్వామ్యగస్త్యేశ్వరా. ౧౦౫

మల్లంపల్లి మల్లికార్జునపండితారాధ్యవిరచితము.

సంపూర్ణము.

ఈశతకము

జగ్గయ్యపేటనివాసులు బ్ర॥ ములుగు వీరభద్రశాస్త్రిగారిచ్చినది.

శ్రీరస్తు.

3. మన్నారుకృష్ణశతకము.

పైఁడిపాటి వేంకటనృసింహకవి.

సీసపద్యములు.

(1) స్తుతిదశకము

శ్రీరుక్మిణీరమా శ్రీదాకళాసత్య సత్యభామామనోజలజమిత్ర
మిత్రవిందాధరామృతపానచాతుర్య తుర్యకాళిందీనదీప్రసంగ
సంగమపుణ్యలక్షణాలక్షణాధీన ధీనయనాగ్నజితీప్రసాద
సాదరసల్లాపజాంబవతీలోల లోలదృగ్భద్రాముదాలవాల
వాలఖిల్యాదిమునిసంస్తవప్రభావ, భావమున నెంతు నిను విష్ణుప్రచారుఁ
జారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧

పద్మావతీమనఃపంకజసారంగ రంగదంభోధిపర్యంకమోద
మోదకభుక్తాతసాదరసాంగత్య గత్యంతరాభావఖవరరక్ష
రక్షశ్చమూమహారణ్యపావకకీల కీలాలభృత్తుల్యనీలవర్ణ
వర్ణమాలాజపోదీర్ణమంత్రాధార ధారణాయోగమేధావివరద
వరదయామతికుజనధూర్వహామునను వ, నదువ వేమందికని వేఁడుపుడమి నెంతుఁ
జారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౨

ప్రకృతికార్యేతరప్రబలనిత్యానంద నందనీకృతశతానందకామ
కామాదివర్గతమోమహితాదిత్య దిత్యపత్యసరోపదీననాగ
నాగలోకవిభుత్వభోగభోగిశయాన యానవేగఖగాధిపాని శాశ్వ
శాశ్వతవసుగుణైశ్వర్యదనామాంక మాంకస్థలలితోత్తమాంగదేవ
దేవకీకుక్షిపావలిపీతెస్తపరిగ, పరిగొనని వేఁడురుద్రాదిసురల నెంతుఁ, జారు.

నిఖలవేదాంతోపనిషదర్థసంభావ్య భావ్యతీతశుభాశుభద్వయజ్ఞ
యజ్ఞపర్యవసానహవ్యవహాహార హారకుండలభూషితాంగబృంద
బృందారకాష్టదిగీశరక్షణదక్ష దక్షాధ్వరాహిత దైవమాన్య
మాన్య స్త్రిభువనసామ్రాజ్యసంపద్భోగ భోగసంభృతపరిస్ఫుటమహీన
హీనమతివత్సబాలురనెత్తిదాఁచి, దాచియుత్పత్తివని వేఁడుధాత నెంతుఁ, జారు.

విశ్వసృష్టిస్థితివిలయకార్యనిదాన దానకల్పజ్ఞకల్పతరుసమాన
మానసపూజావిధానహృష్టస్వాంత స్వాంతరింద్రియజిదార్యప్రణామ
నామజపావృత్తిసీమవచోవాన వాసనాత్రితయనివారచతుర

చతురంతజాతిసంస్కారపరిష్కార కారణాచార్యయోగ ప్రసిద్ధ
సిద్ధవందితచాలవర్షించిమరల,మరలఁ దెలిసితివని వేఁడుముమ్ముఁ దలఁతుఁ,జారు.
గంగానదీజన్మకారణపదపద్మ పద్మామనోహరావచితిధిమణి
ధిమణమంత్రేతరదితిజభంగవిచిత్ర చిత్రాంగుతేజోవిశేషబీజ
బీజవత్పుపితనానాతివపరివార వారజేంద్రఘున స్తవప్రియాత్మ
యాత్మకభాలోకనాక్యతుర్యాసన్న సన్నమానాసురసైన్యహరణ
హరణకేంద్రార్చిత శ్రీపదారవింద,వింద శైతివియుని వేఁడువిమరు నెంతుఁ,జారు.
ఉభయపార్శ్వవిభాస్వదుదధికన్యాగోత్ర గోత్రజేశస్తుతఘోరకర్మ
కర్మత్రయీబద్ధకవిమానసాసాధ్య సాధ్యచారణసమర్చ్య ప్రసన్న
సన్నద్ధమధుదైత్యసము పేతసంగ్రామ గ్రామణీగుణశార్ఙ్గి నామధర్మ
ధర్మాదిపూరుషార్థప్రదతాత్పర్య పర్యంకకృచ్ఛేషఫణికులేశ
లేశమునునిన్ను వివరింపలేక నాఁడు,నాఁడునవ్వదునని వేఁడునరుని నెంతుఁ,జారు.
సనకాదిమునిమనశ్చరదంఘ్రిరాజీవ జీవతను త్రయస్థిరనిశాంత
శాంతమానసజనైకాంతదృక్సుముదిత ముదితానుసంధానమునివితాన
తానగానచణత్రిదశమానియోగార్హ గార్హపత్యాద్యగ్నిగతవపాద
పాదసంక్రాంతదిక్పతికిరీటస్తోమ సోమసూర్యగ్రహాసురుచిరాక్ష
రాక్షసాంతకదివ్యవిగ్రహాఖసూచి, సూచినన్నెంతువనిసభీష్మునినుతింతుఁ,జారు.
ప్రతిదినాకాంక్షితపద్మాస్వయంగ్రాహ గ్రాహపీడితగజకష్టశమన
శమనసందనరిపుక్షయదిగ్విజయమూల మూలప్రకృతికార్యజాలఖేల
ఖేలాంతరాళస్వలీలావిదాభాస భాసమానసువర్ణభావుకపట
కపటనాటకకృతోద్గత జగద్వ్యతిరిక్త రిక్తసాధువిపత్పరిత్సుతరణి
తరణినిభసీహితోక్తులవిరిసెఁదమము,తమముఖముగఁ౦టెనవినయుద్ధవుగణింతుఁ,
జారుతరమందహాస పోలూరివాస, వారితాఖిలతృష్ణ మన్నారుకృష్ణ. ౯
శ్రీయాదవాన్వయక్షీయష్సరోహంస హంసశీతాంశుదివ్యావలోక
లోకేశలీలావివేకకార్యవికల్ప కల్పద్రుసురధేనుకల్పదాన
దానవగణమహీధరమహోగ్రశతార తారాధదధికణాకారకలిత
కలితమహత్వంతముష్కరదర్శనాభావ భావజముఖతిసూభవనికాయ
కాయపరిదిగ్ధదుగ్ధప్రకాశమాన,మానసీసేవనిల్వనామానసముసఁ,
జారుతరమందహాస పోలూరివాస, వారితాఖిలతృష్ణ మన్నారుకృష్ణ. ౧౦

(౨) దాససంగతిదశకము.

వరదేవకీగర్భవారిధిద్విజరాజ ద్విజరాజగమనావతీర్ణభువన
వసుదేవకంససేవాతమఃపద్మాప్త పద్మాప్తచేటీకపన్నపర్య
కృతయశోదాకుచక్షీరపానాదర నాదరహాస్యానుమోదచిత్త
వర్ధితనందగోవత్సనానాభీర నాభీరణద్ధురీహీణప్రసంగ
యాపదుద్ధారననుఁబ్రోవుసాపరాధి, రాధికాగోపన్నృపవధూరత్నజార, చారు
హాఁగి బ్రోము క్రీడుదు శ్రీమ్మకనందనాలోల నాలోలవృత్తి నెన్నంగఁబోకు
గణుతింతు నినుఁ బాతకస్పర్శనాహీన నాహీనకృత్య మెన్నంగఁబోకు
కీర్తింతు రక్షితకృష్ణార్జునాక్రూర నాక్రూరచేష్ట లెన్నంగఁబోకు
సేవింతుఁ గరధృతగోవర్ధనాచల నాచలచిత్త మెన్నంగఁ బోకు
నిట్టి వ్రాత్యుఁడ నాభాగ్య మేమొకాని, కాని నీసేవ నేఁటికి గలిగె నాకుఁ
చారుతరమందహాస పోలూరివాస, వారితాఖిలతృష్ణ మన్నారుకృష్ణ. ౧౨

హాయిగాఁ గనవశంబె యుష్మదాస్యంబు దాస్యంబు సేయని తామసులకుఁ
దెలియశక్యమె భవదీయప్రభావంబు భావంబుచలియించు పామరులకు
వినుతింపఁ దరమౌనె వేణుభృద్వేషంబు ద్వేషంబుమదినొప్పు ద్రిమ్మరులకుఁ
బ్రాపింపనేర్చునె భవదవలోకంబు లోకంబునడకల ప్రాకృతులకు
ననఘ యీదుర్గుణములచే నలరు జడునిఁ, జెడు నిరర్థకు నను దరిఁజేర్చుటెట్లు
చారుతరమందహాస పోలూరివాస, వారితాఖిలతృష్ణ మన్నారుకృష్ణ. ౧౩

కృతిచెప్ప మని పల్లరింపనేచాలవా చాలవాచాలశక్తి గలిగి
నావిన్నపముఁ గూర్మినే వినఁగోరవా గోరవాకర్ణనకుతుక మొఱేఁగి
యనఘుఁ జేసితి నని యభయ మీఁజేరవా జారవామాక్షులసఖ్య మొఱేఁగి
ననుఁగొల్చి కడతేరినాఁడని వాడవా వాడవాడల ముచ్చు జాడ లెఱేఁగి
యిట్టిచాతుర్యతుర్యము లెఱేఁగియున్న, యున్నతస్థాననాదైన్యముడుపఁగదవె
చారుతరమందహాస పోలూరివాస, వారితాఖిలతృష్ణ మన్నారుకృష్ణ. ౧౪

సకళత్రపుత్ర పంచకుఁడ మన్నలుకో మేలుకోయని దయామృదులహృదయ
గతజన్మకర్మపీడితుఁడ నన్నాదుకో నాదుకోరికలిచ్చి నలిననాభ
కన్నతండ్రివిధంబు నన్నుఁ జేపట్టుకో పట్టుకోకలు మొలఁగట్టుశౌరి
పూతచిత్తునిఁ జేసి పుణ్యంబు గట్టుకో గట్టుకోమలపాణిఁ గట్టినవారి
సేవకుఁడనంచుఁబలుమాటుఁ జెప్పకుండు, కుండునామదిదైన్యంబునొందనీకు
చారుతరమందహాస పోలూరివాస, వారితాఖిలతృష్ణ మన్నారుకృష్ణ. ౧౫